సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం | 7 ఏప్రిల్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 162
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం...నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల రైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం బహుళ చతుర్దశి రా.2.46, పూర్వాభాద్ర ఉ.11.51 వర్జ్యం రా.8.47 నుంచి 10.16 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు, దుర్ముహూర్తం సా.4.32 నుంచి 5.22వరకు

# సైనికుడిలా నిలబడతా



● ఢిల్లీలో మీ కోసం సైనికుడిలా నిలబడతానని హామీ ● కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎలా నడిపారో ఢిల్లీలో మోడీ అలాగే పాలిస్తున్నారన్న రాహుల్ గాంధీ ● కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు వేలాదిమంది ఫోన్లు ట్యాప్ చేయించారు ● తుక్కుగూడలో రాహుల్ గాంధీ ఆరోపణ ● కేంద్రంలో బీజేపీ వాషింగ్ మిషన్‌ను నడిపిస్తోందని ఎద్దేవా ● ప్రపంచంలోనే అతిపెద్ద స్కామ్ ఎలక్టోరల్ బాండ్స్ అని విమర్శ

3లో

## కేసీఆర్ కుటుంబానికి
# చిప్పకూడు తినిపిస్తా



కేసీఆర్‌కు తాను ఓ సవాల్ విసురుతున్నానని... డబుల్ బెడ్రూంలు కట్టించిన చోట బీఆర్ఎస్ వాళ్లు ఓట్లు అడగాలని, ఇందిరమ్మ ఇళ్ళు ఉన్నచోట తాము ఓట్లు అడుగుతామన్నారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనలో ప్రజలను పీడించారని ఆరోపించారు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఈ పదేళ్ల కాలంలోనే వందేళ్ల విధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. భాష గురించి మాట్లాడే కేసీఆర్ భాషనే సరిగా లేదన్నారు.

మనకు 14 ఎంపీ సీట్లు వస్తే కేంద్రం నుంచి నిధులు వస్తాయన్నారు. బీఆర్ఎస్‌ను తొక్కిన ఉత్సాహంతో బీజేపీని తొక్కేయాలని పిలుపునిచ్చారు. గంటకో డ్రెస్ మార్చే మోదీ కావాలా? ప్రజల కోసం ఎండలో తిరిగిన రాహుల్ గాంధీ కావాలా? అని ప్రశ్నించారు. వంద రోజుల పాలన మీ ముందు ఉన్నది... ఇచ్చిన హామీలు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు.

● బిడ్డా కేసీఆర్...నేను జానారెడ్డిని కాదు ● రేవంత్ రెడ్డిని.. జైల్లో చిప్పకూడు తినిపిస్తా! ● ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదన్న రేవంత్ రెడ్డి ● కూతురు జైలుకు వెళ్లిందని, కేసీఆర్‌కు కాలు విరిగిందని ఇప్పటి వరకు ఓపిక పట్టాము ● కేసీఆర్ కుటుంబానికి జైల్లో డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తానన్న రేవంత్ ● వెంట్రుక కూడా పీకలేడు అంటావా? మా కార్యకర్తలు తలుచుకుంటే ఒంటి మీద నూలుపోగు ఉండదని హెచ్చరిక : సీఎం రేవంత్ రెడ్డి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఒక్క నిర్ణయం
# వందేళ్ల గమనం

● తాజాగా ఎన్నికల రూపంలో వచ్చింది ● పౌరులు జాగ్రత్తతో వ్యవహరించాల్సిన సమయమిది ● అజ్మీర్ బహిరంగ సభలో మోడీ

దేశంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. జాతీయ పార్టీల కీలక నేతలు సైతం నువ్వా నేనా అన్నట్లు ఎలక్షన్ క్యాంపెయిన్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రధాని నరేంద్ర మోదీ దేశం మొత్తం పర్యటిస్తున్నారు. తాజాగా రాజస్థాన్‌లోని అజ్మీర్ బహిరంగ సభలో పాల్గొన్నారు. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. కొన్నిసార్లు పౌరులు తీసుకునే నిర్ణయం రాబోయే 100 సంవత్సరాల గమనాన్ని నిర్దేశిస్తుంది. అలాంటి అవకాశం ఇప్పుడు ఎన్నికలు రూపంలో ఒకటి వచ్చిందని అన్నారు.

వివరాలు-2లో



## హత్యా రాజకీయాల వారికి
# బుద్ధి చెప్పాలి



2లో

● బాబాయి హత్యపై జగన్ ఎందుకు మౌనం ● నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి మళ్లీ ఎలా టిక్కెట్ ఇచ్చారు ● బీజేపీకి బానిస అయిన జగన్ వైఎస్సార్ వారసుడు ఎలా అవుతారు ● ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ● కాంగ్రెస్ పార్టీలో చేరిన వైసీపీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

## ఈ ఐదేళ్ల పాలన
# ఒక పీడకల

● రావణాసురుడిని అంతం చేసేందుకే బీజేపీతో కలిశా ● ఎన్డీయేకు పడే ఓట్లు చీల్చాలని వాళ్లు నాటకం ఆడుతున్నారు ● పల్నాడు జిల్లా క్రోసూరు ప్రజాగళం బహిరంగ సభలో టీడీపీ నారా అధినేత చంద్రబాబు నాయుడు



2లో

## అంతా ఇంతే!




తుక్కుగూడ నుంచే తుక్కు తుక్కుగా ఓడిస్తాం

## ఈ యుద్ధంలో నేను
# ఎప్పుడూ పేదల పక్షమే

● బాబును నమ్మడమంటే పులినోట్లో తలపెట్టడమే ● మళ్లీ మోసం చేసేందుకు బాబు కొత్త మేనిఫెస్టోతో వస్తున్నాడు ● కావలిలో మేమంతా సిద్ధం సభలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అబద్ధాలు, మోసం, కుట్రలన్నీ కలిపితే చంద్రబాబు అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా 9వ రోజు శనివారం సాయంత్రం నెల్లూరు జిల్లా కావలి నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మోసం చేయడమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు, ప్రజలకు మధ్య యుద్ధం అని, పెత్తందార్ల పక్షాన చంద్రబాబు ఉంటే, పేదల పక్షాన మీ బిడ్డ జగన్ ఉన్నాడని తెలిపారు. ఈ యుద్ధంలో నేను ఎప్పుడూ పేదల పక్షమే



2లో

## పరిశ్రమలు తెచ్చి మేమేంటో
# నిరూపిస్తాం



2లో

● పనికిమాలిన మంత్రులతో పరిశ్రమలు ఎలా వస్తాయి? ● 9 సార్లు కరెంటు ఛార్జీలు పెంచినా ఎడాపెడా కోతలెందుకు? ● ఉద్యోగుల బకాయిలు తీర్చి అభివృద్ధిలో భాగస్వాములను చేస్తాం ● మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్

## హామీల అమలులో
# విఫలమైన కాంగ్రెస్

● రెండు లక్షల రుణమాఫీ ఎప్పుడు ● ఆరు గ్యారంటీల అమలు ఎప్పుడు ? ● ఫోన్ ట్యాపింగ్‌పైనే ఫోకస్ ● ప్రజా సమస్యలు పరిష్కరించాలి ● కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన అధిక స్థానాలు బిజెపివే ● మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయం ● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు పరచడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి విమర్శించారు.



3లో

# మాజీ సైనికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి, అన్ని విధాల ఆదుకుంటామని నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లిలోని నివాసంలో ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులతో యువనేత ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో మాజీ సైనిక ఉద్యోగులు పడుతున్న కష్టాలు స్వయంగా గమనించా. నేను ఢిల్లీకి వెళ్లినప్పుడు సెక్యూరిటీ విభాగంలో మన రాష్ట్రానికి చెందినవారే ఎక్కువగా ఉన్నారు. దేశరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మాజీ సైనికులను అన్నివిధాలా ఆదుకుంటాం. మాజీ సైనిక ఉద్యోగుల క్రమశిక్షణ, పట్టుదలను వినియోగించుకుంటాం. మంగళగిరి అభివృద్ధిలో ఎక్స్ సర్వీస్ మెన్ కీలక బాధ్యతలు వహించాలని లోకేష్ కోరారు. యువనేత దృష్టికి మాజీ సైనికుల సమస్యలు : మాజీ సైనిక ఉద్యోగులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెస్తూ సైనిక కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయాలని కోరారు. మాజీ సైనిక ఉద్యోగులకు హక్కుగా ఇవ్వాల్సిన 175 గజాల ఇంటి స్థలం కేటాయింపు అమలుకావడం లేదన్నారు. ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సైనిక కాలనీలు ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. మంగళగిరిలో మాజీ సైనిక ఉద్యోగులకు కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సైనికులకు ఇచ్చే భూమి విషయంలో మూడేళ్ల నిబంధన సడలించాలని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. చనిపోయిన మాజీ సైనికుల కుటుంబానికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఉద్యోగాల్లో వయస్సు పరిమితిని పెంచాలని కోరారు. పొరుగు రాష్ట్రంలో అమలవుతున్న కార్యక్రమాలను అధ్యయనం చేసి మాజీ సైనికులను ఆదుకుంటామని లోకేష్ భరోసా ఇచ్చారు. పన్నుల భారం తగ్గించి వ్యాపారులకు అండగా ఉంటాం.

# పరిశ్రమలు తెచ్చి మేమేంటో నిరూపిస్తాం

- పనికిమాలిన మంత్రులతో పరిశ్రమలు ఎలా వస్తాయి?
- 9 సార్లు కరెంటు ఛార్జీలు పెంచినా ఎడాపెడా కోతలెందుకు?
- ఉద్యోగుల బకాయిలు తీర్చి అభివృద్ధిలో భాగస్వాములను చేస్తాం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్
- మంగళగిరి ప్రజలిచ్చే మెజారిటీనే నాకు కొండంత బలం
- మంగళగిరికి పరిశ్రమలు రావంటూ ఆర్కే చేతగాని మాటలు
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్




మంగళగిరి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ముఖ్యమంత్రి, మంత్రులకు అడ్డగోలు సంపాదనపై తప్ప అభివృద్ధిపై శ్రద్ధలేదు, పరిశ్రమలు ఎప్పుడు వస్తాయని మంత్రిని అడిగితే కోడిగుడ్డు కథలు చెబుతారు, ఇటువంటి పనికిమాలిన మంత్రులతో పరిశ్రమలు ఎలా వస్తాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాడేపల్లి పూజిత అపార్ట్ మెంట్ వాసులతో యువనేత లోకేష్ శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఆనాడు 5వేల ఎకరాల్లో శంషాబాద్ ఎయిర్ పోర్టు కడతానంటే అంత భూమి ఎందుకన్నారు, విజన్ 2020 అని అంటే ఎగతాళి చేశారు, ఈరోజు ప్రపంచంలోనే మేటినగరంగా హైదరాబాద్ అభివృద్ధి చెందింది, నాయకుడు అంటే చంద్రబాబులా విజన్ ఉండాలని అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక గత 5ఏళ్లలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు, అయినా కరెంటు కోతలు తప్పడంలేదు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఒక్కసారి కూడా ఛార్జీలు పెంచకుండా నిరంతర విద్యుత్ అందజేశాం. కనీసం కరెంటు కూడా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వాన్ని చూసి పరిశ్రమలు రాష్ట్రానికి ఎలా వస్తాయి? (లోకేష్ ప్రసంగిస్తున్న సమయంలోనే ముఖ్యమంత్రి నివాసానికి కూతవేటు దూరంలోని పూజిత అపార్ట్ మెంటులో కరెంటు పోయింది). చంద్రబాబు సిఎం అయ్యాక టెస్లా లాంటి ప్రఖ్యాత కంపెనీలను రాష్ట్రానికి రప్పించి ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం. ఒక్క ఛాన్స్ పేరుతో అయిదేళ్ల క్రితం అధికారం చేపట్టిన జగన్ ప్రజావేదిక విధ్వంసంతో పాలన ప్రారంభించారు. నేటికీ ఆ శిథిలాలు అలాగే ఉన్నాయి. జగన్ అనాలోచితంగా ఆఫ్రికాను ఆదర్శంగా తీసుకుని మూడుముక్కలాట ఆడారు. రుషికొండను ధ్వంసంచేసి విశాఖలో 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు. అక్కడ నిబంధనలను అతిక్రమించినట్లు గుర్తించిన ఎన్ జిటి రూ.200 కోట్ల ఫైన్ చెల్లించాలంటూ నోటీసులు జారీచేసింది. ఎన్ జిటి నిబంధనల మేరకు ఇప్పుడు ఆ కట్టడంలో సగభాగాన్ని తొలగించాల్సి ఉంది. దీనివల్ల అంతిమంగా నష్టపోయేది రాష్ట్రప్రజలు. ప్రస్తుతం రాష్ట్రాన్ని 12లక్షల కోట్ల అప్పుల్లో ముంచిన జగన్ ప్రభుత్వం కనీసం ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితిలో కూడా లేదు. సిఎఫ్ ఎంఎస్ వ్యవస్థను నాశనం చేశారు. ఉద్యోగులకు రూ.25వేల కోట్ల బకాయిలు పెట్టారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు 1వతేదీనే జీతాలు చెల్లిస్తాం. ఏడాది వ్యవధిలో వారి బకాయిలన్నింటినీ చెల్లించే ఏర్పాటుచేస్తాం. ఉద్యోగులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేస్తామని యువనేత లోకేష్ పేర్కొన్నారు.

పరిశ్రమలు తెచ్చి మేమేంటో నిరూపిస్తాం : రాబోయే ఎన్నికల్లో మంగళగిరి ప్రజలు నాకు ఇచ్చే మెజారిటీనే కొండంత బలాన్నిఇస్తుంది, రాబోయే ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి మంగళగిరి సమగ్రాభివృద్ధికి నేను చేపట్టబోయే కార్యక్రమాలకు ఊతమిస్తుందని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి పూజిత అపార్ట్ మెంటు వాసులతో యువనేత శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ మంగళగిరికి పరిశ్రమలు రావని ఎమ్మెల్యే ఆర్కే చేతగాని మాటలు మాట్లాడుతున్నారు, అలాంటి అవకాశం లేకపోతే కాంటినెంటల్ కాఫీ, కోకోకోలా యూనిట్, ఆటోనగర్ లో గత ప్రభుత్వ హయాంలో ఐటి పరిశ్రమలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. గత అయిదేళ్ల విధ్వంసక పాలనతో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమగానీ, ఒక్క ఉద్యోగం గానీ రాలేదు. పరిశ్రమలు ఎలా తేవాలన్న ఆలోచన పాలకులకు లేదు. దీంతో ఉద్యోగాల కోసం మన పిల్లలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సి వస్తోంది. అధికారంలో లేకపోయినా గత అయిదేళ్లుగా 29 సంక్షేమ పథకాలు అమలుచేశా. ఒక ఐటి కంపెనీని రప్పించి 150 మందికి ఉద్యోగాలు కల్పించా. చేనేతల కోసం వీవర్స్ శాలను ఏర్పాటుచేసి, టాటా సంస్థతో ఒప్పందం చేసుకున్నాం. దేశంలోనే మేటిగా తీర్చిదిద్దడానికి అవసరమైన అన్ని వనరులు మంగళగిరిలో ఉన్నాయి. ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుచేస్తాం. దీనిద్వారా 40వేలమందికి ఉద్యోగాలు లభిస్తాయి. అప్పులు చేసి సంక్షేమం చేయడంవల్లే ప్రజలపై వివిధ పన్నులు, ఛార్జీల రూపంలో భారం పడుతోంది. అభివృద్ధి ద్వారా సంపద సృష్టించి సంక్షేమం చేయాలన్నదే టిడిపి విధానం. కష్టసాధ్యమైనా ఆ లక్ష్యాన్ని చేరుకుంటాం. అయిదేళ్లలో పెద్దఎత్తున పరిశ్రమలు రప్పించడం ద్వారా 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. దీనిద్వారా రాష్ట్ర సంపద రెండున్నర రెట్లు వృద్ధి చెంది, ఇప్పటికంటే మెరుగైన సంక్షేమాన్ని అందించగలమని అన్నారు. ఎయిర్ పోర్టు అభివృద్ధికి భూమిలిచ్చిన రైతులకు అధికారంలోకి వచ్చిన 2నెలల్లో అమరావతిలో భూమి కేటాయిస్తామని లోకేష్ చెప్పారు.

లోకేష్ దృష్టికి అపార్ట్ మెంటు వాసుల సమస్యలు : పూజిత అపార్ట్ మెంట్ వాసులు లోకేష్ కు సమస్యలను చెబుతూ మా అపార్ట్ మెంట్ సమీపంలో రిటైనింగ్ వాల్, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుచేయాలి. తక్కువ విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునే వారికి సెట్ బ్యాక్ నిబంధనలు సవరించాలి. అపార్ట్ మెంట్ యజమాని ఎటువంటి సదుపాయాలు కల్పించకపోవడంతో రెండున్నర కోట్ల సొంతనిధులతో అభివృద్ధి చేసుకున్నాం. డాక్యుమెంట్లు యజమాని వద్దే ఉంచుకొని ఇబ్బంది పెడుతున్నారు. అమరావతిని కల్చరల్ అండ్ హెరిటేజ్ సెంటర్ గా అభివృద్ధి చేయాలి. రివర్ ఫ్రంట్ ను హైదరాబాద్ ట్యాంక్ బండ్ మాదిరిగా అభివృద్ధి చేయాలి. 1950కి ముందే మంగళగిరి ప్రాంతంలో పెయింటింగ్ పరిశ్రమలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో పసుపు ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను అభివృద్ధి చేయాలి. వాటర్ స్పోర్ట్స్, గేమ్స్ అభివృద్ధి చేయాలి. సీనియర్ సిటిజన్లకు వైద్య సౌకర్యం కల్పించాలి. అమరావతిలో విట్, ఎస్ఆర్ఎం తదితర విద్యాసంస్థలకు వెళ్లే రహదారి అడవిని తలపిస్తోంది. ఈ రోడ్డును సొంతగా అభివృద్ధి చేసుకుంటామని చెప్పినా అనుమతి ఇవ్వడం లేదు. డిజిటల్ లైబ్రరీ, వర్క్ షాపు, రీసెర్చి సెంటర్ ఏర్పాటుచేయాలని కోరారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ అధికారంలో వచ్చాక అండర్ గ్రౌండ్ డ్రైనేజి, తాగునీటి ప్రాజెక్టు ద్వారా ఇంటింటికీ కుళాయి అందజేస్తాం. కృష్ణానది ఎగువన, ప్రధాన కాల్వపై చెక్ డ్యామ్ లు ఏర్పాటుచేస్తాం. కొండ ప్రాంతాల్లో హైకింగ్ ట్రయల్స్ ను అభివృద్ధి చేస్తాం. రాబోయే అయిదేళ్లలో దేశంలోనే మేటిగా మంగళగిరిని అభివృద్ధి చేస్తామని నారా లోకేష్ చెప్పారు.

ఆఫ్రికాను ఆదర్శంగా తీసుకొని ఏపీని నట్టేట ముంచారు : అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ –జనసేన కూటమి అధికారంలోకి రాగానే ఉద్యోగుల బకాయిలను విడతల వారీగా చెల్లిస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. తాడేపల్లిలో పూజిత అపార్టుమెంట్ వాసులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు నెలాఖరునే జీతాలు చెల్లించారని గుర్తు చేశారు.

# రాష్ట్రాన్ని అంధకారంగా మార్చారు



నంద్యాల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అంధకారంగా మార్చారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి మండిపడ్డారు. అక్రమ దారిలో వైసీపీ నేతలు జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. అక్రమార్జన సొమ్మును విదేశాల్లో దాచుకుంటున్నారని విమర్శించారు. నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్న ఆమె వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న మిస్బ కుటుంబాన్ని పరామర్శించారు. నంద్యాల అంటే తనకు జ్ఞానాపురం నుంచి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన విధానమే గుర్తుకొస్తుందన్నారు. చంద్రబాబు ఏ తప్పూ చేయలేదని, కానీ అక్రమంగా ఆధారాలు లేకుండా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ వేధింపులతో షేక్ అబ్దుల్ సలాం కుటుంబం సూసైడ్ చేసుకున్న ఘటనను తాను మరిచిపోలేదని తెలిపారు. నూనెపల్లి గ్రామంలోని 21వ వార్డులో రైల్వే ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు టీడీపీ పాలనలో 80టీఎంసీ నీళ్లను రాయలసీమకు వదిలితే వైసీపీ అధికారంలోకి వచ్చాక నీటి కొరత ఏర్పడిందన్నారు. 80శాతం వక్ఫ్ బోర్డు భూములను వైసీపీ నేతలు ఆక్రమించేశారని ఆరోపించారు. దాదాపు 30 వేల ఎకరాలను భూ కబ్జాలు చేశారని వెల్లడించారు. టీడీపీ హయాంలో షరీఫ్ ను శాసనమండలి ఛైర్మన్ గా నియమించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రతి పథకాన్ని రద్దు చేసి పేదలకు అన్యాయం చేసిందని భువనేశ్వరి ఫైర్ అయ్యారు. చంద్రబాబు మరో ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే అమరావతి, పోలవరం ప్రాజెక్టులు పూర్తయ్యేదన్నారు.

# ఈ యుద్ధంలో నేను ఎప్పుడూ పేదల పక్షమే



నెల్లూరు జిల్లా కావలి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : అబద్ధాలు, మోసం, కుట్రలన్నీ కలిపితే చంద్రబాబు అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మండిపడ్డారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా 9వ రోజు శనివారం సాయంత్రం నెల్లూరు జిల్లా కావలి నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మోసం చేయడమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు, ప్రజలకు మధ్య యుద్ధం అని, పెత్తందార్ల పక్షాన చంద్రబాబు ఉంటే, పేదల పక్షాన మీ బిడ్డ జగన్ ఉన్నాడని తెలిపారు. ఈ యుద్ధంలో నేను ఎప్పుడూ పేదల పక్షమే : అందరి ప్రయోజనాలు రక్షించుకునేందుకు, మంచిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమా?. ఈ యుద్ధంలో నేను ఎప్పుడూ పేదల పక్షమే. మోసగాళ్లంతా కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు. మంచి చేసిన మనకు మద్దతిచ్చేందుకు మీరంతా సిద్ధమా?. మరో 5 వారాల్లోనే ఎన్నికలు జరగబోతున్నాయి. పేదల భవిష్యత్‌ను నిర్ణయించేది ఈ ఎన్నికలే. మీ బిడ్డ హయాంలో ప్రతి ఇంటికి మంచి జరిగింది. జరిగిన మంచి కొనసాగించేందుకు మీరంతా సిద్ధమా? అంటూ ప్రజలను ఉద్దేశించి అన్నారు. మ్యానిఫెస్టో కాపీలు చూపించే దమ్ము, ధైర్యం చంద్రబాబుకు ఉందా?. చంద్రబాబు పేరు చెప్తే ఒక పథకం కూడా గుర్తుకురాదు. బాబు పేరు చెప్తే పేదలకు చేసిన మంచి ఒక్కటి లేదు. మ్యానిఫెస్టో కాపీలు చూపించే దమ్ము, ధైర్యం చంద్రబాబుకు ఉందా?. 30 ఏళ్ల క్రితమే సీఎంగా చేసిన చంద్రబాబు.. నా గతాన్ని చూసి ఓటేయండని అడగలేరు. మ్యానిఫెస్టోలోని 10 శాతం హామీలైనా అమలు చేశానని చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా? అంటూ సీఎం జగన్ ప్రశ్నించారు. నా ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేడు : ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం కూడా చంద్రబాబుకు లేదు. చంద్రబాబు అభివృద్ధి చేసి ఉంటే పొత్తు ఎందుకు?. ఎన్నికలొస్తే ప్రజలను మభ్యపెడుతూ ముందుకొస్తాడు. బెంజ్ కారు, బంగారం ఇస్తానంటూ మభ్య పెడతాడు. పేదవాడికి మంచిచేసానని ఏరోజైనా చంద్రబాబు చెప్పగలిగాడా?. నా ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేడు. రూ.2 లక్షల 70వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. ఒక్కసారి ఆశీర్వదించినందుకే 58 నెలల పాటు సంక్షేమం అందించా. 99 శాతం హామీలు నెరవేర్చి మళ్లీ ఆశీస్సులు కోరుతున్నా. మీ జగన్ ఇంటింటికి పౌరసేవలు డోర్ డెలివరీ చేయిస్తున్నాడు. చంద్రబాబును నమ్మడమంటే పులినోట్లో తలపెట్టడమేనని సీఎం జగన్ ధ్వజమెత్తారు.

మళ్లీ మోసం చేసేందుకు బాబు కొత్త మేనిఫెస్టోతో వస్తున్నాడు : 2014లో ఇదే కూటమి ఇంటింటికీ పంపించిన పాంప్లెట్ గుర్తుందా?. ముఖ్యమైన హామీలు అంటూ మోసపు మాటలు గుర్తున్నాయా?. రైతులకు రుణమాఫీ చేస్తానన్నాడు..చేశాడా?. పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తానన్నాడు చేశాడా?. ఆడబిడ్డ పుడితే రూ.25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు చేశాడా?. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేస్తేనే ఇంటింటి అభివృద్ధి జరుగుతుంది. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలు చెప్పండి. మళ్లీ మోసం చేసేందుకు బాబు కొత్త మేనిఫెస్టోతో వస్తున్నాడు. సూపర్ సిక్స్, సెవెన్ అంటున్నాడు. నమ్మొద్దని సీఎం జగన్ చెప్పారు.

# హత్యా రాజకీయాలు ప్రోత్సహించే వారికి బుద్ధి చెప్పాలి

- బాబాయి హత్యపై జగన్ ఎందుకు మౌనం
- నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి మళ్లీ ఎలా టిక్కెట్ ఇచ్చారు
- నేరం చేయకపోతే విచారణకు ఎందుకు అడ్డుపడుతున్నారు
- బీజేపీకి బానిస అయిన జగన్ వైఎస్సార్ వారసుడు ఎలా అవుతారు
- ఏపీసీసీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల
- కాంగ్రెస్ పార్టీలో చేరిన వైసీపీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు



కడప నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి సీఎం జగన్ టికెట్ ఎలా ఇస్తారని ఏపీసీసీ అధ్యక్షురాలు వై. ఎస్ షర్మిల ప్రశ్నించారు. కడపలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె పెద్దదర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడారు. వివేకా కేసులో అవినాశ్‌ను సీబీఐ నిందితుడిగా తేల్చిందన్నారు. బాబాయి హత్య విషయంలో జగన్ ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని కోరారు. హత్య రాజకీయాలను ప్రోత్సహించే వారికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ముస్లింలకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చిన జగన్ ఒక్కటైనా నెరవేర్చారా?. ముస్లింల పక్షాన నిలబడేది కాంగ్రెస్ మాత్రమే. స్థానిక ఎంపీ అవినాష్ రెడ్డి ఒక్క రోజు కూడా కడప స్టీల్ ప్లాంట్‌పై మాట్లాడలేదు. కడప ప్రజలకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉండి వైఎస్సార్‌లా సేవ చేస్తానని షర్మిల అన్నారు.

కాంగ్రెస్ మాత్రమే ముస్లింలకు భరోసా : వైఎస్సార్ కుమారుడు జగన్మోహన్ రెడ్డి బీజేపీకి బానిస అని ఏపీసీసీ చీఫ్, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల ఫైర్ అయ్యారు. గోద్రాలో దాడులు జరిగితే జగన్ నోరు విప్పలేదని మండిపడ్డారు. బీజేపీ అంటేనే గిట్టని వైఎస్సార్ కు బీజేపీకి బానిస అయిన జగన్ వారసుడు ఎలా అవుతారని ప్రశ్నించారు. గోద్రాలో దాడులు జరిగితే జగన్ నోరు విప్పలేదని మండిపడ్డారు. బీజేపీ అంటేనే గిట్టని వైఎస్సార్ కు బీజేపీకి బానిస అయిన జగన్ వారసుడు ఎలా అవుతారని ప్రశ్నించారు. ముస్లింలకు ఎన్నో వాగ్దానాలు చేసిన జగన్ వారిని దారుణంగా మోసం చేశారని ఆక్షేపించారు. ఇమామ్ లకు రూ.15 వేలు వేతనం, ముస్లిం బ్యాంక్, చనిపోతే రూ.5 లక్షల బీమా వంటి ఎన్నో హామీలు ఇచ్చిన జగన్ అధికారంలోకి రాగానే వాటిని విస్మరించారని ఆరోపించారు. బీజేపీ రాష్ట్రానికి ఏం చేసిందని వీళ్లు బానిసలు అయ్యారని విమర్శించారు.

***అవినాష్ రెడ్డికి మళ్లీ ఎలా టిక్కెట్ ఇచ్చారు :*** విభజన హామీలు ఒక్కటీ బీజేపీ నెరవేర్చలేదు, హోదాపై బీజేపీ మోసం చేసింది. వైఎస్సార్ బతికి ఉంటే కడప స్టీల్ ఎప్పుడో పూర్తి అయ్యేది. కడప స్టీల్ ను శంకుస్థాపన ప్రాజెక్ట్ గా మార్చారు. మూడు సార్లు శంకుస్థాపన చేసి ఎంపీలు నిద్రపోతున్నారు. ప్రస్తుత ఎంపీ అవినాష్ రెడ్డి ఒక్క రోజు కూడా కడప స్టీల్ గురించి మాట్లాడలేదు. కడప – బెంగళూర్ రైల్వే లైన్ వైఎస్సార్ ఆశయం. కానీ ఆ లైన్ ను జగన్ వద్దన్నారు. సీబీఐ నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి మళ్లీ ఎలా టిక్కెట్ ఇచ్చారని ప్రశ్నించారు. బాబాయి హత్య విషయంలో జగన్ ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. సీబీఐ విచారణ ఎందుకు వద్దన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. నేరం చేయకపోతే విచారణకు ఎందుకు అడ్డుపడుతున్నారని ఆక్షేపించారు. హత్యా రాజకీయాలు ప్రోత్సహించే వారికి బుద్ధి చెప్పాలని కోరారు. కడప ప్రజలకు అందుబాటులో ఉంటా. వైఎస్సార్ లాగా సేవ చేస్తానని వై. ఎస్ షర్మిల స్పష్టం చేశారు.

***కాంగ్రెస్ పార్టీలో చేరిన వైసీపీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు :*** ఏపీ అధికార పక్షం వైసీపీలో మరో వికెట్ పడింది. ఆ పార్టీని వీడుతున్న వారి జాబితా ఏ రోజుకారోజు పెరుగుతూ ఉంది. తాజాగా పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు కూడా వైసీపీకి గుడ్ బై చెప్పారు. ఎంఎస్ బాబు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సమక్షంలో ఎంఎస్ బాబు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కడపలో జరిగిన కార్యక్రమంలో ఎంఎస్ బాబుకు కాంగ్రెస్ కండువా కప్పిన షర్మిల ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు, సిట్టింగ్ ఎంపీలు వైసీపీని వదిలి వెళ్లిపోతు ఒడడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చాలామంది సిట్టింగ్ లకు ఈసారి ఎన్నికల్లో వైసీపీ అధినాయకత్వం టికెట్ నిరాకరించడమే ఈ వలసలకు కారణమని తెలుస్తోంది.

# ఒక్క నిర్ణయం వందేళ్ల గమనం

- తాజాగా ఎన్నికల రూపంలో వచ్చింది
- పౌరులు జాగ్రత్తతో వ్యవహరించాల్సిన సమయమిది
- అజ్మీర్ బహిరంగ సభలో మోడీ



రాజస్థాన్: దేశంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. జాతీయ పార్టీల కీలక నేతలు సైతం నువ్వా నేనా అన్నట్లు ఎలక్షన్ క్యాంపెయిన్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రధాని నరేంద్ర మోదీ దేశం మొత్తం పర్యటిస్తున్నారు. తాజాగా రాజస్థాన్‌లోని అజ్మీర్ బహిరంగ సభలో పాల్గొన్నారు. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. కొన్నిసార్లు పౌరులు తీసుకునే నిర్ణయం రాబోయే 100 సంవత్సరాల గమనాన్ని నిర్దేశిస్తుంది. అలాంటి అవకాశం ఇప్పుడు ఎన్నికలు రూపంలో ఒకటి వచ్చిందని అన్నారు. పదేళ్ల కిందట భారత్ అంటే ప్రపంచ దేశాలకు చిన్నచూపు ఉండేదని, ఇప్పుడు మనవైపు చూడాలంటేనే శత్రువుకు భయమేస్తోందన్నారు. శత్రువుల గడ్డపైన దాడిచేసే సత్తా భారత్‌కు ఉందన్నారు. పదేళ్లలో జరిగిన అభివృద్ధి ట్రైలర్ మాత్రమేనని, అసలైన సినిమా ఎన్నికల తరవాత ఉంటుందని చెప్పారు. చేయాల్సింది ఇంకా చాలా ఉందన్నారు. దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని మోదీ చేసిన ప్రసంగం ప్రజలను ఆకట్టుకుంది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని ఏప్రిల్ 6న స్థాపించారు. పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా.. పుష్కర్ ప్రాంతాన్ని సందర్శించే అవకాశం రావడం యాదృచ్ఛికమని అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిర్మించడానికి బీజేపీ పాటు పడుతోందని.. 2047 నాటికి వికసిత్ భారత్ సాధ్యమవుతుందని అన్నారు. బీజేపీ పాలనలో రాజస్థాన్ అభివృద్ధి ఉన్నత శిఖరాలకు చేరుకుందని మోదీ అన్నారు. రాజస్థాన్‌లో ఏప్రిల్ 19, 26న రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. 12 లోక్‌సభ స్థానాలకు మొదటి దశలో ఏప్రిల్ 19న, మిగిలిన 13 స్థానాలకు ఏప్రిల్ 26న రెండో దశలో పోలింగ్ జరగనుంది. మొదటి దశలో, గంగానగర్, బికనీర్, చురు, జుంజును, సికార్ , జైపూర్ రూరల్, జైపూర్, అల్వార్, భరత్‌పూర్, కరౌలి–ధోల్‌పూర్, దౌసా, నాగౌర్‌లలో ఓటింగ్ జరగనుంది. రెండో దశలో టోంక్–సవాయి మాధోపూర్, అజ్మీర్, పాలి , జోధ్‌పూర్, బార్మర్, జలోర్, ఉదయ్‌పూర్, బన్స్వారా, చిత్తోర్‌గఢ్, రాజ్‌సమంద్, భిల్వారా, కోట, ఝలావర్–బరన్ ప్రాంతాల్లో ఓటింగ్ జరుగుతుంది.

# ఈ ఐదేళ్ల పాలన ఒక పీడకల

- రావణాసురుడిని అంతం చేసేందుకే బీజేపీతో కలిశా
- ఇసుకాసురుడిని అంతం చేసి పేదలకు ఉచితంగా ఇసుక ఇస్తాం
- ఎన్డీయేకు పడే ఓట్లు చీల్చాలని వాళ్లు నాటకం ఆడుతున్నారు
- 2014-2019 మధ్య ముస్లింలకు ఏమైనా అన్యాయం జరిగిందా ?
- పల్నాడు జిల్లా క్రోసూరు ప్రజాగళం బహిరంగ సభలో టీడీపీ నారా అధినేత చంద్రబాబు నాయుడు

పల్నాడు జిల్లా క్రోసూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఈ ఐదేళ్ల పాలన ఒక పీడకల. ఈ ముఖ్యమంత్రి ఆదాయం కోసం, స్వార్థం నిండు ప్రాణాలైనా బలిస్తాడు. పెదకూరపాడు నియోజకవర్గం అంటే ఒరిజినల్ అమరావతి ఉన్న ప్రాంతం. ఆ తర్వాతనే నేను అమరావతి రాజధానికి రూపకల్పన చేశాను. అందుకు స్ఫూర్తి ఈ అమరావతే అని చంద్రబాబు నాయుడు అన్నారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమేనని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరమన్న సదుద్దేశంతో బీజేపీ తో పొత్తు పెట్టుకున్నామని టీడీపీ నారా అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ జనసేన, బీజేపీ కలిసింది రాష్ట్రం కోసమేనని చెప్పారు. పల్నాడు జిల్లా క్రోసూరులో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రావణాసురుడిని చంపేందుకు వానర సైన్యమంతా కలిసిందన్నారు. రాముడు దేవుడైనప్పటికీ వానరులతో కలిసి పోరాడారు. రాష్ట్రంలో రావణాసురుడిని అంతం చేసేందుకే బీజేపీ తో కలిశాం. ఈ దోపిడీ దొంగలు కృష్ణా నది మీదనే రోడ్డు వేశారు. ఇసుకాసురుడిని అంతం చేసి పేదలకు ఉచితంగా ఇసుక ఇస్తాం. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో అనేక అరాచకాలు జరిగాయి. ముస్లింలపై అనేక దాడులు జరిగాయి. ముస్లిం మహిళలు, బాలికలను వైసీపీ నేతలు వేధించారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు అలాగే ఉంటాయని హామీ ఇస్తున్నా. 2014లోనూ బీజేపీ తో టీడీపీ కలిసే ఉంది. 2014–2019 మధ్య ముస్లింలకు ఏమైనా అన్యాయం జరిగిందా ? రాష్ట్రంలో ముస్లింల రక్షణకు నేను హామీ ఇస్తున్నా. జాబు కావాలంటే చంద్రబాబు మళ్లీ రావాలి. గంజాయి కావాలంటే జగన్ ఉండాలి. ఏపీ నుంచి ఎంతోమంది అమెరికాకు వెళ్లారు. తెలుగువాళ్లు అమెరికా వెళ్లేలా ఫౌండేషన్ వేసింది ఎవరు? పోలవరం ప్రాజెక్టును నేనే 72 శాతం పూర్తి చేశాను. ఈ ఐదేళ్లలో పోలవరం మిగతా పనులు ఏమాత్రం చేయలేదు. యువత కంటే నా ఆలోచనలు 20 ఏళ్లు ముందుంటాయి. ఆనాడు నేను చేసిన కృషితో ఇవాళ హైదరాబాద్ నంబర్ వన్‌గా ఉంది. తెదేపా అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తా. తెదేపా గెలిస్తే.. పెదకూరపాడులో ఐటీపార్కు ఏర్పాటుచేస్తా అని చంద్రబాబు అన్నారు.

సూపర్ సిక్స్‌తో జీవితాల్లో మార్పు : రాష్ట్రం బాగుపడాలంటే ఎన్డీయేను గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. సంపద సృష్టించి అందరికీ పంచే పార్టీ తెదేపా. కొరియా నుంచి ఏపీకి కియా సంస్థ తీసుకొచ్చా. అమరరాజా కంపెనీని వేధిస్తే అది తెలంగాణకు వెళ్లిపోయింది. తెదేపా అమలుచేసే సూపర్ సిక్స్‌తో మీ జీవితాలు మారతాయి. తల్లికి వందనం కింద మహిళలకు ఏడాదికి రూ.15వేలు ఇస్తాం. కుటుంబంలో ఎంతమంది ఉన్నా అందరికీ ఈ పథకం వర్తింపజేస్తాం. పేదలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణసౌకర్యం కల్పిస్తాం. ప్రతీ ఇంటికీ నల్లా ద్వారా మంచినీరు సరఫరా చేస్తాం. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 తీసుకుంటున్నారు. పింఛన్ల పంపిణీలో జగన్ శవరాజకీయాలు చేస్తున్నారు. ఇంతమంది సచివాలయ ఉద్యోగులు పింఛన్లు ఇవ్వలేరా?ఎన్డీయే గెలిస్తే రూ.4వేల పింఛన్ ఇస్తామని చంద్రబాబు అన్నారు.



తల్లి కాంగ్రెస్..పిల్ల కాంగ్రెస్..ఓ నాటకం : తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ కలిసి కొత్త నాటకం ఆడుతున్నాయి. కుమారుడికి ఏపీ, కుమార్తెకు తెలంగాణ రాసిచ్చానని ఒక తల్లి చెప్పారు. ఆ తల్లి తన ఇద్దరు పిల్లలకే న్యాయం చేయలేదు. రాష్ట్రానికి ఏం చేస్తారు. పిల్ల కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు చీల్చాలని తల్లి కాంగ్రెస్ నాటకం ఆడుతోంది. ఆడపిల్లకు అన్యాయం జరిగితే ఇంట్లో తేల్చుకోవాలి. ఎన్డీయేకు పడే ఓట్లు చీల్చాలని వాళ్లు నాటకం ఆడుతున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ కల్యాణ్ ఎప్పుడూ చెబుతుంటారని, ఈ రాష్ట్రానికి పట్టిన పీడ విరగడ అవ్వాలంటే అందరం కలిసి పనిచెయ్యాలని చెప్పిన ఏకైక నాయకుడు పవన్ కల్యాణ్ అని కొనియాడారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉందని, మళ్లీ రాబోయేది కూడా ఎన్డీయే ప్రభుత్వమేనని అన్నారు. ప్రజల భవిష్యత్తు కోసమే ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ జట్టు కట్టాయని చంద్రబాబు స్పష్టం చేశారు.

# కలవపూడి శివ జోరుగా ప్రచారం



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గ నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేతుకూరి శివరామరాజు (కలవపూడి శివ) ప్రచారం జోరుగా జరుగుతుంది. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయక కలవపూడి శివకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలుకుతున్నారుశనివారం ఉండి నియోజకవర్గ పరిధిలోని ఆకివీడు మండలం కోళ్ల పర్రు, రాజుల పేట తదితర ప్రాంతాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉండి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కలవపూడి శివ మాట్లాడుతూ గతంలో తాను ఉండి నియోజకవర్గం ఎమ్మెల్యేగా రెండుసార్లు పనిచేసిన కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజల మదిలో చిరస్థాయిగా ఉన్నాయన్నారు. తాను రాజకీయాల కతీతంగా అందరివాడిలా పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో తన పని చేసిన పనితీరును గుర్తించిన ఉండి నియోజకవర్గ ప్రజలు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని గుర్తు చేశారు. ప్రజల కోసం రాత్రనగా పగలనక వారి అభ్యున్నతి కోసం పనిచేయడమే తన ముఖ్య ఉద్దేశం అన్నారు. ఉండి నియోజకవర్గంలో మూడవసారి తనను గెలిపిస్తే రాష్ట్రంలోనే మరి నియోజకవర్గంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆమోదయోగ్యాన్ని పొందుతానన్నారు.

# ప్రజలారా తస్మాత్ జాగ్రత్త

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి :జగన్ రెడ్డి చేసిన పాపాలకు ప్రతి ఒక్కరూ బాధితులేనని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు అన్నారు. ఆంధ్ర ప్రజలారా తస్మాత్ జాగ్రత్త... రాష్ట్ర ప్రజల ఆస్తులు, భూములను కాజేసేందుకు కొత్త చట్టాన్ని తీసుకువచ్చిన భూ బకాసురుడు అంటూ ఇవాళ ఆయన ఓ ఆడియో సందేశం వెలువరించారు. జాగ్రత్తగా వినండి... ఇవాళ మనది అనుకున్న ఆస్తి రేపటి రోజున మనది కాకుండా చేసే కుట్రలకు వైసీపీ ప్రభుత్వం రూపకల్పన చేసింది. అది కూడా చట్టం పరిధిలో చేసింది. మీ తాత, మీ నాన్న, మీ అమ్మ గారో మీకోసం ఆస్తి కూడబెట్టి వారసత్వంగా ఇచ్చుంటారు. వాటి దస్తావేజులు మీ ఇంట్లోనే ఉంటాయి కదా, అలాగే ఆ దస్తావేజుల వివరాలు కూడా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో భద్రంగా ఉంటాయని మనకో ధైర్యం.

## దేశం కోసం ధర్మం కోసం బిజెపి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా జెండాఎగురవేసి, శుభాకాంక్షలు తెలిపిన ఈటల రాజేందర్. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ దేశానికి దేశభక్తి కలిగిన, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఉన్న పార్టీ ఉండాలని శామ్ ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ ఏర్పాటు చేశారు.

ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ పెట్టి ప్రజాస్వామికవాదులపైన, దేశభక్తికలిగిన నాయకులపైన హింసప్రయోగించి జైళ్లలో పెట్టారు. నియంతృాఎత్వవు కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు జనతాపార్టీ ఏర్పాటు చేస్తే.. యావత్ ప్రజానీకం జనతాపార్టీని ఆశీర్వదించారు.

కానీ సంకీర్ణ పార్టీలతో కాకుండా ఉండాలని భావించి భారతీయ జనతా పార్టీని 1980 ఏప్రిల్ 6 న పార్టీని ఏర్పాటుచేసారు. మచ్చలేని, దేశప్రజలు ప్రేమించే వాజిపేయి గారిని అధ్యక్షునిగా నియమించుకున్నారు. ఆనాటినుండి ఎన్నో ఎత్తు-పల్లాలను చూసి, ఎన్నో అవమానాలు భరించిన బీజేపీ, దేశప్రజల ఆశీర్వాదం పొంది 2014 లో మోదీ నాయకత్వంలో అధికారంలోకి వచ్చింది.

ఈ పదేళ్లలో సుపరిపాలన అందించడమే కాకుండా దేశ ప్రజల ఆత్మగౌరవం పెంచిన పార్టీ భారతీయ జనతా పార్టీ.

ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇంకా ఈ పార్టీ ఎదగాలని.. అన్ని స్థాయిల్లో ప్రజల ప్రేమను పొంది, విజయాలు సాధించాలని కోరుతూ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. నేరెడ్మెట్ లో జరిగిన జెండా కార్యక్రమంలో మాజీ ఎంఎల్సీ రాంచందర్ రావు, బీజేవైఎం మాజీ అధ్యక్షుడు భానుప్రకాష్ తో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# సుస్థిర భారత్ లక్ష్యం

● పాంచ్ న్యాయ్స్ గ్యారంటీలకు పట్టాభిషేకం ● తెలంగాణ ప్రజలకు రుణపడి ఉంటా ● మా హామీలు దేశ ప్రజల ఆత్మ ● అండగా ఉండండి ఆశీర్వదించండి ● అస్థిరత్వం సృష్టించే శక్తులను తరిమికొడదాం ● జనరంజకమైన పాలనను అందిస్తాం ● కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తాం ● జన జాతర బహిరంగ సభలో రాహుల్ గాంధీ గర్జన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: దేశంలో అస్థిరత్వం సృష్టించే శక్తులను తరిమికొడదామని, సుస్థిరమైన పరిపాలనను అందించడమే తమ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల బ్యాంక్ అకౌంట్ లో సంవత్సరానికి రూ.లక్ష జమ చేస్తామని హామీ ఇచ్చారు. దేశంలో సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా జనరంజకమైన పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు. పాంచ్ న్యాయ్- పచ్చీస్ గ్యారెంటీ ల కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్ శివారు తుక్కుగూడలో జన జాతర పేరుతో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ ఇది కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కాదు, ఇది 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల ఆశలని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 5 హామీలు, దేశ ప్రజల ఆశలు, ఆశయాలేనని వివరించారు. దేశంలోని నిరుద్యోగులు అందరికీ లక్ష రూపాయల జీతంతో ఉద్యోగం ఇప్పించబోతున్నట్లు చెప్పారు. నిరుద్యోగులకు స్కిల్ డెవలప్ మెంట్ కింద శిక్షణ ఇస్తామని.. దేశంలోని యువత అందరికీ ఏడాది పాటు అప్రెంటీస్ ఇప్పిస్తామని పేర్కొన్నారు. దేశంలోని నిరుద్యోగ యువత అందరికీ లక్ష రూపాయల జీతంతో ఏడాదిపాటు అప్రెంటీస్ శిక్షణ ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఈ శిక్షణ ఇప్పిస్తామని వివరించారు. యువతకు సంబంధించి ప్రతి విషయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని ప్రకటించారు. మహిళల కోసం నారీ న్యాయ్ నినాదంతో ముందుకొస్తున్నామని తెలిపారు. నారీ న్యాయ్ కింద ప్రతి కుటుంబంలోని ఓ మహిళకు.. సంవత్సరానికి లక్ష రూపాయలు ఇవ్వబోతున్నట్లు వివరించారు. నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ లక్ష రూపాయలు ఇవ్వబోతున్నట్లు ప్రకటించారు. దేశంలోని ఏ కుటుంబానికి కూడా సంవత్సర ఆదాయం లక్ష రూపాయలు తక్కువ కాకుండా చూస్తామి ప్రకటించారు. ఇక తెలంగాణ సంబంధి పలు హామీలు ఇచ్చారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ కట్టుబడి ఉన్నామని తెలిపారు. పాలమూరుకు జాతీయ హోదా ,మేడారం జాతరకు జాతీయ పండుగగా గుర్తింపు, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోలాగే ఇప్పుడు ఈ వేదికపై వేదికపై జాతీయ స్థాయిలో ఐదు గ్యారంటీలను ఆవిష్కరించాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని తెలంగాణ ప్రజలకు తెలుసు. తెలంగాణ ప్రభుత్వం మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు భర్తీ చేసింది.ఇచ్చిన మాట ప్రకారం జాతీయ స్థాయిలోనూ గ్యారంటీలను అమలు చేస్తాం.

**ఇది కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో మాత్రమే కాదు. భారత దేశ ఆత్మ.**

ఈ మేనిఫెస్టో దేశ ముఖచిత్రాన్ని మార్చేస్తుంది.బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీల జీవితాల్లో వెలుగులు తీసుకోస్తాం.యువ న్యాయం పథకం ద్వారా జాబ్ క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తాం. దేశంలో విద్యావంతులైన యువతకు నెలకు రూ.8500 ఉపకారవేతనంతో ఏడాదిపాటు అప్రెంటీస్ షిప్ శిక్షణ అందిస్తాం. మహిళా న్యాయం పథకం ద్వారా ప్రతీ పేద మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు అందిస్తాం. దేశంలో ప్రతీ రోజు 30 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు 16 లక్షల కోట్లు మాఫీ చేసింది.కానీ రైతుల రుణాలు మాత్రం మాఫీ చేయలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. రైతు న్యాయం పథకం ద్వారా రైతు రుణాల మాఫీ చేస్తాం. స్వామినాథన్ కమిటర్ సిఫార్సుల ప్రకారం పంటలకు మద్దతు ధర కల్పిస్తాం. కార్మిక న్యాయం ద్వారా కార్మికులకు సామాజిక, ఉద్యోగ భద్రత కల్పిస్తాం.

**దేశంలో 50శాతం వెనుకబడిన వర్గాలున్నాయి.** 15శాతం దళితులు,8 శాతం గిటిజనులు, ఆదివాసీలు ఉన్నారు. 15శాతం మైనారిటీలు ఉన్నారు. 5శాతం ఇతర పేద వర్గాలు ఉన్నాయి.మోదీ పాలనలో దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు సమన్యాయం జరగడం లేదు.అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశ వ్యాప్తంగా కులగణన చేపడతాం.

**కులగణన దేశానికి ఎక్స్ రే లాంటిది:** సామాజిక , ఆర్థిక అంశాలతో కూడిన కుల గణన చేపడతాం. దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తాం.ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ 50 శాతం మించకూడదనే పరిమితిని తొలగిస్తాం.తెలంగాణలో గత ప్రభుత్వం వేల మంది ఫోన్స్ ను ట్యాప్ చేసింది.మాజీ సీఎం ఇంటెలిజెన్స్, పోలీస్ వ్యవస్థను ఎలా దుర్వినియోగం చేశారో మీరు చూశారు.ఫోన్ ట్యాపింగ్ డేటాను ధ్వంసం చేశారు.ఇక్కడ కేసీఆర్ లాగే కేంద్రంలో మోదీ ప్రభుత్వం కూడా అదే పని చేస్తోంది.ఈడీని బలవంతపు వసూళ్ల సంస్థగా మార్చేశారు.ఎలక్ట్రోరల్ బాండ్స్ రద్దు ఒక పెద్ద కుంభకోణం.సీబీఐ పేరుతో భయపెట్టి కంపెనీల నుంచి పార్టీ ఫండ్.తెలంగాణలో బీజేపీ బీ టీమ్ ను ఓడించాం.. ఇప్పుడు కేంద్రంలో బీజేపీని ఓడించబోతున్నాం.రాజ్యాంగం ప్రజలకు రక్షణ.. కానీ బీజేపీ రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తోంది.మేం రాజ్యాంగాన్ని రద్దు చేయనీయబోము. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడుతాం.బీజేపీ వైపు కార్పొరేట్ కంపెనీలు, ధనం ఉంది.ఇవేవీ లేకపోయినా కాంగ్రెస్ పై ప్రజల ప్రేమ ఉంది.మీతో నాకున్నది రాజకీయ బంధం కాదు.. కుటుంబ బంధం.నా జీవితాతం మీకు సేవ చేస్తూనే ఉంటా.నా జీవితాంతం తెలంగాణ ప్రజలకు రుణపడి ఉంటా.ఏదో ఒక రోజు మేడ్ ఇన్ తెలంగాణ అనేది మేడ్ ఇన్ చైనా కంటే బలంగా వినిపిస్తుంది అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# కెసిఆర్ తస్మాత్ జాగ్రత్త

● కేసీఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి ● అవినీతికి కవిత నిదర్శనం ● తుక్కుగూడ సభలో మంత్రులు ● కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని దించేందుకే తుక్కుగూడలో సమావేశమయ్యామన్న పొన్నం ప్రభాకర్ ● ఫోన్ ట్యాపింగ్ కేసుపై జూపల్లి కృష్ణారావు ఆగ్రహం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని తెలంగాణ మంత్రులు హెచ్చరించారు. రాహుల్ గాంధీకి ప్రధానిగా ఒక్క అవకాశమిద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో భారీఅవినీతి జరిగిందని... ఇందుకు కేసీఆర్ కూతురు కవిత నిదర్శనమన్నారు. శనివారం సాయంత్రం తుక్కుగూడలో కాంగ్రెస్ 'జన జాతర' సభలో మంత్రులు మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

**నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి: కొండా సురేఖ**

కేటీఆర్, కేసీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. కేసీఆర్ నిన్న ప్రెస్ మీట్లో కుక్కల కొడుకులు అని తిడుతున్నారని... అలా ఎవరిని తిట్టినట్లు? మహిళలను తిట్టినట్లే కదా అని ధ్వజమెత్తారు. కేసీఆర్ అలా తిట్టినందుకు ఆయనకు నోటీసులు ఇవ్వవద్దా? అని ప్రశ్నించారు.

**రాహుల్ గాంధీకి ఒక్క అవకాశం ఇద్దాం: సీతక్క**

రాహుల్ గాంధీకి ప్రధానిగా ఒక్క అవకాశం ఇద్దామని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. ఆయనను ప్రధానిగా చేసే బాధ్యత మనపై ఉందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి కాంగ్రెస్ పార్టీని అంతం చేయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. బీజేపీ వికసిత్ భారత్ అంటోంది.. కానీ విద్వేష దేశంగా మార్చిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ పేదల పెన్నిది, త్యాగాల సన్నిధి అని కొనియాడారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలన్నారు. తెలంగాణలో 17 లోక్ సభ స్థానాలు గెలిచి రాహుల్ గాంధీకి కానుకగా ఇద్దామన్నారు.

**కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని దించేందుకు సమావేశమయ్యాం: పొన్నం ప్రభాకర్**

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని దించేందుకు తుక్కుగూడలో సమావేశమయ్యామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలకు గాను మనం 15 గెలుచుకోవాలని పిలుపునిచ్చారు. తాము అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. మిగతా వాటిని లోక్ సభ ఎన్నికల తర్వాత అమలు చేస్తామన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. ఆయన నిన్న సిరిసిల్లలో మాట్లాడిన భాష సరికాదని.. ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ తోడుదొంగలని విమర్శించారు. మనం కూడా రాముడి భక్తులమేనని... కానీ బీజేపీ నిస్సిగ్గుగా రాముడిని రాజకీయాల్లోకి తీసుకు వస్తోందని మండిపడ్డారు.

**బీఆర్ఎస్ అవినీతికి కవిత నిదర్శనం: జూపల్లి**

80వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ నిన్న సిరిసిల్లలో మాట్లాడిన మాటలు సరికాదని మంత్రి జూపల్లి కృాఎష్ణారావు అన్నారు. అది నోరా లేదా బురదా? అని ధ్వజమెత్తారు. ప్రాంతేతరుడు తప్పు చేస్తే ఇక్కడి నుంచి పారద్రోలాలని... మన ప్రాంతం వాడే తప్పు చేస్తే పాతరేద్దామని ఉద్యమం సమయంలో కేసీఆర్ పిలుపునిచ్చారని మరి పదేళ్లపాటు దారుణ పాలన చేసిన కేసీఆర్ను ఇప్పుడు ఏం చేయాలి? అని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్కు అప్పగిస్తే వేల కోట్ల రూపాయల అక్రమాలు చేశారని ధ్వజమెత్తారు.

వారి అవినీతికి రుజువు ఆయన కూతురు కవిత అని వ్యాఖ్యా నించారు. టెలిఫోన్ ట్యాపింగ్ వంటి దొంగ... లంగ పనులు ఎందుకు అని మండిపడ్డారు. మంది సంసారాల్లోకి ఎందుకు చూడాలని ప్రశ్నిం చారు. కాగా, తుక్కుగూడ బహిరంగసభ వేదిక వద్దకు రాహుల్ గాంధీ ఏడుగంటల తర్వాత వచ్చారు. ఆయన వెంట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తదితరులు ఉన్నారు.

# సైనికుడిలా నిలబడతా

● ఢిల్లీలో మీ కోసం సైనికుడిలా నిలబడతానని హామీ ● కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎలా నడిపారో ఢిల్లీలో మోదీ అలాగే పాలిస్తున్నారన్న రాహుల్ గాంధీ ● కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు వేలాదిమంది ఫోన్లు ట్యాప్ చేయించారు ● తుక్కుగూడలో రాహుల్ గాంధీ ఆరోపణ ● కేంద్రంలో బీజేపీ వాషింగ్ మిషన్ను నడిపిస్తోందని ఎద్దేవా ● ప్రపంచంలోనే అతిపెద్ద స్కాం ఎలక్టోరల్ బాండ్స్ అని విమర్శ ● బిడ్డా కేసీఆర్... నేను జానారెడ్డిని కాదు రేవంత్ రెడ్డిని.. ● జైల్లో చిప్పకూడు తినిపిస్తా! సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర హెచ్చరిక ● ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదన్న సీఎం ● కూతురు జైలుకు వెళ్లిందని, కేసీఆర్కు కాలు విరిగిందని ఇప్పటి వరకు ఓపిక పట్టాము ● కేసీఆర్ కుటుంబానికి జైల్లో డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తానన్న రేవంత్ ● వెంట్రుక కూడా పీకలేదు అంటావా? మా కార్యకర్తలు తలుచుకుంటే ఒంటి మీద నూలుపోగు ఉండదని హెచ్చరిక



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎలా నడిపారో అందరికీ తెలుసునని... ఫోన్ ట్యాపింగ్ చేశారని ఇక్కడ కేసీఆర్ ఎలా పాలన చేశారో ప్రధాని నరేంద్రమోదీ ఢిల్లీలో అలాగే పాలిస్తున్నారని ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. తుక్కుగూడ 'జన జాతర' సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ మాట్లాడుతూ... కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఇంటెలిజెన్స్, పోలీస్ వ్యవస్థని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. వేలాదిమంది ఫోన్లను ట్యాప్ చేయించారన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసి ప్రభుత్వం మారగానే డేటాను ధ్వంసం చేశారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల కలనను కేసీఆర్ కల్లలు చేశారని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు తెలంగాణలో మీ ప్రభుత్వం పని మొదలు పెట్టిందని సోనియా గాంధీ మీ వెంట ఉంటారన్నారు. ఢిల్లీలో మీ కోసం సైనికుడిలా నిలబడతానని హామీ ఇచ్చారు. కేంద్రంలో బీజేపీ వాషింగ్ మిషన్ను నడిపిస్తోందని ఎద్దేవా చేశారు. మోదీ కేబినెట్లో అవినీతి మంత్రులు ఉన్నారన్నారు. వారి పార్టీలో చేరగానే అవినీతి మాయమవుతుందని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్లో కూడా మోదీ మనుషులు ఉన్నారని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్కాం ఎలక్టోరల్ బాండ్స్ అని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ 'బీ టీం'ను ఓడించామని... ఇక దేశంలో 'ఏ టీం'ను ఓడించబోతున్నామన్నారు. బీజేపీ రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చెబుతోందని కానీ అందుకు తాము అవకాశం ఇవ్వబోమన్నారు. మోదీ మూడు నాలుగు శాతం ఉన్న ప్రజల కోసమే పని చేస్తున్నారని ఆరోపించారు. ఆయన వద్ద మీడియా, ఈడీ, సీబీఐ వంటివి ఉన్నాయని... కాంగ్రెస్ వద్ద మాత్రం ప్రజల ప్రేమ, న్యాయం ఉన్నాయన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు న్యాయం చేశామన్నారు. దేశ ప్రజల ముందు తాము ఐదు హామీలు ఉంచామని కానీ ఇది కాంగ్రెస్ మేనిఫెస్టో మాత్రమే కాదని దేశ ప్రజల హృాఎదయం విని తయారు చేసిన మేనిఫెస్టో అన్నారు. దేశ సామాజిక పరిస్థితిని అంచనా వేయడానికి కులగణన చేపడతామన్నారు. అప్పుడు ఎవరి భాగస్వామ్యం ఎంతో తెలుస్తుందన్నారు. ఆర్థిక, సంస్థాగత సర్వేలూ చేపడతామన్నారు. ఈ సర్వేల ద్వారా దేశంలో సంపద ఎవరి చేతుల్లో ఉందో తేలిపోతుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బిడ్డా కేసీఆర్, ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోవడానికి నేను జానారెడ్డిని కాదు రేవంత్ రెడ్డిని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తా అంటూ మాజీ సీఎం కేసీఆర్ ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. తుక్కుగూడ 'జన జాతర' సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కూతురు జైలుకు వెళ్లిందని, కేసీఆర్కు కాలు విరిగిందని ఇప్పటి వరకు ఓపిక పట్టాం... కానీ ఇక ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోం అని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబానికి జైల్లో డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తానని వ్యంగ్యం ప్రదర్శించారు.వెంట్రుక కూడా పీకలేదు అంటావా... ఇవేం మాటలు.. కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే మీ ఒంటిమీద నూలుపోగు ఉండదని హెచ్చరించారు. నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఖబడ్దార్ అన్నారు. ఆ మధ్య కొన్ని కుక్కలు మొరిగాయి... ఇప్పుడు ఓ నక్క బయలుదేరిందని ఎద్దేవా చేశారు. కేసీఆర్కు తాను ఓ సవాల్ విసురుతున్నానని... డబుల్ బెడ్రూంలు కట్టించిన చోట బీఆర్ఎస్ వాళ్లు ఓట్లు అడగాలని, ఇందిరమ్మ ఇళ్ళు ఉన్నచోట తాము ఓట్లు అడుగుతామన్నారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనలో ప్రజలను పీడించారని ఆరోపించారు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఈ పదేళ్ల కాలంలోనే వందేళ్ల విధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. భాష గురించి మాట్లాడే కేసీఆర్ భాషనే సరిగా లేదన్నారు. మనకు 14 ఎంపీ సీట్లు వస్తే కేంద్రం నుంచి నిధులు వస్తాయన్నారు. బీఆర్ఎస్ను తొక్కిన ఉత్సాహంతో బీజేపీని తొక్కేయాలని పిలుపునిచ్చారు. గంటకో డ్రెస్ మార్చే మోదీ కావాలా? ప్రజల కోసం ఎండలో తిరిగిన రాహుల్ గాంధీ కావాలా? అని ప్రశ్నించారు. వంద రోజుల పాలన మీ ముందు ఉన్నది... ఇచ్చిన హామీలు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. 100 రోజుల పాలన నచ్చితే కాంగ్రెస్కు తెలంగాణలో 14 సీట్లు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఇవి కేవలం ఎన్నికలు మాత్రమే కాదని దేశాన్ని రక్షించే ప్రయత్నమన్నారు.

# ఉక్కపోతతో అల్లాడుతున్న జనం

● వడగాలులతో భద్రం ● వాతావరణ శాఖ హెచ్చరిక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోతతో సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాతావరణ శాఖ వడగాల్పుల పైన హెచ్చరికలు చేసింది. ఆయా ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి. ఇదే సమయంలో రెండు రోజులపాటు ఎండలు కొంత మేర తగ్గి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ వాతావరణ అంచనా వేసింది.

ఇదే సమయంలో మరో కీలక హెచ్చరిక జారీ చేసింది. వడగాల్పుల తీవ్రత రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వడగాల్పుల తీవ్రత పెరిగింది. రెండు రోజులపాటు మరింతగా వడగాలి వచ్చే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉష్ణోగ్రతలు సైతం ప్రస్తుతం కంటే రెండు మూడు డిగ్రీలు ఎక్కువగా నమోదు కావచ్చని పేర్కొంది. ఎండలు 43 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయని, ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు ప్రజలు బయటికి రావద్దని సూచించింది. అత్యవసర పరిస్థితిలో బయటకు వెళ్తే తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

# 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు

● లత్కోర్, రండలు, చవటలు, దద్దమ్మలు ఇవేం మాటలని ఆగ్రహం ● కేసీఆర్ అలా మాట్లాడినందుకు సిగ్గు శరం ఉండాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంత్రులు జూపల్లి కృాఎష్ణారావు, పొన్నం ప్రభాకర్తో కలిసి ఇవాళ ఆయన మీడియా సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఒళ్లంతా పొగరుతో నిండిపోయి... కళ్లు నెత్తికెక్కి... ముఖ్యమంత్రిగా అడ్డగోలుగా ప్రవర్తిస్తే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని బొంద పెట్టారని కేసీఆర్ను ఉద్దేశించి అన్నారు. అందుకే 104 ఎమ్మెల్యేల నుంచి 39 మందికి పడిపోయారని... ఇప్పుడు అందులోను 20, 25 మంది కాంగ్రెస్లో చేరబోతున్నారన్నారు. తెలంగాణలో ఇరిగేషన్ శాఖను, ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేసింది కేసీఆర్ అని విమర్శించారు. నిన్న కేసీఆర్ మాట్లాడిన భాష దారుణంగా ఉందని మండిపడ్డారు. లత్కో ర్ రండలు చవటలు దద్దమ్మలు అని మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్ గారూ... మేమేం దొంగ పాస్పోర్టులు అమ్మి రాజకీయాల్లోకి రాలేదు... గొప్ప చరిత్రతో వచ్చాం... బాధ్యతలను నిజాయతీగా నెరవేరు స్తున్నాం అన్నారు.

మీలా కాంట్రాక్టర్లకు బ్రోకర్లుగా పని చేయలేదని విమ ర్శించారు. కేసీఆర్ అలా మాట్లాడినందుకు సిగ్గు శరం ఉండాలని ధ్వజ మెత్తారు. కృాఎష్ణా జలాలను ఏపీ సీఎం వైఎస్ జగన్ తీసుకుపోతుంటే కేసీ ఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలోనే కృాఎష్ణా జలాలను అక్రమంగా ఏపీకి తరలించారన్నారు. రూ.90వేల కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టులు కట్టలేకపోయావని విమర్శించారు. కేసీఆర్ చేసిన దోపిడీకి వేరే దేశాల్లో అయితే ఉరిశిక్ష వేస్తారన్నారు. ఉన్న నీటిని రైతులకు ఏవిధంగా ఉపయోగించాలో నిత్యం సమీక్షిస్తున్నామన్నారు. వారి ఇబ్బందులను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీ చెప్పేదొకటి చేసేదొకట

● కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ విసుర్లు! ● ఇతర పార్టీల నుంచి నేతల్ని చేర్చుకోవడం ప్రారంభించిందే కాంగ్రెస్ ● కేటీఆర్ విమర్శలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్పై విమర్శలు గుప్పించారు. భారతదేశంలో ఇతర పార్టీల నుంచి నేతల్ని చేర్చుకోవడం ప్రారంభించిందే హస్తం పార్టీ అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రారంభించిన ఆయారాం-గయారాం సంస్కృాతి పట్ల ఇప్పటికైనా తన విధానాన్ని మార్చుకోవడం మంచిదేనని చెప్పుకొచ్చారు. కాగా, తాజాగా కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల కోసం విడుదల చేసిన తన మెనిఫెస్టోలో పార్టీ మారితే ఆటోమెటిక్గా సభ్యత్వం రద్దు అవుతుందనే హామీ బాగుందని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ ఎప్పటిలానే చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి ఉంటుందని ఎద్దేవా చేశారు. తాను హామీ ఇచ్చిన దానికి పూర్తి వ్యతిరేకంగా హస్తం పార్టీ విధానాలు ఉంటాయని బీఆర్ఎస్ నేత తెలిపారు. ఒకవైపు తన మెనిఫెస్టోలో ఇతర పార్టీల నుంచి నేతలను చేర్చుకోమంటూనే.. తెలంగాణలో కారు గుర్తుపై గెలిచిన గులాబీ పార్టీ ఎమ్మెల్యేకి ఎంపీ టికెట్ ఇచ్చిందని గుర్తు చేశారు. అలాగే మరో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను రాజీనామా చేయకుండానే తన పార్టీలో కలుపుకుందని విమర్శించారు. రాహుల్ గాంధీకి తమ హామీలపై నిబద్ధత ఉంటే ఈ అంశంపై మాట్లాడాలన్నారు.

ఇప్పటికైనా బీఆర్ ఎస్ నుంచి చేరిన ఇద్దరు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని లేనిపక్షంలో స్పీకర్ ద్వారా అనర్హత వేటు వేయించాలన్నారు. తద్వారా తాము చెప్పిందే చేస్తామని, అబద్ధాలు చెప్పమనే విషయాన్ని నిరూపించుకోవాలని రాహుల్ గాంధీని కేటీఆర్ సవాల్ చేశారు.

## ఉప ఎన్నికపై కాంగ్రెస్ గురి

**వ్యూహాత్మకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**అంచనాలకు భిన్నంగా కొత్త అభ్యర్థి ఎంపిక**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలతో పాటుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నిక జరగనుంది. కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నది.ఈ ఉప ఎన్నికను గెలిచి తీరాలని సంకల్పించింది. కొద్ది నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ బిఆర్ఎస్ నుంచి గెలుపొందిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించారు. దీంతో కంటోన్మెంట్ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇక్కడినుంచి తమ పార్టీ అభ్యర్థి పేరును కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. సికింద్రాబాద్ కంటో న్మెంట్ ఉప ఎన్నికకు ప్రధాన పార్టీలు సిద్ధమవుతున్నాయి. కొద్ది నెలల క్రితం జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ స్థానం బిఆర్ఎస్ కు దక్కింది.


**NOVA AGRITECH LIMITED — Nova Agritech Limited**

In Pursuance to the order No 2900(E) dated 24th October 2015. Issued by Department of Agriculture, Co-operation and Farmers Welfare, Ministry of Agriculture, Govt. of India. **Nova Agritech Limited** hereby notifies that it intends to introduce and sell commercially its new 100 percent Water soluble mixture of fertilizers as per the specifications given below:

**LIST OF THE PRODUCTS**

| S.No. | NAME OF THE FERTILIZERS | BRAND NAME |
|---|---|---|
| 01 | 10:40:20+TE | Nova Nutri Root Rich |
| 02 | 10:20:40+TE | Nova Nutri Fruit More |
| 03 | 10:00:40+TE | Nova Nutri Cal Bore |
| 04 | 03:00:40+TE | Nova Nutri K-41 |
| 05 | 24.24.18 | Nova Nutri Balance |
| 06 | 00:24:15+TE | Nova Nutri Supreme, Clean & Green |
| 07 | 13.40.13 | Nova Nutri Bond, Nova Nutri Flow NPK 13-40-13 |
| 08 | 15:05:30+TE | Nova Nutri Rich Mag |
| 09 | 0.37.37 | Nova Nutri Sus10 |
| 10 | 30.10.10 | Nova Nutri N Force |
| 11 | 10:54:10+TE | Nova Nutri PHOS54 |
| 12 | 05:15:45+TE | Nova Nutri K-Amino |
| 13 | 0.00.50 | Nova Fert 00:00:50 |
| 14 | 19.19.19 | Nova Fert 19:19:19 |
| 15 | 12:61:00 | Nova Fert 12:61:00 |
| 16 | 13:00:45 | Nova Fert 13:00:45 |
| 17 | 00:52:34 | Nova Fert 00:52:34 |
| 18 | 17:44:00 | Nova Fert 17:44:00 |
| 19 | 0:40:20+TE | Kin- Nova |
| 20 | 0:20:40+TE | Nova Nutri K- Phos |
| 21 | 21:21:21+TE | Nova Nutri Super Sol |
| 22 | 12:12:36+TE | Nova Nutri Power Sol |
| 23 | 15:45:10+TE | Nova Nutri Phos Gem |
| 24 | 10:15:10+TE | Nova Nutri Fulfill |
| 25 | 03:20:40+TE | Nova Nutri F2 |
| 26 | 18:46:00+TE | Nova Nutri DAP |
| 27 | 12:11:18+TE | Nova Nutri Mela N |
| 28 | 18:00:07+TE | Nova Nutri Smile |
| 29 | 00:43:30+TE | Nova Sanjeevani, Yodha |
| 30 | 15:05:10+TE | Nova Googley |
| 31 | 01:00:30+TE | Nova K Mag, Nova Poly-K |
| 32 | 10.08.34 | Nova Nuton |
| 33 | 10.05.36 | Nova Nutri Pulse |
| 34 | 15:25:10+TE | Nova Nutri Cane 1 |
| 35 | 17.14.09 | Nova Nutrimato-1, Nova Tomaton-1 |
| 36 | 13.12.19 | Nova Nutrimato-2, Nova Tomaton-2 |
| 37 | 09:08:28+TE | Nova Nutrimato-3, Nova Tomaton-3 |
| 38 | 11.36.24 | Nova Nutri Startup, Nova Nutri Start |
| 39 | 08:24:24+4MgO+6S | Nova Nutri Bloom |
| 40 | 16.11.32 | Nova Nutri Horti -Grade 1 |
| 41 | 21:12:16+2S | Nova Nutri Sol -1 (SOLANACEAE) |
| 42 | 14:05:32+2S | Nova Nutri Sol -2 (SOLANACEAE) |
| 43 | 16.08.32 | Nova Nutri Lakshya |
| 44 | 0.09.46 | Nova Potash Pro |
| 45 | 09:27:18+3MgO+3S | Nova Nutri Complete |
| 46 | 00:60:20 | Nova Nutri Phos |
| 47 | 00:44:44 | Nova 4 Star, Nova 4 Square |
| 48 | 13:05:37+3CaO | Nova Nutri Hort-2 |
| 49 | 15.15.30 | Nova Nutri Fruit Set |
| 50 | 12:06:22+12CaO | Nova Nutri Hort-3 |
| 51 | 10.06.35 | Nova Nutri Star Potash |
| 52 | 15.25.10 | Nova Nutri Vegetable Star |
| 53 | 5.55.17 | Nova Nutri 555 + K |
| 54 | 14.00.48 | Nova Nutri 14:0:48 |
| 55 | 24.24.00 | Nova Fert 2424 |
| 56 | 28.28.00 | Nova Fert 2828 |
| 57 | 11:44:11+TE | Nova Nutri 1144 |
| 58 | 0.40.40 | Nova Fert 0: 40: 40 |
| 59 | 00:00:22+18MgO+20S | Nova Nutri KaliMag |
| 60 | 9.19.19 | Nova Fert 09: 19: 19 |
| 61 | 00:00:50+17.5S | Nova Nutri KaS |
| 62 | 09:27:18+7.5S+TE | Nova Floron |
| 63 | 15:25:10+0.1B+8S | Nova Nutri Cane 2 |
| 64 | 20.16.17 | Nova Nutri Banana 1 |
| 65 | 11.18.23 | Nova Nutri Banana 2 |
| 66 | 12.00.38 | Nova Nutri Banana 3 |
| 67 | 27.14.08 | Nova Nutri Chilli 1 |
| 68 | 20.17.17 | Nova Nutri Chilli 2 |
| 69 | 15.15.13 | Nova Nutri Chilli 3 |
| 70 | 10.05.31 | Nova Nutri Chilli 4 |
| 71 | 17.00.32 | Nova Nutri Chilli 5 |
| 72 | 8.20.16 | Nova Nutri Citrus 1 |
| 73 | 22.05.18 | Nova Nutri Citrus 2 |
| 74 | 5.05.30 | Nova Nutri Citrus 3 |
| 75 | 8.21.21 | Nova Nutri Pomegranate 1 |
| 76 | 6.45.06 | Nova Nutri Pomegranate 2 |
| 77 | 8.06.38 | Nova Nutri Pomegranate 3 |

In all the grades mentioned above. (a) Moisture is Maximum 0.5 per cent (by weight); (b) Total Chloride is less than 0.5 per cent (by weight); (c) Matter insoluble in water is less than 0.5 per cent (by weight); (d) Lead is less than 0.003 per cent (by weight); (e) Cadmium is less than 0.0025 per cent (by weight); (f) Arsenic is less than 0.01 per cent (by weight).

Regd. & Corporate Office
Nova Agritech Limited
Sy.No. 251/A/1, Singannaguda (V), Mulugu (M), Siddipet (Dist.)-502279, Telangana.
Ph : +91-8454-253446, E- mail : info@novaagri.in, ipo@novaagri.in
Visit us at : www.novaagri.in

సూర్య
విజయవాడ
ఆదివారం
7 ఏప్రిల్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

2030 వరకు స్కూల్ డ్రాప్ అవుట్స్‌ను పూర్తిగా తగ్గించి 100 శాతం విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్), నిలుపుదల లేదా కొనసాగింపు (రిటెన్షన్) లక్ష్యాలను సాధించాలని నూతన విద్యా విధానం - 2020 ప్రధాన అంశంగా పేర్కొంటు న్నది. గత దశాబ్ద కాలంలో విద్యార్థుల నమోదు, కొనసాగింపు అంశాల్లో మంచి ఫలితాలను సాధించిన భారతం అందరికీ ఉచిత పాఠశాల విద్య పథకంలో 100 శాతం నమోదును సాధించడంలో మాత్రం విఫలమవుతూనే ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2014 నుంచి 2023 వరకు సెకండరీ స్థూల నమోదు నిష్పత్తి (గ్రోస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో, జిఈఆర్) 75.7 శాతం నుంచి 79.2 శాతం వరకు పెరగడం గమనించగా, హైయ్యర్ సెకండరీ విభాగంలో జిఈఆర్ 46.3 శాతం నుంచి 56.8 శాతానికి చేరడం జరిగింది. పాఠశాలలో చేరిన బాలలు చదువులను కొనసాగించే విషయంలో నిలుపుదల రేటు(రిటెన్షన్ రేటు) ప్రాథమిక పాఠశాల విభాగంలో 67.4 శాతం నుంచి 75.8 శాతం వరకు పెరగడం, సెకండరీ స్థాయిలో 57.2 శాతం నుంచి 65.5 శాతానికి చేరింది. పాఠశాలల్లో నమోదు, కొనసాగింపు విషయంలో 100 శాతం వరకు చేరడం మాత్రం కష్టసాధ్యంగానే తోస్తున్నదని నిపుణులు అభిప్రాయపడు తున్నారు.

## జాతీయ సమస్యగా స్కూల్ డ్రాప్ అవుట్స్ !

దేశవ్యాప్తంగా 10 రకాల పాఠశాలల ద్వారా విద్యా బోధనలు జరుగుతున్నాయి. ప్రాథమిక స్థాయి నుంచి యూపిఎస్, యూపిఎస్ నుంచి సెకండరీ, సెకండరీ నుంచి సీనియర్ సెకండరీ పాఠశాలలకు మారుతున్న దశలో అధిక డ్రాప్‌అవుట్స్ అవుతున్నట్లు గమనించడం జరుగుతోంది. విద్యార్థుల అధిక డ్రాప్‌అవుట్స్ 6, 9, 11వ తరగతుల్లో జరుగుతున్నట్లు తెలుస్తున్నది. 5, 8, 10వ తరగతులకు పాఠశాల మారడం వల్ల డ్రాప్‌అవుట్స్ పెరుగుతున్నట్లు, ప్రాథమిక పాఠశాల నుంచి అప్పర్ ప్రైమరీ పాఠశాలకు మారుతున్న దశలో 6వ తరగతిలో 1.7 మిలియన్ల బాలలు, 9వ తరగతిలో 2.5 మిలియన్ల విద్యార్థులు, 11వ తరగతిలో చేరే స్థాయిలో 4.2 మిలియన్ల స్టూడెంట్స్ ఆయా పాఠశాలలకు దూరం అవుతూ డ్రాప్‌అవుట్స్ ఎక్కువగా పెరగడం నమోదు అవుతున్నది. దేశవ్యాప్తంగా ఏడాదిలో 250 మిలియన్ల భారత బాలల్లో 5 శాతం వరకు, అనగా 12.4 మిలియన్ల విద్యార్థినీవిద్యార్థులు స్కూల్ డ్రాప్‌అవుట్స్‌గా మిగిలిపోతున్నారని తేలింది. 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఒకే పాఠశాలలో విద్య బోధిస్తున్న హైయ్యర్ సీనియర్ సెకండరీ పాఠశాలల్లో చేరిన పిల్లల్లో డ్రాప్‌అవుట్స్ గణనీయంగా తగ్గుతున్నట్లు తేలింది.

ప్రముఖ సైకాలజిస్ట్ 'యూరీ బ్రోన్‌ఫెన్‌బ్రేనర్' వివరణ ప్రకారం పిల్లల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి ఆవాస పరిసరాలు, పాఠశాల సౌకర్యాలు,అర్హత కలిగిన ఉపాధ్యాయుల అందుబాటు, మౌలిక వసతులు, కుటుంబ నేపథ్యం, సామాజిక ప్రభావం, సాంస్కృతిక, తల్లితండ్రుల అక్షరాస్యత, పేదరికం లాంటి అంశాలు కూడా దోహదపడతాయని అర్థం అవుతున్నాయి. పాఠశాలల్లో 100 శాతం నమోదు, కొనసాగింపు రేటు చేరడానికి మరో ఉత్తమ మార్గంగా 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బోధించే ఒకే హైయ్యర్ సీనియర్ సెకండరీ పాఠశాలలు (హెచ్ఎస్-ఎస్) నెలకొల్పడానికి కృషి జరగాలి. మారుమూల ప్రాంతాల జనాభా ప్రాతిపదికన ఇలాంటి హెచ్ఎస్ఎస్ స్కూల్స్ నెలకొల్పడం కష్టంగానే తోస్తున్నది. పిఎస్(1 - 5 తరగతులు) నుంచి యూపిఎస్(1-7 తరగతులు), యూపిఎస్ నుంచి సీనియర్ సెకండరీ(8 - 10 తరగతులు), సీనియర్ సెకండరీ నుంచి హైయ్యర్ సీనియర్ సెకండరీ (11 - 12 తరగతులు) పాఠశాలలు మారుతున్న సందర్భాల్లో డ్రాప్‌అవుట్స్ అధికంగా నమోదు కావడం గమనిస్తున్నారు.

స్కూల్ డ్రాప్‌అవుట్స్‌తో పాటు పాఠశాలల్లో నమోదును పెంచడానికి వీలయినంత వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఒకే ప్రాంగణంలో విద్య వసతులు కల్పించాలని సిఫార్సు చేస్తున్నారు. 12వ తరగతి తరువాత యూనివర్సిటీ స్థాయి ఉన్నత విద్యలో చేరడానికి యువత మక్కువ చూపకపోవడంతో 2021-22 వివరాల ప్రకారం హైయ్యర్ ఎడ్యకేషన్ జిఈఆర్ 28.4 ఉండగా 2033 నాటికి 50 శాతానికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు.

# వాస్తు మారిస్తే అధికారం వస్తుందా?

■ పగటి కలలు కంటున్న కెసిఆర్ ■ తెలంగాణ భవన్‌కు వాస్తు మార్పు సరే పార్టీకి పేరు మార్పు తప్పదా? ■ రాకపోకల ద్వారాన్ని మార్చే పనులను చకచక చేస్తున్న పార్టీ నేతలు ■ జాతీయ రాజకీయాల కోసం టీఆర్ఎస్ పేరు బీఆర్ఎస్‌గా మార్పు ■ పేరు మార్పుతో ప్రజలకు దూరమయ్యామని నేతల ఆవేదన ■ పార్టీకి పేరు కలిసి రాలేదన్న అంచనా ■ పార్టీ పేరును మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చాలన్న డిమాండ్




విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో - 9391618181

వాస్తు మారితే కోల్పోయిన అధికారం తిరిగి వస్తుందా? పేరు మారిస్తే పోయిన అధికారం కైవసం అవుతుందా? అన్న చర్చ భారత రాష్ట్ర సమితి కాదు కాదు తెలంగాణ రాష్ట్ర సమితిలో జరుగుతుంది. నడిచినంత కాలం తమకు ఎదురేలేదని అహంకారం ఆధిపత్యంతో ఊగిపోయిన కేసీఆర్ పరివారం అనుకోని స్థితిలో అధికారం కోల్పోవడంతో ఒక వైపు వాస్తుంటూ మరోవైపు బిఆర్ఎస్ ను టిఆర్ఎస్ గా మారుస్తారంటూ ప్రచారం జరుగుతుంది. మాజీ ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉంది .ఒకవైపు ముంచుకొస్తున్న పార్లమెంట్ ఎన్నికలు మరోవైపు గత ప్రభుత్వ హయాలో మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటు పై అవినీతి ఆరోపణలు, ఫోన్ టాపింగ్ వ్యవహారంలో గత ప్రభుత్వ సుప్రీం ఆదేశాలతోనే టాపింగ్ వ్యవహారానికి పాల్పడ్డామని అరెస్ట్ అయిన పోలీసు అధికారులు పోలీసుల విచారణలో తేల్చి చెప్పడంతో ప్రజల్లో రోజు రోజుకు గత ప్రభుత్వ అప్రతిష్ట సమాజంలో అవాస పాలైంది. బిఆర్ఎస్ అప్రతిష్ట పాలయిందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ నుండి గెలుపొందిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె ఏకంగా పార్లమెంట్ సీటు కేటాయించినప్పటికీ తాను ఈ పార్టీలో ఉండి పోటీ చేయలేనని కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇదే దారిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, సీనియర్ నేత కే కేశవరావు తోపాటు ఆయన కుమార్తె గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇదే అదునుగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, ఎమ్మెల్సీలు, బిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు రాములు, నేతకాని వెంకటేష్, బీబీ పాటిల్, రంజిత్ రెడ్డి లు బిజెపి కాంగ్రెస్ లో చేరిపోయారు. కొందరికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించగా మరికొందరిని భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థులుగా ప్రకటించింది. దీంతో భారత రాష్ట్ర సమితి రాజకీయపరంగా అతలాకుతలమవుతుంది. బయట చూడడానికి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ అసలు విషయానికొస్తే అసలు తమ పార్టీ పరిస్థితి ఏమవుతుందోనని దినదిన గండంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో భారత రాష్ట్ర సమితి సమస్యల్లో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఒక్కటి కూడా రిలీఫ్ ఇచ్చే ఘటన జరగలేదు. నేతలంతా వెళ్లిపోతున్నారు. పార్టీ ఉనికి ప్రశ్నార్థకం అవుతుందన్న ఆందోళన కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో కేసీఆర్ రంగంలోకి దిగారు. జిల్లాల పర్యటనకు వెళ్తున్నారు. అదే సమయంలో బీఆర్ఎస్ ఆఫీస్ తెలంగాణ భవన్ లో భారీగా వాస్తు మార్పులు చేయిస్తున్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోగా ఎంపీ ఎన్నికల్లోనైనా మెరుగైన స్థానాలు దక్కించుకుని పార్టీకి పునర్ వైభవం తీసుకువద్దామని భావించగా పార్టీ నుంచి నేతలు వలసలు గులాబీ పార్టీని మరింత కుంగదీస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో ఒకటి, రెండు స్థానాలైనా గెలిచి చూపించాలన్న సవాళ్లు ఇతర పార్టీల నుంచి వస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో బలంగా ప్రభావం చూపిస్తేనే.. తర్వాత పార్టీని నిలుపుకోగలరు. అందుకే సీట్ల సంఖ్యను పెంచేందుకు గులాబీ బాస్ కేసీఆర్ వాస్తు మార్పులు చేస్తున్నారు. బంజారాహిల్స్ లో ఉన్న పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో రాకపోకల ద్వారాన్ని మార్చే పనులను పార్టీ నేతలు చకచక చేస్తున్నారు. ఇప్పటి వరకు వాయువ్య దిశలో ఉన్న గేటు నుంచి రాకపోకలు సాగుతున్నారు. అలా రాకపోకలు సాగించడం మంచిది కాదని పండితులు సూచించినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఇకపై ఈశాన్యం వైపు నుంచి రాకపోకలు సాగించాలని నిర్ణయించారని. ఈ మేరకు ఇటువైపు వాహనాలు వచ్చి వెళ్లేలా కొత్తగా ర్యాంపును సిద్ధం చేస్తున్నారు. అలాగే వీధి పోటును దృష్టిలో ఉంచుకుని లక్ష్మీనరసింహ స్వామి చిత్రంతో కూడిన ఫ్లెక్సీని సైతం గేటుకు ఏర్పాటు చేశారు.

వాస్తు అనేది నమ్మకమని కానీ పార్టీ పేరును మార్చడం అనేది చాలా ముఖ్యమన్న డిమాండ్ కూడా అంతకంతకూ పెరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం అనంతరం బీఆర్ఎస్ ను మళ్లీ టీఆర్ఎస్ గా పేరు మార్చాలని గులాబీ శ్రేణుల నుంచి డిమాండ్ వినిపిస్తోంది. తెలంగాణ ఉద్యమ పార్టీ అయిన టీఆర్ఎస్‌లో తెలంగాణను తొలగించి భారత రాష్ట్ర సమితిగా మార్చడంతో తెలంగాణ ప్రజలతో ఎమోషనల్ కనెక్షన్ మిస్ అయినట్లుగా క్యాడర్ భావిస్తోంది. దీంతో ఓటర్లు బీఆర్ఎస్ ను తిరస్కరించారని కొందరు తెలంగాణవాదులు విశ్లేషిస్తున్నారు. అ పార్టీ పేరులో తెలంగాణ పేరు తొలగించడం వల్ల ఆ పార్టీ అస్థిత్వానికి ప్రమాదంగా మారిందని బీఆర్ఎస్ నేతల్లో గట్టి నమ్మకం ఏర్పడింది.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధనే లక్ష్యంగా 2001 వ సంవత్సరంలో ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ని 22 సంవత్సరాల తర్వాత 2022 భారత రాష్ట్ర సమితిగా మార్చింది. జాతీయపార్టీగా దేశంలో అగ్గిపెడతానని కేసీఆర్ నమ్మకంతో ప్రకటించేవారు. పార్టీ విస్తరించేందుకు మహారాష్ట్రంలో బిఆర్ ఎస్ తరపున అనే సమావేశాలు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఒడిషా నుంచి మాజీ కేంద్రం గిరిధర్ గామాంగ్ ని, ఆయనకుమారుని పార్టీలో చేర్చుకున్నారు. ఈ ఉత్సాహం తో కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని కూడా నిర్ణయించారు. పార్టీ పేరు మార్చిన తర్వాత చాలా ఎన్నికలు ఇతర రాష్ట్రాల్లో వచ్చినా పోటీ చేయలేదు. చివరికి కర్నాటక ఎన్నికల్లో పోటీ చేయలేదు. తెలంగాణలో ఎన్నికల్లో బిఆర్ ఎస్ ఓడిపోయింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజే చాలా మంది ఒకే అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే .. పేరు మార్పు వల్లే ఓడిపోయామని. మళ్లీ టీఆర్ఎస్ గా మార్చాలని కడియం శ్రీహరి వంటి వారు మూడు నెలల కిందటే డిమాండ్ చేశారు. చివరికి ఆయన కూడా పార్టీ మారిపోయారు. టిఆర్ఎస్ అనేది తెలంగాణ సెంటిమెంట్ తో పుట్టిన పార్టీ. దీనిని బిఆర్ ఎస్ గా మార్చగానే పార్టీ సెంటిటమెంటుకు దూరమయింది. అదే అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. అందువల్ల మళ్లీ తెలంగాణ ప్రజలకు దగ్గిరయ్యేందుకు పార్టీ పేరును తెలంగాణ రాష్ట్ర సమితిగా పునరుద్ధరించాలనేది చాలా మంది హైకమాండ్‌కు చెబుతున్న మాట. ఆ తర్వాత చాలా మంది నేతలది అదే అభిప్రాయం. కేసీఆర్ కుపార్టీ పేరు మార్పు అచ్చి రాలేదని గట్టి నమ్మకం ఉందని క్యాడర్ నమ్ముతోంది. కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లే అవకాశం లేదు. బిఆర్ ఎస్ ను కాపాడుకోవడమే కష్టమన్నట్లుగా మారింది. అందుకే పేరు మార్పు కోసం న్యాయనిపుణులతో కేసీఆర్ సంప్రదింపులు జరుపుతున్నట్లుగా చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత పరిస్థితిని బట్టి.. వెంటనే పేరు మార్చి.. ఎన్నికల సంఘానికి తీర్మానం పంపే అవకాశం ఉంది. పేరు తప్ప టీఆర్ఎస్ లో ఏమీ మారలేదు. ఇప్పుడు ఆ పేరు మార్పు కూడా. ఉపసంహరించుకోవాలనుకుంటున్నారు. అయితే చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుంటే ప్రయోజనం ఉంటుందా ? ఉండదా ? అన్నది ఆ తర్వాత పరిణామాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. కానీ ఓ ప్రయత్నం అయితే చేసినట్లవుతుంది. ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిన ఏ రాజకీయ పార్టీ కైనా వాస్తులు, సెంటిమెంట్ లు పనికిరావని

ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిన తర్వాత అధికారం రావడం కలగానే మిగులుతుందని మేధావి వర్గాల అభిప్రాయం. అయితే భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్ర సమితిగా మారితేనో వాస్తు మార్పిడి మూలంగానో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఊహించిన ఫలితాలు వస్తాయా అని తెలియాలంటే పార్లమెంట్ ఎన్నికలు అయ్యేంతవరకు వేచి చూడాల్సిందే.

# నేర - ధన రాజకీయాలను నిలువరించాలి

- జె.జె.సి.పి. బాబూరావు
94933 19690

■ నేర చరితుల చేతుల్లో బంధీగా కునారిల్లుతున్న ప్రజాస్వామ్యం ■ ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రజాస్వామ్యానికి వ్యతిరేక అర్థాలు ■ నేటి పార్లమెంటులో ఏకంగా 225 మంది సభ్యులపై క్రిమినల్ కేసులు ■ 44 శాతం మంది సభ్యులపై క్రిమినల్ కేసులు ప్రజాస్వామ్యానికి మచ్చే ■ అత్యాచార నిందితులు సైతం మన పార్లమెంట్ సభ్యులు కావటం సిగ్గుచేటు

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు ప్రజాస్వామ్యం నేర చరితుల మరియు ధన రాజకీయుల చేతుల్లో బంధీగా కునారిల్లుతూ 'ప్రమాద ప్రజాస్వామ్య సంకేతాల'తో కొట్టుమిట్టాడుతుంది. నేడు దేశంలో భూతద్దం పెట్టి వెతికినా స్వచ్ఛమైన రాజకీయాలు మచ్చుకైనా కనుచూపుమేరలో కూడా కనిపించని పరిస్థితులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ రకంగా నేడు దేశంలో నీతివంతమైన రాజకీయాలకు ఏమాత్రం చోటు లేకుండా పోవడం నిజంగా విచారకరం. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారు అని అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ చాలా స్పష్టంగా నిర్వచించారు. కాని నేటి ప్రజాస్వామ్య భారతం అంతా మాఫియా మరియు మనీ విషపు కోరల్లో బంధీగా మారి అప్రజాస్వామికంగా రూపుదాల్చుకోవడం విచారకరం. నేడు దేశంలో ప్రజాస్వామిక రాజకీయాలు కనుమరుగుతూ క్రమంగా నేర రాజకీయాలు మరియు ధన రాజకీయాలుగా చలామణి కావడం తద్వారా ప్రజాస్వామ్య మనుగడకు అంతులేని నష్టాన్ని కలిగిస్తూనే ఉన్నాయి.

ఎన్నికలు – ప్రజాస్వామిక సంస్కరణలలో భాగంగా కృషిచేస్తున్న అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) అనే సంస్థ ఇటీవల జరిపిన అధ్యయనం ప్రకారం ప్రస్తుత లోక్ సభ లోని పార్లమెంట్ సభ్యులు ఎన్నికల సమయాలలో సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా 514 మంది సిట్టింగ్ పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులలో ఏకంగా 225 మంది పార్లమెంట్ సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు అయినట్లుగా వెల్లడి కావడం నేర రాజకీయాల పరాకాష్టను చాలా స్పష్టంగా ఎత్తి చూపుతుంది. ఈ విధంగా ప్రస్తుత పార్లమెంటు ( లోక్ సభ) లో 44 శాతం మంది సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు అయినను వారు ప్రజాప్రతినిధులుగా కొనసాగడం 'ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ'గా మిగిలిపోతుంది అని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఈ రకంగా 'పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులలో ఏకంగా 44 శాతం మంది నేర చరిత్రని కలిగి ఉండడం విస్మయానికి గురిచేయడమే కాకుండా అంతిమంగా ప్రజాస్వామ్య పరాభావాన్ని చాలా స్పష్టంగా ఎత్తి చూపింది' అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

ప్రస్తుత లోక్ సభ సభ్యులలో హత్య, హత్యాయత్నం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, కిడ్నాప్ మరియు మహిళలపై నేరాలకు పాల్పడటం లాంటి తదితర తీవ్రమైన క్రిమినల్ కేసులు ఏకంగా 29 శాతం మంది పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులపై నమోదు కావడాన్ని ప్రజాస్వామ్య పరాభావానికి పరాకాష్టగా పేర్కొనవచ్చు. అలాగే తీవ్రమైన నేరాభియోగాలు కలిగి ఉన్న పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులలో మొత్తం 9 మందిపై హత్యా కేసులు నమోదు కాగా వారిలో ఐదుగురు బి.జె.పి పార్టీకి చెందిన పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులు ఉండడం గమనార్హం. 28 మంది పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులపై తీవ్రమైన హత్యాయత్నం కేసులు నమోదు



కాగా వారిలో 21 మంది పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులు బి.జె.పి.కి చెందినవారే కావడం గమనార్హం. నేరచరిత ఎక్కువగా ఉన్న పార్లమెంట్ సభ్యులలో ఎక్కువ మంది భారతీయ జనతా పార్టీకి చెందిన వారు అగ్రభాగాన ఉండడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. అనునిత్యం ప్రజాస్వామ్య ప్రవచనాలు వల్లించే భారతీయ జనతా పార్టీ చెందిన ప్రజాప్రతినిధులు తీవ్రమైన నేరాల్లో నిందితులుగా ఉండడం అప్రజాస్వామిక రాజకీయాలకు నిదర్శనంగా నిలుస్తుంది అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులలో 16 మంది పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులు ఇరుక్కుని ఉండగా ముగ్గురు పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులపై రేప్ కేసులు ఉండడం గమనార్హం. మహిళలపై నేరాలకు పాల్పడి అత్యాచార నిందితులుగా పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులు సైతం ఉండడం చాలా సిగ్గుచేటైన విషయం. ఆయా రాష్ట్రాల్లో సగానికిపైగా పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులపై కేసులున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులపై ఎక్కువగా క్రిమినల్ కేసులు నమోదై ఉన్నట్లు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) తన నివేదికలో పేర్కొనడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. మొత్తంగా ఈ నివేదిక అనేక నేరమయ నీచ రాజకీయాలను బహిర్గతపరిచింది. నేడు దేశ రాజకీయాలలో ప్రజాప్రతినిధుల నేరాలు రోజురోజుకు పెరుగుతుండడం కడు విచారకరం. అందువల్ల ప్రజాస్వామ్యంలో నేరమయ రాజకీయాలకు ఏమాత్రం స్థానం కల్పించరాదు. నేరాలను నిలువరించే దిశలో ప్రభుత్వాలు తగిన విధంగా వ్యవహరించడం లేదు విమర్శలు ఈ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) నివేదిక ప్రకారం పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులలో 5 శాతం మంది కోటీశ్వరులు ఉండగా వారి ఒక్కొక్కరి సంపద వంద కోట్లకు మించి ఉంది అనేది కాదనలేని వాస్తవం కాగా ఈ కోటీశ్వరులలో ఎక్కువ మంది భారతీయ జనతా పార్టీ ( బి.జె.పి ) మరియు కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారు ఉండడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఇక 73 శాతం మంది పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులు గ్రాడ్యుయేషన్ వరకు పూర్తి చేసినట్లు ఎ.డి.ఆర్ తన నివేదికలో ప్రస్తావించింది. ఈ రకంగా లోక్ సభలో అత్యధిక శాతం గ్రాడ్యుయేట్స్ ఉండడం శుభపరిణామం. అలాగే మొత్తం పార్లమెంట్ ( లోక్ సభ ) సభ్యులలో మహిళలు కేవలం 15 శాతం మాత్రమే ఉండడం తద్వారా ఆయా రాజకీయ పార్టీలు మహిళలకు సీట్లు కేటాయించడంలో డొల్లతనాన్ని చాలా స్పష్టంగా ఎత్తి చూపింది అని చెప్పవచ్చు. అందువల్ల ఇకనైనను ఆయా రాజకీయ పార్టీలు మహిళలకు వారి కోటా మేరకు ఎన్నికల్లో సీట్లు కేటాయించాల్సి అవసరం తప్పకుండా ఉంది.

నేడు భారతదేశ రాజకీయాలు ఓట్లు, నోట్లు, సీట్లు అనే విధంగా మారడం అసలు సిసలైన ప్రజాస్వామ్యాన్ని పాతాళంలోకి తొక్కి వేశాయి. చెమట చుక్కలు చిందించకుండా ప్రజల సొమ్ముని దోచుకుని రాత్రికిరాత్రే కోటీశ్వరులుగా ఎదిగే అవకాశాలు భారతదేశ రాజకీయాలు కల్పించడం కడు విచారకరం. ఈ నివేదికను చాలా సునిశితంగా పరిశీలిస్తే ఆయా పార్టీలు అన్ని కూడా నేర మరియు ధన రాజకీయాలలో పాలుపంచుకుంటూ ప్రజాస్వామ్య పునాదులను సైతం పెకిలిస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నాయి అని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఈరోజుల్లో కనీసం గ్రామ పంచాయితీ సర్పంచ్ గాను గెలవడానికి కూడా కోటి రూపాయల దాకా కూడా ఖర్చు చేస్తున్న హెచ్చు ఘటనలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. తీరా ఎన్నికల్లో గెలిచాకా 'దోచుకోవడం మరియు దాచుకోవడం' తప్పితే వారు ప్రజలకు ఒరగబెట్టేది ఏమి ఉండదు. డబ్బులు ఉన్నవారే నేడు రాజకీయాలలో రాణిస్తున్నారు తప్ప సామాన్యులకు రాజకీయాలలో రాణించే అవకాశాలు కనుచూపుమేరలో కూడా కనబడడం లేదు. ఎన్నికలను సజావుగా అవినీతి మరియు అన్యాయాలకు తావు ఎన్నికలను నిర్వహించడంలో ఎన్నికల కమీషన్లు సైతం విఫలం కావడం కూడా నేర మరియు ధన రాజకీయాలు మరింతగా పెట్రేగిపోవడానికి దోహదం చేస్తుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అందువల్ల ఎన్నికల కమీషన్ నిద్రావస్థ నుండి మేల్కొని నేర మరియు ధన రాజకీయాలను పూర్తిగా నిలువరించే దిశగా ప్రక్షాళన గావించే విధంగా తగిన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

# ఆందోళన కలిగిస్తున్న నీటి కొరత

నీతి ఆయోగ్ తాజా నివేదిక ప్రకారం దేశం లో అరవై కోట్ల మంది ప్రజలు తీవ్ర నీటి కొరతతో బాధపడుతున్నారన్న గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వీరిలో ఏటా రెండు లక్షల మంది సురక్షిత త్రాగు నీరు లభించక తత్సంబంధిత వ్యాధులకు గురై మరణిస్తున్నారు. అసురక్షిత నీటి వినియోగం వలన కిడ్నీ వ్యాధులకు గురయ్యే వారి సంఖ్య ఏటా పన్నెండు శాతం పెరుగుతోంది.గత అయిదేళ్ళలో తలసరి మంచి నీరు సరఫరా ఇరవై శాతం తగ్గిపోయింది కాగా సగటున భూగర్భ జలాల మట్టం అరవై సెంటీ మీటర్ల మేరకు పడిపోయింది. అత్యధికంగా తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు,పంజాబ్, కేరళ, కర్నాటకలలో భూగర్భ జల మట్టాలు గణనీయం గా తగ్గిపోయి ప్రమాదకర స్థాయికి చేరాయి. ఈ జలాలలో వున్న విషతుల్యమైన రసాయనాలు, లవణాల కారణం గా ప్రాణాంతక వ్యాధులు ప్రబలడం తో పాటు లిటరుకు శుద్ధి వ్యయం బాగా పెరుగుతుంది.పట్టణాలు విస్తరించడం, పారిశ్రామీకరణ, ఆధునిక జీవన విధానం వలన నీటి వినియోగం ఈ కాలం లో 28 శాతం పెరగగా అందుకు కోసం భూగర్భ జలాలను అవసరానికి మించి తోడేస్తున్నారు. 2015 నాటికి ప్రధాన నగారాలు, మధ్యస్థ నగరాలలో 10 కోట్ల మంది భూగర్భ జలాలు లభించక ఇబ్బంది పడతారని, అసురక్షిత మంచినీటి వినియోగం వలన ప్రాణాంతక వ్యాధుల బారిన పడే వారి సంఖ్య 35 శాతం పెరుగుతుందన్న సదరు నివేదిక ప్రభుత్వాలను తక్షణం ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో కర్తవ్యోన్ముఖులను చేయాలి. భూ ఉపరితల జలాన్ని, భూగర్భ జలం తో అనుసంధానం చేయడం, భూగర్భ జలాలను రీ చార్జి చేసేందుకు ఇంకుడు గుంతలు, చెక్ డ్యాం ల నిర్మాణం, చెరువులు, కాలువల పూడికతీత ద్వారా వాటి నిల్వ సామర్థ్యం పెంచడం, మురికి నీటి శుద్ధి ప్రక్రియ, అటవీ ప్రాంతాల పెంపు, వాల్టా చట్టం కఠినం గా అమలు నీటి పొదుపు,జల వనరుల సంరక్షణ పై విస్తృత అవగాహనా తో పాటు నీటిని దుర్వినియోగం చేసేవారిపై జరిమానా వంటి కఠిన పద్ధతులను పాటించేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల సహకారం, సమన్వయంతో చర్యలు తీసుకోవాలి.

సి.హెచ్.సాయిప్రతాప్ – : 98808 51898

# ఎన్నికల కోడ్,నిబంధనల పట్ల అప్రమత్తం

ఎన్నికల కోడ్ అమలులో వున్న ఈ నలభై రోజులు ప్రజలు అంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఏ ఒక్క ప్రజానీకం అయిన వ్యవహరిస్తే మాత్రం వారి డ్యూటీకి, అధికారాలకు అనుగుణంగా ఒక వైపు పోలీస్ డిపార్ట్మెంట్ వారి నుంచి మరోవైపు ఎన్నికల కమిషన్ నుంచి లేనిపోని తలనొప్పులు తప్పవు. ఎందుకయినా మంచిది ఈ ఎన్నికల కోడ్ అమలులో వున్నన్ని రోజులు ప్రజలు వీలయినంతవరకు ప్రయాణాల్లో తమ అవసరం నిమిత్తమై అధిక డబ్బులను తీసుకెళ్ళడాన్ని వాయిదా వేసుకుంటే మంచిది. అత్యవసరం అయితే కార్డుల ద్వారానో లేదా మరే ఇతరాత్ర రక్షణాత్మక మార్గాలలో డబ్బును పంపించే ఏర్పాట్లు చేసుకోవాలి. అలాకాకుండా ప్రజలు గుడ్డిగా, అవివేకంతో, మూర్ఖత్వం తో వ్యవహరించి ఏమవుతుందిలే, మనల్ని ఎవరు పట్టుకుంటారులే అనే నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరిస్తే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఒక వేళ తగిన పత్రాలు, ఆధారాలు లేకుండా మీ అవసరాలకు అధిక మొత్తంలో డబ్బులు తీసుకెళ్తూ పోలీసు డిపార్ట్మెంట్ వారికి పట్టుబడితే మాత్రం వారు లేనిపోని ఇబ్బందుల్లో చిక్కుకుపోవడమే కాదు, పైగా ఇన్కమ్ టాక్స్ అధికారుల బారినపడి వీరు కష్టాలను కొని తెచ్చుకోవడంతో పాటు నరక యాతన చవిచూడటం తథ్యం. కాబట్టి ప్రజలు కాస్తంత ముందు వెనుక ఆలోచించుకొని, ఒళ్ళు దగ్గర పెట్టుకొని మరీ ఎలక్షన్ నియామవళికి అనుగుణంగా నడుచుకుంటే ఏ మాత్రం ఇబ్బందులు వారికి తలఎత్తవు. అలా కాకుండా ఎలక్షన్ కోడ్ ను తక్కువ అంచనా వేసి,ఎలక్షన్ కమిషన్ నియమావళిని బుట్ట దాఖలు చేసి ఏ ఒక్క ప్రజానీకం అయిన నిర్లక్ష్యంగా, దూకుడుగా వ్యవహరిస్తే మాత్రం వారి మెడ చుట్టూ వారు ఉచ్చు బిగించుకొని మరీ గిల గిల లాడటం తథ్యం. అంతేకాదు ఒక్క దబ్బు వ్యవహారాల్లోనే కాదు, అయా పార్టీలకు సంబందించిన వ్యవహారాల్లో కూడా అనవసరంగా తలదూర్చి గ్రూప్ రాజకీయాలు నడపడం, మీడియా లో ఏదేని పార్టీ మీద అసభ్య వ్యాఖ్యలు చేయడం వంటి చట్టవిరుద్ధమైన పనులు చేస్తే మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోయి మిమ్మల్ని కట కటాల వెనక్కు తోసేయడం తథ్యం. అదే మాదిరి ప్రజలలో ఎవరైనా రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ స్నేహితులతో బాత్కానీలు కొట్టడం, వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయడం, మద్యం సేవించి విచ్చలవిడిగా వ్యవహరించడం, దౌర్జన్యాలు చేయడం వంటి చేష్టలకు ఒడిగడితే మాత్రం పోలీసు డిపార్ట్మెంట్ వారి చేతిలో చిక్కి అష్టకష్టాల బారిన పడటం, శృతిమించితే వారి చేతిలో లాఠీ దెబ్బలు సైతం రుచి చూసే ఏదిఏమైనా ఈ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంతవరకు పోలీస్ డిపార్ట్మెంట్ వారికి, ఎలక్షన్ కమిషన్ వారికి పూర్తి స్థాయి అదనపు అధికారాలు సైతం వుంటాయి అనేది ఎవ్వరూ కాదనలేని అక్షర సత్యం.ఒక విధంగా చెప్పాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో వారే బాస్ లు, వారే రథ సారథులు, పరిపాలన దక్షకులు కూడా,అందుకే వారిరువురు చెప్పినట్లుగా లా అండ్ ఆర్డర్ కు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోక తప్పదు, నడుచుకొని తీరాలి కూడా. ఏమైనా ఎన్నికలు జరిగే వరకు ఆ తర్వాత ఫలితాలు వచ్చే వరకు కూడా ప్రతి ఒక్క ప్రజానీకం కూడా తమ హద్దుల్లో ఉండాలి, ఏ మాత్రం హద్దులు దాటిన, తోక ఆడించిన, ఎలక్షన్ నియమావళికి విరుద్ధంగా నడుచుకొన్న అందుకు చట్టరీత్యా వారికి తగిన కఠిన చర్యలు తప్పవు కాక తప్పవు. ఒక విధంగా చెప్పాలంటే ఎలక్షన్ కోడ్ అమలులో వున్న ఈ అత్యవసర కాలంలో, క్లిష్ట సమయాలలో ప్రజలు ఎవరైనా పొరపాటున చట్టం తో పరాచకాలు, చెలగాటం ఆడాలని చూస్తే మాత్రం అందుకు వారు తప్పక భారీ చెల్లించుకోక తప్పదు. తస్మాత్ జాగ్రత్త!

– బుగ్గన మధుసూదనరెడ్డి 9000369660

# బిజినెస్



## అలెక్సా అంటే ఓ సహచరుడే

మేము ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపు కుంటున్నందున, నేటి చైతన్యవంతమైన జీవన విధానంలో, ముఖ్యంగా వృద్ధులు, వైకల్యాలున్న వ్యక్తుల కోసం ఆరోగ్యకర మైన జీవనశైలిని పెంపొందించడంలో సాంకేతికత పాత్రను గుర్తించడం చాలా అవసరం. రిమైండర్లను సెట్ చేయడం నుండి మందుల షెడ్యూల్లో అగ్రగామిగా ఉండటం, మైండ్ఫుల్నెస్ సాధన, ఆహార సిఫార్సుల నుండి జీవనశైలి మార్పుల వరకు, అలెక్సా వంటి వాయిస్ ఏఐలు విభిన్న ఆరోగ్య అవసరాలకు అను



గుణంగా సహాయాన్ని అందిస్తాయి, వ్యక్తులు వారి ఆరోగ్యాన్ని నియంత్రించడానికి, సమాచారం తీసుకునేలా చేయగలవు. అలెక్సా ఇంటిగ్రేటెడ్ ఎకో స్మార్ట్ స్పీకర్లతో, వినియోగదారులు తమ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడంలో సహాయపడే విస్తృత శ్రేణి సాధనాలు మరియు వనరులకు ప్రాప్యతను అందించే సహచరుడిని కలిగి ఉంటారు. అలెక్సా రోజువారీ పనుల నిర్వహణను సులభతరం చేస్తుంది, సున్నితమైన ఉదయాలను ప్రోత్సహిస్తుంది, ఉత్పాదకతను పెంచుతుంది మరియు మొత్తం శ్రేయస్సును అందిస్తుంది. అలెక్సా, ఉదయం 8:30 గంటలకు గీజర్ని ఆన్ చేయండి వంటి సాధారణ వాయిస్ ఆదేశాలతో స్మార్ట్ గృహోపకరణాలను నియంత్రించండి. అలెక్సా, ప్రతిరోజూ రాత్రి 9:00 గంటలకు నా మందులను తీసుకోవాలని నాకు గుర్తు చేయండి లేదా అలెక్సా, ఈ శుక్రవారం నా డాక్టర్ అపాయింట్మెంట్ కోసం నాకు రిమైండర్లు పంపండి వంటి ఆదేశాలు వినియోగదారులు తమ నిత్యకృత్యాలను కొనసాగించడంలో సహాయపడతాయి. అదనంగా, వినియోగదారులు అమెజాన్లో ఉత్పత్తులు, కిరాణా సామాగ్రిని చూడవచ్చు.



## హెచ్ఎంఐఎఫ్ స్పర్ష్ సంజీవతో 1.5 మిలియన్ల ప్రజలకు ఆరోగ్య సంరక్షణ

గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సిఎస్ఆర్ విభాగం, 'స్పర్ష్ సంజీవని' చొరవ ద్వారా సామాజిక సంక్షేమం, మానవతా విలువల పట్ల తన అంకితభావాన్ని పునరుద్ఘాటించింది. 2021లో ప్రారంభించబడిన ఈ ప్రయత్నం భారతదేశంలోని ఏడు రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాల్లోని 1.5 మిలియన్లకు పైగా ప్రజలకు సరసమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చింది. హ్యుందాయ్ 'ప్రోగ్రెస్ ఫర్ హ్యూమానిటీ' అనే ప్రపంచ దృక్పథంతో సమలేఖనం చేయబడిన ఈ చొరవ, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిశా సహా భారతదేశంలోని 7 రాష్ట్రాలలో 35 టెలిమెడిసిన్ క్లినిక్లు, మొబైల్ మెడికల్ యూనిట్తో ప్రత్యేకమైన ఆరోగ్య సంరక్షణకు సులభమైన, సరసమైన, ఆధారపడదగిన ప్రాప్యతను అందిస్తుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ కార్పొరేట్ వ్యవహారాల ఏవిపి వర్టికల్ హెడ్ పునీత్ ఆనంద్ మాట్లాడుతూ, సమాజ సంక్షేమం, ఆరోగ్య సంరక్షణ సౌలభ్యం పట్ల మా నిబద్ధతకు స్పర్ష్ సంజీవని నిదర్శనం. ఈ చొరవ ద్వారా, గ్రామీణ భారతదేశంలోని అణగారిన వర్గాలకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను సులభంగా యాక్సెస్ చేయడాన్ని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ సేవలను విస్తరించడం ద్వారా, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలను కోల్పోయిన వ్యక్తుల జీవితాల్లో అర్థవంతమైన మార్పును తీసుకురావడానికి మేము ప్రయత్నిస్తున్నామన్నారు.

## ఈవీ రుణాల కోసం.. గ్రీవ్స్ ఫైనాన్స్ నుంచి ఈవిఫిన్

హైదరాబాద్: నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్బీఎఫ్సీ) గ్రీవ్స్ ఫైనాన్స్ లిమిటెడ్ హైదరాబాద్లో ఈవిఫిన్ పేరుతో అద్భుతమైన ఫైనాన్షియల్ ప్లాట్ఫామ్ను ప్రారంభించింది. ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఇతర సుస్థిర పరిష్కారాలకు అంకితమైన భారతదేశపు మొట్టమొదటి కన్స్యూమర్ ఫైనాన్స్ లెండింగ్ ప్లాట్ఫామ్ ఇది. అధునాతన డిజిటల్ సూట్, సృజనాత్మక ఆస్తుల నిర్వహణ పరిష్కారాల మద్దతు దీనికి ఉన్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలకు క్రమంగా పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో.. ఈ మార్పును మరింత వేగవంతం చేయడానికి, వినియోగదారులకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, దాని జీవితకాలం గురించి పూర్తిస్థాయి సమాచారం అందించడం చాలా ముఖ్యం. ఈ విషయంలో ఈవిఫిన్ అపూర్వమైన వినూత్న అనుభవాలను అందిస్తుంది. ఈ సూట్ వల్ల ఈవీ మీ చేతిలో ఉన్నన్నాళ్లూ మెరుగైన ప్రయాణం అందేలా నిర్ధారిస్తుంది. వినియోగదారులకు అందుబాటు, తక్కువ ఖర్చుతో కూడిన ఫైనాన్సింగ్ ఆప్షన్స్ అందిస్తుంది. ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు మార్పును వేగవంతం చేయడానికి, ఈ సరికొత్త ఆర్థిక చొరవను స్వీకరించిన నగరాల జాబితాలో హైదరాబాద్ చేరింది. ఈ ఏడాది ప్రారంభంలో భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారుల్లో ఒకటైన ఏథర్ ఎనర్జీతో ఈవిఫిన్తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. గ్రీవ్స్ నుంచి ఆంపియర్, హీరో మోటార్ కార్పొరేషన్ నుంచి విడా, ఓలా ఎలక్ట్రిక్, ఇంకా మీ నగరంలోని టీవీఎస్ ఐక్యూబ్ లాంటి అన్ని ప్రముఖ ఈవీ టూ వీలర్ ఓఈఎం డీలర్షిప్‌లలో కూడా ఈవిఫిన్ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

## ఉగాదికి డి బీర్స్ ఫరెవర్ మార్క్ సెట్టింగ్ కలెక్షన్



హైదరాబాద్: ఉగాదికి డీ బీర్స్ ఫరెవర్‌మార్క్ తన శాశ్వత ఆకర్షణకు, నిపుణుల కళానైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన ఫరెవర్ మార్క్ సెట్టింగ్ కలెక్షన్ను తఅందిస్తోంది. సొగసు యొక్క సారాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ సేకరణ, మీ పండుగ వేడుకను పెంచుతుందని వాగ్దానం చేస్తుంది. ఆశ, శ్రేయస్సు, ఆనందానికి చిహ్నంగా ఉగాది కొత్త సంవత్సరం ప్రారంభాన్ని సూచిస్తుంది. కుటుంబాలు ఒక్కతాటిపైకి వచ్చి మధుర స్మృతులను సృష్టించుకుని, కొత్త ప్రయాణాలు ప్రారంభించే సమయం ఇది. ఈ శుభ సందర్భం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకున్న డి బీర్స్ ఫరెవర్ మార్క్ ఉగాది యొక్క కాలాతీత సంప్రదాయాలు, సాంస్కృతిక గొప్పతనానికి నివాళిగా ది ఎక్స్క్లూజివ్ ఫరెవర్ మార్క్ సెట్టింగ్ సేకరణను అందిస్తుంది. ఈ సేకరణ గురించి డి బీర్స్ ఫరెవర్ మార్క్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ ప్రతిహరి మాట్లాడుతూ, దక్షిణ భారతదేశం శక్తివంతమైన మరియు సాంస్కృతికంగా వైవిధ్యమైన పండుగలకు ప్రసిద్ధి చెందింది.

ఇక్కడ ఆభరణాలు పండుగ స్ఫూర్తిని పెంచడంలో సమగ్ర పాత్ర పోషిస్తాయి. ఈ సేకరణ ఫారెవర్ మార్క్ వజ్రాల వారసత్వం, సొగసు మరియు శాశ్వత సౌందర్యం యొక్క వేడుక. ఫరెవర్ మార్క్ సెట్టింగ్ కలెక్షన్, వాటి కాలాతీత ఆకర్షణ, శ్రేయస్సు యొక్క చిహ్నాలతో ఉగాది యొక్క సారాంశంతో పూర్తిగా ప్రతిధ్వనిస్తుంది.ఇది రాబోయే సంపన్న సంవత్సరం యొక్క ప్రారంభాన్ని సూచిస్తుంది అన్నారు.

## క్రోమాలో ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్




హైదరాబాద్: ఇన్వర్టర్ ఏసీలు, ఓఎల్ఈడి 4 కె టీవీలు, ఫ్రాస్ట్-ఫ్రీ రిఫ్రిజిరేటర్లపై సాటిలేని డీల్లతో ఉగాది కోసం క్రోమా తమ ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ క్యాంపెయిన్ ప్రారంభించింది. దీనిలో భాగంగా ఏప్రిల్ 9 వరకు ప్రత్యేక ఆఫర్లను అందించనుంది. ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్, అప్‌గ్రేడ్ ఎంపికలు, క్యాష్‌బ్యాక్ ఆఫర్లు, 24 నెలల వరకు సౌకర్యవంతమైన ఈఎంఐ ప్లాన్లతో అస్సలు వదులుకోలేనట్టి డీల్లు, చెల్లింపు సౌలభ్యంతో సరికొత్త గాడ్జెట్లతో కస్టమర్లు తమ ఇళ్లను అప్‌గ్రేడ్ చేసుకోవడానికి ఇది సరైన అవకాశం. ఈ ఉగాది రోజున సూపర్ సేవింగ్‌తో మీ గాడ్జెట్లను అప్‌గ్రేడ్ చేయడానికి మీ సమీప క్రోమా స్టోర్, క్ఓమా.కామ్ టాటా న్యూ ని సందర్శించండి.

1.5-టన్ ఇన్వర్టర్ ఏసీతో ఈ వేసవిలో వేడిని అధిగమించండి, అద్భుతమైన ఆఫర్ ధరతో ఇప్పుడు కేవలం రూ. 31,990 నుండి అందుబాటులో ఉంది, విద్యుత్‌ను ఆదా చేస్తూ మీ ఇంటి లోపలి అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. అదనపు సౌలభ్యం కోసం, క్రోమా నెలకు కేవలం రూ. 1,500తో ప్రారంభమయ్యే స్థిర నెలవారీ ఈఎంఐలను అందిస్తుంది.

## కడపలో నటి శ్రీలీల ప్రారంభించిన కల్యాణ్ జ్యుయలర్స్



దేశంలో అత్యంత విశ్వసనీయమైన, దిగ్గజ జ్యుయలరీ సంస్థల్లో ఒకటైన కల్యాణ్ జ్యుయలర్స్, ఆంధ్రప్రదేశ్లోని కడపలో కొత్తగా తీర్చిదిద్దిన షోరూమ్ను నేడు ప్రారంభించింది. ప్రముఖ నటి శ్రీలీల ఈ షోరూమ్‌ను ప్రారంభించారు. కల్యాణ్ జ్యుయలర్స్‌కు చెందిన విస్తృత శ్రేణి డిజైన్లు ఇందులో అందుబాటులో ఉంటాయి. కొనుగోలు దారులకు అత్యుత్తమమైన, ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభూతిని అందించేలా సకల సదుపాయాలతో ఈ షోరూమ్ తీర్చిదిద్దబడింది. కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కల్యాణ్ జ్యుయలర్స్ కొత్త షోరూమ్ భారీ ప్రారంభోత్సవానికి హాజరు కావడం నాకెంతో సంతోషం కలిగిస్తోంది. విశ్వసనీయత, నిజాయితీ, కస్టమర్ల పట్ల నిబద్ధత కలిగిన బ్రాండ్కు ప్రాతినిధ్యం వహించ గలగడం ఎంతో గర్వకారణం. ఆకర్షణీయమైన ఆభరణాల కలెక్షన్తో ఇక్కడి ఆభరణాల ప్రేమికులను కల్యాణ్ జ్యుయలర్స్ నిస్సందేహంగా ఆకట్టుకో గలదు అని నటి శ్రీలీల తెలిపారు. కొత్త షోరూమ్ ఆవిష్కరణపై కల్యాణ్ జ్యుయలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ రమేష్ కల్యాణరామన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో సరికొత్తగా తీర్చిదిద్దిన కల్యాణ్ జ్యుయలర్స్ షోరూమ్‌ను ప్రారంభించడం ద్వారా మా కస్టమర్ల అవసరాలకు తగ్గట్లుగా ఆభరణాలను అందించే సమగ్ర వ్యవస్థను అందుబాటులోకి తేవడం, వారికి అత్యుత్తమ షాపింగ్ అనుభూతిని కలిగించడమనేది మా లక్ష్యం. విశ్వసనీయత, పారదర్శకత అనే మూలసూత్రాలకు కట్టుబడి ఉంటూనే కస్టమర్లకు ప్రపంచ స్థాయి అనుభూతిని అందించేందుకు ఎప్పటికప్పుడు మమ్మల్ని మేము సరికొత్తగా తీర్చిదిద్దుకుంటూనే ఉంటున్నాము. నాణ్యత, సేవపై ప్రధానంగా దృష్టి పెట్టి విస్తృతమైన, విశిష్టమైన ఆభరణాల డిజైన్లను అందించడం కొనసాగిస్తాము అని తెలిపారు.

## బాదంపప్పుల చక్కదనంతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకోండి




ఆరోగ్యమే మహాభాగ్యం అనే సామెత మన శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది, ఎందుకంటే ఇది మన మొత్తం ఆరోగ్యం, జీవన నాణ్యతను నేరుగా ప్రభావితం చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను ఏప్రిల్ 7న నా ఆరోగ్యం, నా హక్కు అనే థీమ్‌తో ఈ సంవత్సరం జరుపుకుంటున్నారు. మన ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం మన బాధ్యత మరియు ప్రాథమిక హక్కు అనే ఆలోచనను ఇది నొక్కి చెబుతుంది. మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సమతుల్య ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. మన ఆహారంలో పోషకమైన బాదంపప్పులను చేర్చుకోవడం వల్ల బ్లడ్ షుగర్ నియంత్రణ, గుండె ఆరోగ్యం, చర్మ ఆరోగ్యం, బరువు నిర్వహణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించవచ్చు. బాదంపప్పులలో విటమిన్ ఈ, మెగ్నీషియం, ప్రొటీన్, రిబోఫ్లావిన్, జింక్‌తో సహా 15 ముఖ్యమైన పోషకాలు ఉంటాయి.

బాదంపప్పులో ఉండే మెగ్నీషియం, ప్రోటీన్, విటమిన్లు బి2 , ఈ స్థిరమైన శక్తి స్థాయిలకు దోహదం చేస్తాయి, అయితే రాగి, జింక్, ఫోలేట్, ఐరన్ రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, శక్తి, పోషణ యొక్క ఈ పవర్‌హౌస్‌లు, సంతృప్తికరమైన లక్షణాల కారణంగా బరువు నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలపై కార్బోహైడ్రేట్ ఆహారాల ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ మాట్లాడుతూ వేగవంతమైన వినోద ప్రపంచంలో చురుకుగా, ఉత్సాహంగా ఉండటం అవసరం. రెగ్యులర్ వ్యాయామం, సమతుల్య ఆహారం చాలా ముఖ్యమైనవి. బాదంపప్పును నా దినచర్యలో చేర్చడం వల్ల అవసరమైన పోషకాహారం, దీర్ఘకాల శక్తిని అందిస్తుంది. కొన్ని బాదంపప్పులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేళ శుభ్రమైన ఆహారం తీసుకోవడం, బాదం వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను చేర్చుకోవడం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం ద్వారా మన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇద్దాం.. అని అన్నారు.

## మణిపాల్ అకాడమీ ఆఫ్ బిఎఫ్ఎస్ఐతో కోటక్ మహీంద్రా బ్యాంక్ ఒప్పందం

బ్యాంకింగ్ పరిశ్రమ వృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి నైపుణ్యం, పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ప్రతిభను పెంపొందించడానికి కోటక్ నెక్స్ట్ జెన్ బ్యాంకర్స్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించేందుకు మణిపాల్ అకాడమీ ఆఫ్ బిఎఫ్ఎస్ఐతో కోటక్ మహీంద్రా బ్యాంక్ అనుబంధం ఏర్పరచుకుంది. 12-నెలల పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ అనేది ఆసక్తి గలవారికి కస్టమర్ ఎక్స్‌పీరియన్స్‌లో శిక్షణ అందిస్తుంది, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్‌లో బ్రాంచ్ రిలేషన్షిప్ మేనేజర్ (డిప్యూటీ మేనేజర్)గా హామీ ఇవ్వబడిన ఉద్యోగాన్ని అందిస్తుంది. మారుతున్న బ్యాంకింగ్, ఫైనాన్షియల్ ల్యాండ్‌స్కేప్ అనేది అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అవసరాలు, ప్రాధాన్యతలను కొనసాగించడానికి ప్రతిభకు ఎక్కువ డిమాండ్ను సృష్టించింది. కోటక్ నెక్స్ట్ జెన్ బ్యాంకర్స్ ప్రోగ్రామ్ బ్యాంకింగ్ పరిశ్రమ అవసరాలను పరిష్కరిస్తుంది. సంతోషకరమైన కస్టమర్-కేంద్రిత సేవలను అందించడంలో బ్యాంక్‌కు మద్దతు ఇస్తుంది. బ్యాంకుకు చెందిన బ్యాంకింగ్ నిపుణులు, ఉన్నతోద్యోగులు అందించే సమగ్ర తరగతి గది, ఉద్యోగ శిక్షణ కోటక్ మహీంద్రా బ్యాంక్ సంస్కృతిని, పరిశ్రమ-గుర్తింపు పొందిన ప్రక్రియలలో ప్రతిభను అందిస్తుంది. కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, గ్రూప్ ప్రెసిడెంట్, కన్స్యూమర్ బ్యాంక్ హెడ్ విరాట్ దివాన్జీ మాట్లాడుతూ ప్రతిభను పెంపొందించడానికి, బ్యాంకింగ్ పరిశ్రమ కోసం కొత్తతరం రిలేషన్‌షిప్ మేనేజర్లను సిద్ధం చేయడానికి మణిపాల్ అకాడమీ ఆఫ్‌తో అనుబంధం మాకు సంతోషంగా ఉంది.




కోటక్ మహీంద్రా నెక్స్ట్ జెన్ బ్యాంకర్స్ ప్రోగ్రామ్ ప్రతిష్టాత్మకమైన, ఔత్సాహిక యువతకు ఆదర్శవంతమైన లాంచ్ ప్యాడ్. ఇది వారి బ్యాంకింగ్ కెరీర్లో వృద్ధి, విజయానికి అవసరమైన నైపుణ్యాలను సమకూరుస్తుంది అని అన్నారు. మణిపాల్ అకాడమీ ఆఫ్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రాబిన్ భౌమిక్ మాట్లాడుతూ, నెక్స్ట్ జెన్ బ్యాంకర్స్ ప్రోగ్రామ్‌ను రూపొందించడానికి కోటక్ మహీంద్రా బ్యాంక్తో భాగస్వామ్యం కావడానికి మేము సంతోషిస్తున్నాం.

ఆర్థిక సేవలలో ఉద్యోగాల కోసం యొక్క సుసంపన్న పరిశ్రమ అనుభవాన్ని అందించడానికి మేం ఎదురు చూస్తున్నాం. ఈ కార్యక్రమం టెక్నికల్, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణను, బలమైన కస్టమర్-కేంద్రిత విధానంతో కవర్ చేస్తుంది. బ్యాంక్ విజయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించే తదుపరి తరం బ్యాంకర్లను అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని అన్నారు.

## స్పెక్స్‌బంకర్‌తో కలిసి జిస్ విజన్ సెంటర్ ప్రారంభం

హైదరాబాద్ : దాదాపు 178 సంవత్సరాలుగా ఆప్టిక్స్, ఆప్టోఎలక్ట్రానిక్స్ సైన్స్‌లో ప్రపంచ వ్యాప్తంగా అగ్రగామిగా ఉన్న జిస్ , స్పెక్స్‌బంకర్‌తో కలిసి, ఈ రోజు, హైదరాబాద్‌లో తమ మొదటి జిస్ విజన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. దాదాపు 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో, హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ నడిబొడ్డున ఉన్న ఈ ప్రతిష్టాత్మక సెంటర్ , ఈ ప్రాంతంలోని వినియోగదారులకు అత్యాధునిక కంటి సంరక్షణ పరిష్కారాలను అందించడంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. విజన్ సెంటర్ విస్తృత శ్రేణిలో జిస్ లెన్స్‌లను ప్రదర్శిస్తుంది. ఖచ్చితత్వం, స్పష్టత, అధునాతన సాంకేతికతకు ప్రసిద్ధి చెందినవి జిస్ లెన్స్‌లు.

ఈ కేంద్రాన్ని సందర్శించే కస్టమర్లు అత్యాధునిక రోగనిర్ధారణ పరికరాలను ఉపయోగించి సర్టిఫైడ్ ఆప్టోమెట్రిస్ట్లచే నిర్వహించబడే సమగ్ర కంటి



పరీక్షల నుండి ప్రయోజనం పొందవచ్చు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్పెక్స్బంకర్ వ్యవస్థాపకుడు, సీఈఓ మోహిత్ అగర్వాల్ మాట్లాడుతూ దాదాపు 2 సంవత్సరాల క్రితం బెంగుళూరులో మేము విజయవంతంగా జిస్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు.

ఈ ఉత్సాహంతో హైదరాబాద్‌లో మొదటి జిస్ విజన్ సెంటర్‌ను పరిచయం చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాము. ఈ వ్యూహాత్మక విస్తరణ, వృద్ధికి సంబంధించి మా లక్ష్యంతో సంపూర్ణంగా సమలేఖనం చేయబడింది.

హైదరాబాద్ యొక్క శక్తివంతమైన మార్కెట్‌లో అగ్రశ్రేణి ఉత్పత్తులు, అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ పరిష్కారాల కోసం తిరస్కరించలేని డిమాండ్‌ను నొక్కి చెబుతుంది. మేము కళ్లజోళ్ల పరిశ్రమను పునర్నిర్వచించడంతో పాటుగా భారతదేశంలో కంటి సంరక్షణ ప్రమాణాలను పెంచడం కొనసాగిస్తున్నందున, విజన్ సెంటర్‌ను ప్రారంభించడం మా ప్రయాణంలో ఒక కీలక ఘట్టాన్ని సూచిస్తుంది. ఈ నూతన కేంద్రం అసమానమైన నాణ్యత, ఆవిష్కరణలను అందజేస్తూ, హైదరాబాద్‌లో మా వివేకవంతులైన వినియోగదారుల అంచనాలను అందుకోవడమే కాకుండా వాటిని అధిగమిస్తుందని మేము విశ్వసిస్తున్నాము.. అని అన్నారు.

## ఇక వాట్సాప్‌లో టాటా ఏఐఏ చెల్లింపు పరిష్కారాలు

ముంబై : ప్రముఖ జీవిత బీమా సంస్థ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్ (టాటా ఏఐఏ ), జీవిత బీమా రంగంలో మొట్టమొదటిసారిగా వాటాప్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రీమియం చెల్లింపు సేవను ప్రారంభించింది. గతంలో యుపిఐ ఆధారిత లావాదేవీలకు మాత్రమే పరిమితం చేయబడిన టాటా ఏఐఏ వినియోగదారులు ఇప్పుడు వాట్సాప్‌లో అనేక రకాల చెల్లింపు పద్ధతులను ఉపయోగించవచ్చు. వాట్సాప్ ఉపయోగించి, పాలసీదారులు ఇప్పుడు క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్ ద్వారా సులభంగా పునరుద్ధరణ చెల్లింపులను చేయవచ్చు. పాలసీదారులు మునుపటి పరిమితి 2 లక్షలకు బదులుగా ఇప్పుడు రూ. 1 కోటి వరకు ప్రీమియం చెల్లించవచ్చు. టాటా ఏఐఏ తన వినియోగదారుల కోసం వాట్సాప్‌లో 27 సేవలను అందిస్తోంది. వీటిలో పాలసీ డాక్యుమెంట్ యొక్క సాఫ్ట్ కాపీలు, ప్రీమియం సర్టిఫికేట్, క్లెయిమ్ అప్‌డేట్లు, రెన్యూవల్ ప్రీమియం చెల్లింపులు, సంప్రదింపు సమాచారం అప్డేట్, సర్వీస్ రిక్వెస్ట్ ట్రాకింగ్, ఎన్ఈఎఫ్‌టి అప్‌డేట్, యూనిట్ స్టేట్‌మెంట్, ఫండ్ వాల్యూ అప్‌డేట్లు ఉన్నాయి. కంపెనీ తషానే ఇంటరాక్టివ్ సర్వీస్ బాట్‌ను కూడా కలిగి ఉంది, ఇది వినియోగదారుల ప్రశ్నలకు 24 గంటలూ సమాధానం అందిస్తుంది. ఈ సందర్భంగా టాటా ఏఐఏ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ హెడ్ సంజయ్ అరోరా మాట్లాడుతూ వాట్సాప్‌లో కొత్త, వినియోగదారుల కేంద్రీకృత చెల్లింపు ఎంపికల పరిచయంతో పరిశ్రమలో ట్రెండ్ను సెట్ చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ వినూత్న కార్యక్రమం అత్యాధునిక సాంకేతికతల ద్వారా వినియోగదారులకు సౌలభ్యాన్ని అందించడంలో మా కొనసాగుతున్న నిబద్ధతలో భాగం... అని అన్నారు.

## గీతంతో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ అవగాహన



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో రాజమండ్రిలోని ఐసిఎస్ఈ అనుబంధ పాఠశాల ఫ్యూచర్ కిడ్స్ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ఉప కులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఫ్యూచర్ కిడ్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించటం , మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా వారిని సన్నద్ధం చేయటం లక్ష్యంగా ఈ అవగాహన కుదిరిందన్నారు. తన సమక్షం లో జరిగిన ఈ అవగాహనా ఒప్పందం పై గీతం రిజిస్ట్రార్ డి. గుణశేఖరన్ ఫ్యూచర్ కిడ్స్ పాఠశాల ముఖ్య కార్యనిర్వహణాధికారి ఏలేటి రుద్రశ్రీ మహాస్వి సంతకాలు చేసినట్టు తెలియజేశారు. క్లిష్టమైన ఆలోచనా నైపుణ్యాలకు ఫ్యూచర్ కిడ్స్ ప్రాధాన్యం ఇవ్వడం తో పాటు , విద్యార్థులను నిపుణులుగా తీర్చిదిద్దటంలో పేరు గాంచిందన్నారు. గీతం తో ఈ సహకారం, విద్యార్థులు ఒక సంస్థ నుంచి మరొక సంస్థకు సాఫీగా మారేలా చేస్తుందని తెలిపారు.

ఫ్యూచర్ కిడ్స్ లోని త్రి భాషా పద్ధతికి, గీతం ఆంగ్ల మాధ్యమ బోధనా తోడై , ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సన్నద్ధం చేస్తుందని విసి అభిలషించారు. ఫ్యూచర్ కిడ్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు గీతం వర్సిటీ లోని పలు కోర్సులు, విభాగాలలో అందిస్తున్న ఉపకార వేతనానికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. రెండు సంస్థ ల అనువర్తిత అభ్యాసం గీతం కి మారే విద్యార్థులకు విద్యా ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని, అభ్యాస శైలులలో గణనీయమైన సర్దుబాట్ల అవసరాన్ని తొలగిస్తుందని డాక్టర్ దయానంద తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గీతం విశాఖ పట్నం అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ గౌతమ్ రావు , చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ నిర్మల రావు తదితరులు పాల్గన్నారు.

## 50వ వార్షికోత్సవం జరుపుకుంటున్న మొబిల్1




బెంగుళూరు ఆక్సన్ మొబిల్ ప్రపంచ మార్కెట్‌లో మొబిల్1 పేరుతో మోటార్ ఆయిల్‌ను ప్రవేశపెట్టి అర్థ శతాబ్దం గడిచింది. ఈసందర్భంగా 50వ వార్షికోత్సవాన్ని జరుపుకుం టోంది. మొబిల్1బ్రాండ్ చరిత్రను పలురకాల భాగస్వామ్యాలు, మోటా ర్‌స్పోర్ట్‌లు అలాగే వర్చువల్ రియాలిటీ అంతటా అనేక కార్యక్రమాల నిర్వహణతో గుర్తు చేస్తుంది, వీటిలో ప్రతి ఒక్కటి బ్రాండ్ వారసత్వాన్ని అదనంగా రాబోయే అంశాలను హైలైట్ చేస్తున్నాయి. మొదటి పూర్తి సింథటిక్ ఆటోమోటివ్ మోటార్ ఆయిల్‌గా ప్రారంభమై తరువాత మొబిల్1బ్రాండ్ ఆయిల్ల వరుసలోకి విస్తరించింది, మొబిల్1 బ్రాండ్ గ్యాస్-పవర్డ్, ఇటీవల, హైబ్రిడ్, ఎలక్ట్రిక్ కార్లకు అసమానమైన నాణ్యత, పనితీరును అందించే ఇంజన్ రక్షణలో గత ఐదు దశాబ్దాలుగా ముందంజలో ఉంది. నేడు, మొబిల1అనేది ఆవిష్కరణ, సహకారం ఇంకా కస్టమర్ల పట్ల తిరుగులేని నిబద్ధత కల ప్రపంచంలోని ప్రముఖ సింథటిక్ మోటార్ ఆయిల్ బ్రాండ్లలో ఒకటిగా మారిపోయింది. ఈ మైలురాయి సంవత్సరంలో మొబిల్1 వేడుకను నడిపించే ప్రధాన భాగాలలో ఒకటైన బ్రాండ్ యొక్క ప్రయాణాన్ని సంగ్రహ రూపంలో చూపించే ఒక షార్ట్ ఫిల్మ్ రూపొందించటం జరిగింది. 2024 మోటార్‌స్పోర్ట్స్ సీజన్‌లో మొబిల్1బ్రాండ్ తన వారసత్వాన్ని ప్రత్యేకంగా రూపొందించిన లైవరీలు, మొబిల్1బ్రాండ్ యొక్క విస్తృతమైన రేసింగ్ చరిత్రలోని ఇతర ముఖ్యాంశాలను తెలియచేసేలా సంబరాలు జరుపుకుంటుంది.

## మిఆబై తనిష్క్ ఓ ఉగాది సంబరాలు




నూతన ప్రారంభాల వేడుకగా, భారతదేశపు ఆకర్షణీయమైన , విలువైన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్ లలో ఒకటైన మిఆ బై తనిష్క్, తమ కస్టమర్లకు ఉగాది పండుగ స్ఫూర్తిని పెంచేందుకు అద్భుతమైన ఆఫర్ను అందిస్తోంది. పండుగ ఆనందాన్ని వేడుక జరుపుకోవడానికి, కస్టమర్లు ఇప్పుడు రూ. 15,000/- లేదా అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాల కొనుగోళ్లు జరిపినప్పుడు మేకింగ్ ఛార్జీలపై ఫ్లాట్ 50% తగ్గింపును పొందవచ్చు. ఈ ఆఫర్ ఏప్రిల్ 14, 2024 వరకు చెల్లుబాటులో ఉంటుంది. మిఆ స్టోర్లు నేటి మహిళలకు అనుకూలంగా ఉండేలా విస్తృత శ్రేణి కలెక్షన్లు, డిజైన్లను అందిస్తున్నాయి. హిందూ చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం చైత్ర మాసం మొదటి రోజున ఉగాది పండుగను సంపద, కొత్త ప్రారంభాల సంతోషకరమైన సీజన్‌గా జరుపుకుంటారు. ఈ ఉగాది, సంప్రదాయం ఆధునికత యొక్క చక్కటి సమ్మేళనంతో మిఆ యొక్క ప్రత్యేకమైన కలెక్షన్‌ల ద్వారా సంపద యొక్క స్ఫూర్తిని అనుభవించండి, ఇక్కడ ప్రతి పీస్ సందర్భ స్ఫూర్తిని కలిగి ఉంటుంది. ప్రతి మహిళ యొక్క స్ఫూర్తి, ఆకాంక్షలను వేడుక జరకుంటూ మిఆ యొక్క అద్భుతమైన ఆఫరింగ్స్ లో మునిగిపోండి. 14-కేరట్ బంగారంతో రూపొందించిన డిజైన్లు, రంగురంగుల రాళ్లు, మిరుమిట్లు గొలిపే బంగారం, ప్రకాశవంతమైన వజ్రాలు మరియు మెరిసే వెండితో రూపొందించిన ఈ కలెక్షన్ , తమ భాగస్వాముల పట్ల తమ అభిమానం చూపటానికి ప్రాధాన్యతా ఎంపికగా ప్రత్యేకంగా ఈ కలెక్షన్ నిలుస్తుంది. శుభ సందర్భానికి ప్రతీకగా నిలువటంతో పాటుగా కొత్త ప్రారంభానికి అనువైన అవకాశంగానూ నిలుస్తుంది. ఈ పండుగ సీజన్‌లో బహుమతులు ఇవ్వడానికి అనువైనది గా నిలిచే ఈ కలెక్షన్‌లో మా విస్తృతమైన చెవిపోగులు, స్టడ్లు, ఫింగర్ రింగ్‌లు బ్రాస్‌లెట్లు, ఇయర్ కఫ్లు, పెండెంట్లు, నెక్‌వేర్, మంగళసూత్రాలు వివిధ అభిరుచులు, ప్రాధాన్యతలకనుగుణముగా 2500 డిజైన్లకు పైగా అందిస్తాయి.

## గేలక్సీ ఎం 15 5జీ ప్రీ-బుకింగ్ ఆఫర్ తెరచిన శాంసంగ్




గురుగ్రామ్ ... అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ గ్యాలక్ సీఎం 15 5 జి పై అద్భుతమైన ప్రీ-బుకింగ్ ఆఫర్లను ప్రకటించింది. వినియోగదారులు ఇప్పుడు అమెజాన్‌లో రూ 999 టోకెన్ మొత్తాన్ని చెల్లించి గ్యాలక్ సీఎం 5 జిని ప్రీ-బుక్ చేయవచ్చు. గ్యాలక్ సీఎం 5 జిని ప్రీ-బుక్ చేసే కస్టమర్లు కేవలం రూ 299కి రూ 1699 విలువైన శాంసంగ్ 25 వాట్స్ ట్రావెల్ అడాప్టర్‌ను పొందుతారు.

ఇది కాకుండా, శాంసంగ్ గ్యాలక్ సీఎం 5 జిని ప్రీ-బుక్ చేసే కస్టమర్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్రెడిట్ కార్డ్లపై 3 నెలల నో-కాస్ట్ ఈఎంఐని కూడా పొందవచ్చు. గేలక్సీ ఎం 15 5 జి ప్రీమియం సిగ్నేచర్ గెలాక్సీ రూపాన్ని అందిస్తుంది. సెలెస్టియల్ బ్లూ, స్టోన్ గ్రే, బ్లూ టోపాజ్‌తో సహా మూడు స్టైలిష్ రంగులలో అందుబాటులో ఉంటుంది.

ఇది రెండు రోజుల వరకు స్మార్ట్‌ఫోన్‌కు శక్తినిచ్చే భారీ 6000 మెగాహెర్ట్జ్ బ్యాటరీతో పాటు లీనమయ్యే వీక్షణ అనుభవం కోసం సెగ్మెంట్-లీడింగ్ సూపర్ అమోలోడ్ డిస్‌ప్లేను కలిగి ఉంది. వినియోగదారులు తమకు ఇష్టమైన వినోదాన్ని పొందేందుకు వీలు కల్పిస్తుంది. గేలక్సీ ఎం 15 5జీ ని భారతదేశంలో ఏప్రిల్ 8న విడుదల చేయనుంది.

# బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మారుస్తాం

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నేడు పాలకుర్తి మండల కేంద్రం రాజీవ్ చౌరస్తాలో ఎండిన పంటలకు మద్దతుగా రైతుల మహా ధర్నాలో ఎర్రబెల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారాయి. అవేంటంటే.. బీఆర్ఎస్‌ను తిరిగి టీఆర్ఎస్‌గా మారుస్తామని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్‌పైనే పోటీ చేస్తానని ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి పేరును మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితి గా మారుతుందా? ఈ దిశగా బీఆర్ఎస్ అధినాయకత్వం కసరత్తు చేస్తోందంటూ కొంత కాలంగా ఊహాగానాలు వినవస్తున్నాయి. ఎర్రబెల్లి వ్యాఖ్యలతో అది నిజమేనని తేలింది.బీఆర్‌వ్‌సగా పేరు మార్చాక తెలంగాణలో అధికారం కోల్పోవడం, రాష్ట్రంలో రోజురోజుకూ పార్టీ గ్రాఫ్ తగ్గుతున్న నేపథ్యంలో పేరు మార్పుపై అధిష్ఠానం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యమ పార్టీగా ప్రారంభమైన టీఆర్‌వ్‌సను.. బీఆర్‌వ్‌సగా మార్చాలని ఎవరు చెప్పారు? తెలంగాణ ఆత్మగా చెప్పుకొనే పార్టీ పేరును ఎవరినీ అడగకుండా ఎలా మార్చారు? పేరు మార్చడం వల్లే కొంతకాలంగా పార్టీ గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయానికి కారణం కూడా అదే అంటూ ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే సమావేశాల్లో కింది స్థాయి కార్యకర్తల నుంచి ఓ మోస్తరు నాయకుల వరకు అధిష్ఠానాన్ని నిలదీస్తూ వస్తున్నారు. ఇందుకుగాను చట్టపరంగా ఏం చేయాలన్న దానిపై న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నట్లు తెలిసింది. అంతర్గతంగా జరుగుతున్న ఈ ప్రయత్నం వాస్తవమేనని ఆ పార్టీ సీనియర్ నేత ఒకరు చెబుతున్నారు. విధి విధా నాలు, చట్టపరంగా ఎటువంటి ప్రయత్నాలు చేయాలన్న దానిపై దృష్టి సారించినట్లు సమాచారం.



# భారత ఎన్నికల్లో జోక్యానికి చైనా యత్నాలు



- మైక్రోసాఫ్ట్ సంచలన ప్రకటన
- అమెరికా, దక్షిణ కొరియా ఎన్నికల ప్రక్రియలో కూడా జోక్యం
- ఓటర్ల మధ్య పలు అంశాల్లో విభజన తేవాలని చైనా యోచన

డిల్లీ: భారత్లో సార్వత్రిక ఎన్నికల వేళ మైక్రోసాఫ్ట్ కీలక ప్రకటన చేసింది. ఎన్నికల్లో చైనా అవాంతరాలు సృష్టించే అవకాశం ఉందని హెచ్చరించింది. భారత్ సహా అమెరికా, దక్షిణ కొరియా ఎన్నికల ప్రక్రియలో కూడా జోక్యం చేసుకునేందుకు ప్లాన్ చేస్తోందని పేర్కొంది. ఇందుకోసం కృత్రిమ మేధను అస్త్రంగా చేసుకోనుందంటూ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తెలిపింది.ప్రజాస్వామ్యానికి జీవనాడులుగా భావించే ఎన్నికలకు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు సిద్ధమవుతున్నాయి. దాదావు 64 దేశాల్లో ఈ ఏడాది కొత్తగా ప్రభుత్వాలు కొలువుదీరనున్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ఈ హెచ్చరిక చేసింది. మైక్రోసాఫ్ట్ థ్రెట్ ఇంటెలిజెన్స్ టీమ్ ప్రకారం.. చైనా ప్రభుత్వ మద్దతు ఉన్న సైబర్ గ్రూప్లు ఈ ఏడాది జరగనున్న పలు దేశాల ఎన్నికలను ప్రభావితం చేయనున్నాయి. ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు డ్రాగన్ సోషల్ మీడియా వేదికగా ఏఐ జనరేటెడ్ కంటెంట్ను వాడనుందని మైక్రోసాఫ్ట్ టీమ్ పేర్కొంది.తన భౌగోళిక రాజకీయ ప్రయోజనాల నిమిత్తం ఉత్తర కొరియాతో కలిసి ఈ చర్యలకు పాల్పడనుందని ఆ సంస్థ థ్రెట్ అనాలసిస్ సెంటర్ జనరల్ మేనేజర్ క్లింట్ వాట్స్ బ్లాగ్ పోస్టు పెట్టారు. అలాగే ఓటర్ల మధ్య పలు అంశాల్లో విభజన తీసుకొచ్చి, యూఎస్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు తనకు అనుకూలంగా వచ్చేలా నకిలీ ఖాతాలను ఉపయోగిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా తన లక్ష్యాల సాధనకు ఏఐ వినియోగాన్ని పెంచిందని పేర్కొన్నారు.ఇటీవల ప్రధాని మోదీ, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్గేట్స్ సమావేశమైన సంగతి తెలిసిందే. వారిద్దరూ ఏఐతో ఎదురవుతున్న సరికొత్త సవాళ్ల గురించి చర్చించారు. ఏఐ శక్తిమంతమైనదే. కానీ.. సరైన శిక్షణ లేకుండా దీన్ని అందిస్తే దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్తో నా గొంతును కూడా అనుకరించారు అని మోదీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఏఐ పెద్ద అవకాశమని.. అయితే సవాళ్లు ఉన్నాయని బిల్గేట్స్ హెచ్చరించారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ ఖేల్ ఖతం



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః హైదరాబాద్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి షాకింగ్ న్యూస్ ఒకటి చెప్పారు. అదే జరిగితే తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతమవుతుంది. ఇంతకీ ఆ విషయం ఏంటంటారా? త్వరలో 25 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని వెల్లడించారు. కేసీఆర్ అహంకరపూరిత వైఖరి వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. నిన్న కరీంనగర్ లో కేసీఆర్ పిచ్చి పిచ్చిగా మాట్లాడారన్నారు. పదేళ్లలో ఇరిగేషన్ మీద లక్షల కోట్ల దోపిడీ చేశారన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెడితే 104 మంది ఎమ్మెల్యేల నుంచి 39కి పడిపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు తెలివి తక్కువ పొగరు ఎక్కువ అని ఉత్తమ్ ఎద్దేవా చేశారు. ఎక్కువ తక్కువ మాట్లాడితే ఎవ్వరూ పడరని ఉత్తమ్ పేర్కొన్నారు. ప్రపంచంలో నువ్వొక్కడివే మేధావివా? అని కేసీఆర్‌ను నిలదీశారు. మేడిగడ్డ కుంగింది అన్నప్పుడు ఎడా పన్నావ్ అని ప్రశ్నించారు. మాకు అభివృద్ధి చేయడం తెలుసు.. నీకు కమిషన్లు తీసుకోవడం తెలుసు అని ఉత్తమ్ విమర్శించారు. అయితే బీఆర్ఎస్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలుచుకుంది. ఈ 39 మందిలో ఒకరు మరణించగా.. మరికొందరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పుడు ఉత్తమ్ చెప్పినట్టుగా 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరితే కేసీఆర్ కుటుంబం మినహా దాదావు కీలక నేతలెవరూ ఆ పార్టీలో లేనట్టే. అయితే ఉత్తమ్ మాటల్లో నిజమెంతుందనేది తెలియాల్సి ఉంది.

# పాక్ పారిపోయినా విడిచిపెట్టం

## ఉగ్రవాదులకు రాజ్‌నాథ్ హెచ్చరిక



న్యూఢిల్లీ: దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడి సరిహద్దుల మీదుగా పారిపోయేందుకు ప్రయత్నించే ఏ ఒక్కరినీ విడిచిపెట్టమని, వారిని పాక్గడ్డపైకి అడుగుపెట్టయినా సరే మట్టుబెడతామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ గట్టి హెచ్చరిక చేశారు. 2020 నుంచి విదేశీ గడ్డపై ఉన్న ఉగ్రవాదుల ఏరివేతకు సంబంధించిన సరిహద్దు వ్యూహంలో భాగంగా పాకిస్థాన్లోని 20 మందిని భారత ప్రభుత్వం మట్టుబెట్టిందంటూ "గార్డియన్" పత్రిక ఒక కథనం రాసిన నేపథ్యంలో రాజ్నాథ్ స్పందించారు. దేశ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఉగ్రవాదులను ప్రభుత్వం విడిచిపెట్టేది లేదన్నారు."వాళ్లు పాకిస్థాన్ పారిపోతే, వారిని మట్టుబెట్టేందుకు మేము పాక్లోకి అడుగుపెడతాం" అని మీడియా అడిగిన ఒక ప్రశ్నకు రాజ్నాథ్ సమాధానమిచ్చారు. ఇరుగుపొరుగు దేశాలతో మైత్రీ సంబంధాలను భారత్ ఎప్పుడూ కోరుకుంటుందని, అయితే భారతదేశం ఆగ్రహం పదేపదే చూడాలని ఎవరైనా కోరుకుని ఇండియాకు వచ్చి, ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహిస్తే మాత్రం సహించేది లేదు" అని రాజ్నాథ్ స్పష్టం చేశారు.

**లక్షిత హత్యలపై భారత్ ఖండన :** 2019 పుల్వామా ఘటన తర్వాత దేశానికి ప్రమాదంగా మారుతున్న వ్యక్తులను న్యూఢిల్లీ లక్ష్యంగా చేసుకుందంటూ బ్రిటన్కు చెందిన 'గార్డియన్' పత్రిన ఇటీవల భారత్పై తీవ్ర ఆరోపణలు చేసింది. భారత విదేశీ ఇంటెలిజెన్స్ సంస్థ 'రా' సుమారు 20 లక్షిత హత్యలు చేసి ఉంటుందని ఆరోపించింది. ఈ ఆరోపణలను భారత విదేశాంగ శాఖ వెంటనే ఖండించింది. భారత వ్యతిరేక ప్రచార మని పేర్కొంది. విదేశీ గడ్డపై లక్షిత హత్యలు భారత్ విధానం కాదని స్పష్టం చేసింది.

# ఎన్ఐఏ బృందంపై దాడి

- పశ్చిమ బెంగాల్ తూర్పు మిడ్నాపూర్ జిల్లాలో ఘటన
- వాహనాన్ని ఘెరావ్ చేసి రాళ్లు రువ్విన స్థానికులు
- ఘటనపై స్పందించిన బెంగాల్ సీఎం మమతా బెనర్జీ
- ముందుగా ఎన్ఐఏ అధికారులే దాడి చేశారని ఆరోపణ



మిడ్నాపూర్.. పశ్చిమ బెంగాల్ తూర్పు మిడ్నాపూర్ జిల్లాలోని భూపతినగర్లో జాతీయ దర్యాప్తు సంస్థ బృందంపై ఇటుకలతో దాడి చేశారు. తృణమూల్ కాంగ్రెస్ నాయకుడి ఇంట్లో 2022లో జరిగిన పేలుడు కేసును విచారించేందుకు ఎన్ఐఏ బృందం అక్కడికి చేరుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి తిరుగుప్రయాణంలో వారిపై స్థానికులు దాడి చేశారు. ఎన్ఐఏ బృందం ప్రయాణించిన కారు విండ్షీల్డ్ను పాడు చేయడంతో పాటు ఇటుకలు విసిరినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. శనివారం తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో స్థానికులు వాహనాన్ని ఘెరావ్ చేసి రాళ్లు రువ్వడంతో ఈ ఘటన జరిగింది. ఎన్ఐఏ టీమ్లో ఒక అధికారి గాయపడ్డారని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు.

కాగా ఈ ఘటనపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. ముందుగా ఎన్ఐఏ అధికారులే దాడి చేశారని.. ఆ తరువాతే మహిళలు దాడి చేశారని పేర్కొన్నారు. ఎన్ఐఏ, సీబీఐ బీజేపీకి సోదరులని.. ఈడీ, ఐటీ ఆ పార్టీకి ఫండింగ్ బాక్సులని దీదీ విమర్శించారు.

శనివారం ఉదయం ఎన్ఐఏ అధికారుల బృందం ఈ కేసుకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోల్కతాకు తిరిగి వస్తుండగా వాహనంపై దాడి జరిగినట్లు సమాచారం. ఈ మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ కూడా పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేంద్ర పోలీసు బలగాల భారీ బృందం భూపతినగర్కు చేరుకుందని, అరెస్టయిన ఇద్దరు వ్యక్తులతో పాటు ఎన్ఐఏ బృందం అక్కడ ఉందని పోలీసులు తెలిపారు.

డిసెంబర్ 3, 2022న, భూపతినగర్లో ఒక ఇంటిలో పేలుడు సంభవించి ముగ్గురు వ్యక్తులు మరణించారు. పోలీసులు ఈ కేసును ఎన్ఐఏకి అప్పగించారు. ఈ పేలుడు ఘటనకు సంబంధించి గత నెలలో ఎన్ఐఏ ఎనిమిది మంది తృణమూల్ కాంగ్రెస్ నేతలను విచారణకు పిలిచింది. ఈ చర్య వెనుక ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ ఉందని టీఎంసీ నేత కునాల్ ఘోష్ ఆరోపించారు. పూర్బా మేదినీపూర్ జిల్లాకు చెందిన టీఎంసీ నేతల జాబితాను బీజేపీ ఎన్ఐఏకు అందజేసిందని, వారిని అరెస్టు చేయాలని యోచిస్తున్నట్లు ఘోష్ పేర్కొన్నారు.

ఇటీవల బెంగాల్లో ఈడీ అధికారులపై దాడి జరిగింది. సందేశ్ఖాలీ కేసులో అరెస్ట్ అయిన షాజహాన్ ఇంటిపై రైడ్ చేయడానికి వెళ్లినప్పుడు ఈ ఘటన చోటు చేసుకుంది.

## నారాయణ శ్రీ గణేష్

# కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నారాయణ శ్రీ గణేష్ పేరును కాంగ్రెస్ హైకమాండ్ అధికారికంగా అనౌన్స్ చేసింది. ఈ మేరకు శనివారం ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కే.సీ వేణుగోపాల్ ప్రెస్‌నోట్‌ను విడుదల చేశారు. గణేష్ ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. కంటోన్మెంట్ అభ్యర్థిపై అనేక చర్చల అనంతరం చివరకు గణేష్ పేరునే కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపింది. సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే.

# మా ఫోన్‌లు ట్యాపింగ్ : మంత్రి జూపల్లి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు తిరుగుతున్న సంగతి తెలిసిందే. తమ ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయంటూ ఇప్పటికే పలువురు రాజకీయ నాయకులు మొరపెట్టుకున్నారు. ఇప్పుడు తాజాగా ఈ వ్యవహారంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తన ఫోన్‌తో పాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు వెల్లడించారు. గతంలో నా ఫోన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు ట్యాప్ అయ్యాయి. నా ఫోన్ నుండి పొంగులేటికి ఫోన్ వెళ్లినట్లు, మాట్లాడినట్లు జరిగింది. దీనిపై గతంలో మేము ఫిర్యాదు చేశాము. మా దగ్గర ఉన్న ఆధారాలు దర్యాప్తు అధికారులకు ఇచ్చాము. ఫోన్‌లు ట్యాప్ చేశారు అనే దానికి ఇది ఉదాహరణ. ఈ అంశంలో ఎవరిని వదిలేది లేదు అని మంత్రి స్పష్టం చేశారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా జూపల్లి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం నాలుగు నెలలు అయిందని.. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నారన్నారు. కేసీఆర్ చవట, దద్దమ్మ కాకపోతే ధనిక రాష్ట్రాన్ని ఎలా లక్షల కోట్ల అప్పులు చేశారని ప్రశ్నించారు. 2014 నుంచి మొన్నటి వరకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. నాలుగు వేల పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఇవ్వబోతున్నామని వెల్లడించారు. తెలంగాణకు కేసీఆర్ చేసిన ద్రోహానికి వెయ్యి గజాల లోపల పాతి పెట్టాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టంపై మాట్లాడుతున్న కేసీఆర్ ఆనాడు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. గతంలో కాంగ్రెస్ పంట నష్టం ఇచ్చిందని..కరువు వచ్చిన రైతులను ఆదుకుందని గుర్తుచేశారు. గద్దలాగా వాలుతాం అన్న నీవూ నీ కుటుంభం ఇప్పటికే గద్దల్లాగా తినేశారు. గతంలో కుర్చీ వేసుకొని చేయిస్తా అని చాల హామీలు ఇచ్చావ్. మళ్లీ కొత్తగా అదే పాట పడుతున్నావ్. పదేళ్లు సీఎంగా పని చేసిన నువ్వు పాలమూరుకు ఎమ్ చేసావో చెప్పు . మిషన్ భగీరథలో వేల కోట్ల కుంభకోణం జరిగింది అని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు

# సీనియర్ల జాడేది..?



- పాలమూరు బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న సస్పెన్స్
- పార్టీకి అనుకూలమా..? వ్యతిరేకమా?
- కార్యకర్తల్లో అయోమయం

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ఆ సీనియర్ నేతల అంచనాలు తలక్రిందులు అయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు నాటి అధికార పార్టీలో చేరితే అనంతరం మళ్లీ ప్రతిపక్షంలోకి వెళ్లారు. అయితే అప్పటి నుంచి చడిచప్పుడు లేకుండా ఉండిపోయారు. పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న వేళ ఆ నేతల ప్రయాణం ఎటు వైపో ఇంకా తెలియడం లేదు. ఎవరికి వారు సైలెంట్ అయిపోయారు. ఎమ్మెల్యే టికెట్ కోసం నాడు తీవ్ర ప్రయత్నాలు చేసిన నేతలు పార్లమెంట్ ఎన్నికల వేళనైన బయటకు వస్తారా లేదా అని క్యాడర్‌లో చర్చలు నడుస్తున్నాయట.ఉమ్మడి పాలమూరు జిల్లాలో రాజకీయాలు ఎవరి అంచనాలకు అందవు. నాడు అసెంబ్లీ ఎన్నికల ముందు వివిధ కారణాలతో కాంగ్రెస్, బీజేపీని వదిలి అధికార బీఆర్ఎస్ లో చేరారు కొంత మంది ముఖ్య నేతలు. తీరా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాతీర్పు షాక్ ఇవ్వడంతో ఏం చేయాలో అర్థం కానీ పరిస్థితిలో ఉండిపోయారు. అసెంబ్లీ ఎన్నికల వరకు ప్రతిపక్ష కాంగ్రెస్ లో పనిచేసి.. ఎన్నికల ముందు మరోసారి అధికారంలోకి వస్తుందనుకుని బీఆర్ఎస్‌లో చేరితే లెక్కలు తారుమారయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు నాటి వరకు పదేళ్లు ప్రతిపక్షానికి పరిమితమై, ఇప్పుడు మళ్లీ ప్రతిపక్షంలోనే చేరిపోయారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కీలక నేతల అంచనాలు తప్పయ్యాయి. రాజకీయ కురువృద్ధుడు నాగం జనార్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, టీడీపీ సీనియర్ నేత రావుల చంద్రశేఖర్ రెడ్డి, మరికొంతమంది నేతలు ఆయా పార్టీలను వీడి కారెక్కారు. ఆయా పార్టీల్లో అసంతృప్తిని అసరా చేసుకుని వీరందరిని నాడు బీఆర్ఎస్ పార్టీ చేర్చుకుంది.

ఎంతో కొంత ఓటు బ్యాంకు పార్టీ అభ్యర్థులకు కలసివస్తుందని భావించి, అధికారంలోకి వచ్చాక తగిన అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఎన్నికల ముందు వరకు పరిస్థితి బాగానే ఉన్న ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఓటమితో నేతలు అవాక్కయ్యారు. ఇక చేసిదీ లేక అలానే పార్టీలో ఉండిపోయారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఒక్క రావుల చంద్రశేఖర్ రెడ్డి మినహా మిగిలిన నాగం జనార్ధన్ రెడ్డి, ఎర్ర శేఖర్, పీ చంద్రశేఖర్ వంటి నేతలు అడ్రస్ లేకుండా పోయారట. నాడు ఎన్నికల ప్రచారంలో కాస్త హడవిడి చేసిప్పటికీ ఆ తర్వాత బీఆర్ఎస్ నేతలు, క్యాడర్‌తో పెద్దగా టచ్‌లో లేరట. అయితే ఇతర పార్టీలోకి వెళ్లే ఆలోచన సైతం చేయడం లేదట. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలను పరిశీలిస్తూ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటారని వారి అనుచరులు చెబుతున్నారు.

ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వీరంతా ఎక్కడా అనే ప్రశ్న గులాబీ క్యాడర్‌ను తొలుస్తోందట.

అసెంబ్లీ ఎన్నికల అనంతరం పత్తా లేకుండా పోయిన నేతలు మళ్లీ ఎందుకు నేతలు, కార్యకర్తల మధ్యకు రావడం లేదని అంతర్గతంగా చర్చించుకుంటున్నారట. ఎంపీ ఎన్నికల్లో అసలు వీరు కనపిస్తారా లేక రాజకీయాలకు దూరంగా ఉంటారా అని గులాబీ శ్రేణుల్లో గందరగోళం నెలకొందట.

# విశ్రాంత ఉద్యోగులకు డీఏలు మంజూరు చేయాలి

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు డీఏలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ యూనియన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం కె. లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యవర్గ సమావేశము ఈ దిగువ తెలిపిన అంశములను సుదీర్ఘముగా చర్చించి ప్రభుత్వము వెంటనే పరిష్కరించవలెనని కోరడమైనది. ప్రభుత్వఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల నిత్యఅవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన కారణం చేత ప్రభుత్వం వెంటనే తగిన చెర్యలు తీసుకొని ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకుని 4 డీఏలు మంజూరి చేయాలని ముఖ్య మంత్రిని కోరుచు లేఖ ద్వారా వారికీ, ముఖ్య కార్యదర్శికి పంపించుటకు తీర్మానించడమైనది. చాలాకాలము నుండి పెండింగ్లో ఉన్న విశ్రాంత ఉద్యోగుల (రిటైర్డ్ ఉద్యోగుల) మెడికల్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని తీర్మానించడమైనది. రాష్ట్రంలో ఉన్న రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను రెవెన్యూ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చి మన రాష్ట్రంలో ఉన్న మా కార్యాలయమునకు తగిన వసతి సౌకర్యము హైదరాబాద్ నగరంలో కల్పించాలని తీర్మానించడమైనది. ఈ సమావేశమునకు సభ్యులు పి. జయప్రకాశ్ రావు, జనరల్ సెక్రటరీ, సూర్యనారాయణ, అడ్వైజరీ, సిహెచ్ మధుసూదన రావు, కో-చైర్మన్ వి.బాలరాజు, వైస్ చైర్మన్ పి. నారాయణ, వైస్-చైర్మన్, జ్ఞానేశ్వర్, ఫైనాన్స్ సెక్రటరీ తదితరులు హాజరయ్యారు.

# మూసివేసే దిశగా హాస్టళ్లు



- ఆకలి కేకలతో హాస్టల్ విద్యార్థుల అవస్థలు
- 10 నెలలుగా చెల్లించని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ బిల్లులు
- 2 సంవత్సరాలుగా చెల్లించని హాస్టల్ భవనాల అద్దె బిల్లులు
- 8 లక్షల మంది విద్యార్థుల ఆకలి కేకలు
- బడ్జెటు వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రికి ఎంపీ ఆర్. కృష్ణయ్య లేఖ

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ఆకలి కేకలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు అలమటిస్తున్నారని, వెంటనే బిల్లులు చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. మార్చి నెల 31తో ఆర్థిక సంవత్సరం ముగిసింది. కేటాయించిన బడ్జెటు ల్యాప్స్ అవుతుంది. గత 10 నెల హాస్టల్ మెస్' బిల్లులు- మూడు సంవత్సరాల పీజుల బక్యిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు. గత 10 నెలలుగా హాస్టల్స్ మెస్ బిల్లులు చెల్లించక పోవడంతో హాస్టళ్ళకు సప్లయ్ చేసే నిత్యవసర వస్తువులు, కూరగాయలు, నూనెలు, ఎప్పులు, చికెన్, గుడ్డు ఇతర ఆహార దినిసులు వ్యాపారస్తులు ఆపివేస్తున్నారు. దీనితో హాస్టళ్ళ మూసివేసి పరిస్థితి ఏర్పడింది. కానీ రాష్ట్రంలో 700 బీసీ, 1500 / హాస్టళ్ళలో నివసించే 8లక్షల మంది మెస్ చార్జిల బిల్లులు 10 నెలలుగా పెండింగ్ లో యున్నవి పాస్ కాలేదు. అద్దె భవనాల బిల్లులు, కరెంట్ బిల్లులు చెల్లించడం లేదు. దీని మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని హాస్టళ్ళ బకాయిలు ఎల్లించాలని కోరారు. ముఖ్యమంత్రికి లేఖ రాస్తూ వెంటనే బడ్జలు విడుదల యాలని కృష్ణయ్య లేఖ రాశారు. కూరగాయలు, మోసం, గుడ్ల బిల్లులు, పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 10 నెలలుగా చెల్లించడం.. లేదు. దీనితో హాస్టళ్లకు కూరగాయలు, విప్పులు, గుడ్లు తదితర వస్తువులు సరఫరా చేసి కాంట్రాక్టర్లు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా బందు చేస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టల్లో మూసివేసి పరిస్థితి ఏర్పడింది. హాస్టల్ విద్యార్థులు ఆకర్రలు మూన్ పరిస్థితి ఏర్పడింది. దాదావు రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దభవనాల్లో యున్నవి. 2సంత్సరాలుగా అద్దె చెల్లించడం లేదు. విపరీత జాప్యం

మూలంగా అద్ది యజమానులు భవనాలు ఖాళీ చెయమని ఒత్తిడి చేస్తున్నారు. కావున వెంటనే అద్దె భవనాల బిల్లులు పాస్ చేయాలి. హాస్టళ్ళ కరెంట్ బిల్లులు గత 10 నెలలుగా పెండింగ్ లో యున్నవి. పరిక్ష సమయంలో హాస్టళ్ళుకు కరెంటు కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారు. పరిక్షలు ఎలా రాస్తాడు. దీని ప్రభావం విద్యార్థుల పరీక్ష ఫలితాలపై యుంటుంది.

రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు, 321 బీసీ గురుకుల పాఠశాలలకు ఒకదానికి కూడా సొంత భవనాలు లేవు.

ఇంజనీరింగ్, మెడిసెన్ - పిజి విద్యార్థుల ఫీజుల బకాయిలు గత 3 సంవత్సరాలుగా పెండింగులో యున్నవి. గత మార్చి నెల వరకు విడుదల చేయలేదు. కేటాయించిన బడ్జెటు ల్యాప్ అవుతుంది. పీజులు రాకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. పరీక్షలు రాయనివ్వడం లేదు. పీజులు బడ్జెటు ప్రభుత్వం సకాలంలో విడుదల చేయక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వత్తిడి చేస్తున్నారు. కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీని మూలంగా బీఈ, బీటెక్ ఫార్మసీ, ఎటెక్, ఎంబీఏ, ఎంసీఏ డిగ్రీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. మొత్తం ఫీజులు విద్యార్థులు కట్టిన తర్వాతనే సర్టిఫికెట్లు ఇస్తామంటున్నారు. ఫీజులు కట్టలేక పోతే క్లాసులకు రానివ్వటం లేదు. పరీక్ష సమయంలో హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. దీని మూలంగా విద్యార్థుల చదువు దెబ్బతింటుంది. పి.జి కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందినవారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు. దీనితో ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువు కోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడ సర్టిఫికెట్లు వెళ్ళ లేకపోతున్నారు. రెండు సంవత్సరాలుగా ఫీజుల బకాయిలు చెల్లిందపోతే కాలేజీలలో లెక్చరర్స్ జీతాలు ఎలా చెల్లించాలి. కాలేజీలు ఏలా నడపాలని కాలేజీ యాజమాన్యాలు భాద పడుతున్నారు.

ఆర్థికశాఖ అధికారుల బి.సి వ్యతిరేక వైఖరి :

ఆర్థికశాఖ అధికారులు కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తే, బి.పి విద్యార్థులు మెస్ బిల్లులు ఫీజుల బకాయిలు చెల్లించడం లేదు. ఆర్థిక శాఖ అధికారులు బి.సి వ్యతిరేక వైఖరి మార్చకపోతే తీవ్ర ప్రతి ఘటన ఎదుర్కొన వలసి వస్తుందని దానికి వారే బాధ్యులని హెచ్చరించారు.

# కార్పొరేట్ విద్యా సంస్థల అక్రమాలను అరికట్టాలి

## తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం డిమాండ్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణలో కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ బోర్డు కు నిబంధనకు విరుద్ధంగా అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలంగాణ బీసీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆరోపించారు. ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు పలుకుతున్న ఇంటర్ బోర్డు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. నూతన సంవత్సరం ప్రారంభం కాకముందే నగరంలో పేరొందిన విద్యాసంస్థలు 90 శాతం పైగా అడ్మిషన్లు పూర్తి చేశాయని ఆరోపించారు. నిబంధనకు విరుద్ధంగా కొనసాగుతున్న అడ్మిషన్లను రద్దు చేయకపోతే బీసీల ఆశాజ్యోతి ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బోర్డ్ అఫ్ ఇంటర్మీడియట్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా వేముల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మేమంతా సిద్ధం పేరుతో వైఎస్ఆర్సిపి భారీ ర్యాలీ

**పాల్గొన్న వెలంపల్లి శ్రీనివాసరావు, ఎంపీ అభ్యర్థి కేశినేని నాని**



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేమంతా సిద్ధం పేరుతో శనివారం భారీ ర్యాల నిర్వహించారు. ర్యాలీలో ముఖ్య అతిథులుగా ఎంపీ అభ్యర్థి కేశినేని నాని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ గాంధీనగర్ ఐనాక్స్ వద్ద నుండి సత్యనారాయణపురం శివాజీ కేఫ్,భగత్ సింగ్ రోడ్ బుడమేరు వంతెన సెంటర్ పసువు తోట మధురానగర్ సెంటర్ మీదుగా కొబ్బరి తోటవరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఎమ్మెల్సీ రుహుల్లా,నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి,ఫైబర్ కార్పొరేషన్ చైర్మన్ పి గౌతమ్ రెడ్డి,ఆయా డివిజన్ల కార్పొరేటర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు. 33వ డివిజన్ లో ఓట్లు అభ్యర్థించిన వెలంపల్లి సతీమణి : వైఎస్ఆర్సిపి సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ సతీమణి శ్రీ వాణి, కుటుంబ సభ్యులు 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణి మూర్తి తో కలిసి స్థానిక సత్యనారాయణ వురం తదితర ప్రాంతాలలో పర్యటించి ప్రచారం చేశారు.

# ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించాలి

- స్వేచ్ఛగా ఎన్నికలను నిర్వహించే బాధ్యత డిఇఓలు, ఎస్పీలదే
- ఓర్పుతో వ్యవహరిస్తూ అవగాహనతో సమస్యలపై తక్షణమే స్పందించండి
- నగదు జప్తు విషయంలో సాధారణ పౌరులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దు
- కేసులను 24 గంటల్లోనే పరిష్కరించాలి
- రాష్ట్ర మంతా ఒకే ఎస్.ఓ.పి. అమలు
- ఇసిఐ నుండి సరైన వివరణ వచ్చేలోపు ఇంటింటి ప్రచారానికి ముందస్తు సమాచారం
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా




వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా , న్యాయబద్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా ఎన్నికల అధికారులు మరియు ఎస్పీలపైనే ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. ఇందుకై వీరిరువురూ సమన్వము, ఓర్పుతో వ్యవహరిస్తూ సమస్యలపై సమగ్ర అవగాహనలతో తక్షణమే స్పందిస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెట్లు, పోలీస్ కమిషనర్లతో ఆయన మీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను, తీసుకుంటున్న చర్యలను, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలుపర్చే అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎటు వంటి హింసకు, రీపోలింగ్ కు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. గంజాయి, లిక్కర్, నగదు, ఉచితాల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఉంచాలని, రాష్ట్రాల సరిహద్దులు, జిల్లాల సరిహద్దుల్లో ఉండే చెక్ పోస్ట్ లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. గోవా, హర్యానా నుండి అక్రమంగా లిక్కర్ రాష్ట్రంలోకి రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, వ్యక్తులు రూ.50 వేలకు మించి నగదు కలిగి ఉంటే వెంటనే జప్తుచేయాలని, వ్యాపారులు, సాదారణ పౌరుల విషయంలో ఆచితూచి అడుగువేయాలని, వారిని ఎటు వంటి ఇబ్బందులకు గురిచేయ వద్దన్నారు. నగదు జప్తు కేసులను 24 గంటల్లోనే పరిష్కరించాలని, ఇందుకై రాష్ట్ర మంతా ఒకే విదానాన్ని అనుసరించేలా త్వరలో ఎస్.ఓ.పి.ని రూపొందించి కమ్యునికేట్ చేయనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇంటింటి ప్రచారానికై ముందస్తుగా పొందాల్సిన అనుమతి విషయంలో తగిన వివరణకై భారత ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపడమైనదని, అయితే ఈ అంశంలో తగిన వివరణ అందేలోవు ఇంటింటి ప్రచారానికి సంబందించి ముందస్తు సమాచారాన్ని సంబందిత ఆర్.ఓ.కు, సంబందిత పోలీస్ స్టేషన్ కు ఇస్తే చాలు అనే విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలకు తెలియజేయాలని సూచించారు.

**రాష్ట్రానికి ముగ్గురు ప్రత్యేక పరిశీలకులు :** భారత ఎన్నికల సంఘం రాష్ట్రానికి ముగ్గురు ప్రత్యేక పరిశీలకులను నియమించిందని, వీరే ఎన్నికల సంఘానికి కళ్లు, చెవులు వంటి వారని, వీరు నేరుగా ప్రధాన ఎన్నికల కమిషనర్ నేతృత్వంలో పని చేస్తుంటారన్నారు. ప్రత్యేక సాధారణ పరిశీలకులు, ప్రత్యేక వ్యయ పరిశీలకు ఇప్పటికే రాష్ట్రానికి వచ్చి పలు ప్రాంతాల్లో పర్యటించారన్నారు. రాష్ట్రంలో చేస్తున్న ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు విషయంలో వీరు సంతృప్తి చెందేలా చూసుకోవాలన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలని, తమ కార్యాలయం నుండి పంపించే ఫిర్యాదులపై జిల్లా స్థాయి లోనే సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకున్న తదుపరి మాత్రమే నివేదిక పంపాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సు ముగింవు సందర్భంగా రాష్ట్ర పోలీస్ నోడల్ అధికారి,అదనవు డిజిపి (లా ఆర్డర్) శంక్రబ్రత్ బాగ్చీ మాట్లాడుతూ ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా రాష్ట్ర పర్యటన సందర్భంగా చేసిన పలు సూచలను డి.ఇ.ఓ.లకు, ఎస్పీలకు వివరించారు. రూ.10 లక్షలకు పైబడి జప్తుచేయబడిన నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువుల సమచారాన్ని ఎప్పటి కప్పుడు ఐ.టి. అధికారులకు తెలియపర్చాలన్నారు. ఎన్ఫోర్సుమెంట్ ఎజన్సీల నోడల్ అధికారులతో తరచుగా సమావేశమై గంజాయి, లిక్కర్, నగదు, ఉచితాల అక్రమ రవాణాపై నిఘాను పటిష్టపర్చాలన్నారు. లిక్కర్, డ్రగ్స్ రవాణా చేసే కింగ్ పిన్లపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రాల సరిహద్దులు, జిల్లాల సరిహద్దుల్లో ఉండే చెక్ పోస్ట్ ల్లో కూడా నిఘాను మరింత పటిష్టపర్చాలని ఆదేశించారు. అదనవు సీఇఓ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏఆర్వోలు అదనంగా కావాల్సిన వారు సంబందిత జాబితాలను మూడు రోజుల్లో సి.ఇ.ఓ. కార్యాలయానికి పంపిస్తే వాటిని కన్సాలిడేట్ చేసి ఇ.సి.ఆమోదం కోసం పంపిస్తామన్నారు. అదనవు సీఇఓ ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్ మాట్లాడుతూ సోషల్ మీడియా కంప్లైంట్స్ పై తగు చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే ఎస్.ఓ.పి.ని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు కమ్యునికేట్ చేయడం జరిగిందని , మీడియాకు అథారిటీ లెటర్స్ జారీకై సమగ్ర సమాచారాన్ని కూడా అందజేయడం జరిగిందని, వాటికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెంట్లు, పోలీస్ కమిషనర్లతో పాటు జాయింట్ సీఈఓ ఎ.వెంకటేశ్వరరావు, డివ్యూటీ సీఈఓ కె.విశ్వేశ్వరరావు, అసిస్టెంట్ సీఈవో తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# బాబు వ్యవహార శైలిపై ఈసీకి ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఫిర్యాదు

**మూడు అంశాలను లేఖలో ప్రస్తావించిన వైసీపీ**



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన పాటలు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనాకు శనివారం ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఫిర్యాదు చేశారు. ఈమేరకు వెలగపూడి సచివాలయం నందు ఆధారాలతో సహా ఫిర్యాదునందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే మార్కాపురం, ఎమ్మిగనూరు, బాపట్ల సభలలో చంద్రబాబు వాడిన భాషపై ఈసీ నోటీసులు ఇవ్వడం జరిగిందని, అయినా తీరు మారకపోవడం శోచనీయమన్నారు. పైగా మరలా బహిరంగ సభలలో గంజాయి ఫ్యామిలీ, శవ రాజకీయాలు అంటూ దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దీనిపై ఈసీకి మరోసారి ఫిర్యాదును అందించినట్లు తెలిపారు. అలాగే ఐ-టీడీపీ వెబ్ సైట్లో ముఖ్యమంత్రిని కించపరుస్తూ సైకో పోవాలి - సైకిల్ రావాలి అనే పాటను పదేపదే ప్రదర్శిస్తున్నారని ఈసీ దృష్టికి తీసుకువెళ్లారు. నరసాపురం సభలోనూ ఆ పాట ప్రదర్శించిన సమయంలో బాబు హావభావాలు జుగుప్సాకరమని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలకు ఓ భరోసా కల్పించవలసిన నేతలు ఈవిధంగా దిగజారి ప్రవర్తించడాన్ని ఆయన తప్పుబట్టారు. పైగా ఆ పాటలో కులాలు, మతాల ప్రస్తావన ఉండటంపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లినట్లు మల్లాది విష్ణు తెలిపారు. ముఖ్యమంత్రిని కించపరిచేలా ప్రదర్శిస్తున్న పాటను తక్షణమే నిలువుదల చేయాలని కోరినట్లు చెప్పారు. అదేవిధంగా సీమ చెల్లెమ్మ పాటపై కూడా ఫిర్యాదును అందించినట్లు పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీలకు ఒక అజెండా అంటూ లేదని కేవలం ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోయడం, అధికార పక్షాన్ని దుర్భాషలాడటానికే ప్రతిపక్షాలు పరిమితమయ్యారని మండిపడ్డారు. అంతేకానీ ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన కూటమి నేతలకు ఏమాత్రం లేదని నిప్పులు చెరిగారు. 30 ఏళ్ల క్రితమే ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఈపాటికే ఎన్నో అద్భుతాలు చేసి ఉండవచ్చని, కానీ ఒక యువ ముఖ్యమంత్రితో పోటీపడలేక కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని మల్లాది విష్ణు ఆరోపించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఏనాడూ ప్రజలతో మమేకం కాలేదని, కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలనలో ప్రజలను భాగస్వాములను చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. కనుక ఎంతమంది ఎన్ని కుట్రలు చేసినా ఈ ఎన్నికలలో ప్రజల చల్లని దీవెనలతో 175 స్థానాలలో వైసీపీ విజయదుందుభి మ్రోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట నవరత్నాల కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నాగ నారాయణమూర్తి, వైసీపీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి ఉన్నారు.

## గతంలో ఇచ్చిన హామీలపై
# ఆర్కేని నిలదీయండి

- మంగళగిరి సొంతమనుకుని సేవచేస్తున్నా... ఆశీర్వదించండి
- భూసేకరణ చేసి శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయిస్తాం
- మంగళగిరి నియోజకవర్గ రచ్చబండ సభల్లో నారా లోకేష్



మంగళగిరి నుంచి సూర్య బ్యూరో ప్రతినిధి : కరకట్ట కమలాసన్ గా పేరొందిన మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే. నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు ఇవ్వలేదని, ఇళ్లపట్టాలు ఇవ్వలేదని ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నానని రెండునెలల క్రితం చెప్పాడు. మళ్లీ ఇప్పుడు వచ్చి నాటకాలు ఆడుతున్నారు. మీ వద్దకు వచ్చినవుడు గతంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రజలంతా ఆర్కేని నిలదీయాలని యువనేత నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం రేవేంద్రపాడు, నూతక్కి, కుంచనపల్లిలో జరిగిన రచ్చబండ సభలకు యువనేత హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ. గత ఎన్నికల్లో ఓడిపోయిన రోజునుంచే మంగళగిరి నా సొంతమనుకుని సేవలందిస్తున్నా. అయిదేళ్లుగా సొంతనిధులతో 29సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాను. 4ట్యాంకర్లు పెట్టి తాగునీరు అందించాను, వర్షంపడి రోడ్లుపాడైతే సొంతడబ్బుతో గ్రావెల్ వేశాను. అధికారంలో లేకపోయినా యుద్ధ ప్రాతిపదికన సమస్యలు పరిష్కరించాను. మంగళగిరి నియోజకవర్గ ప్రజలు గుండెలమీద చేయివేసుకుని ఆలోచించండి.

25ఏళ్లుగా ఇక్కడ శాసనసభ్యులుగా ఎన్నికైన వారు నేను చేసిన పనుల్లో పదోవంతు అయినా చేశారా? గత ప్రభుత్వ హయాంలో రేవేంద్రపాడు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయిస్తే, వైసిపి అధికారంలోకి వచ్చాక నిలిపివేశారు. అయిదేళ్లుగా కనీసం మరమ్మతులు కూడా చేయలేదు. ఈ బ్రిడ్జి శిథిలావస్థకు చేరడం వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా ఇబ్బందిగా ఉంది. 2నెలల్లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక రేవేంద్రపాడు బ్రిడ్జి నిర్మిస్తా. జగన్ అధికారంలోకి రాష్ట్రానికి గుంతల రోడ్ల పథకాన్ని ప్రవేశపెట్టారు. గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఆర్కే ఏం చెప్పారు? ఇళ్లు లేని వారందరికీ ఇళ్లపట్టాలు ఇప్పిస్తానని చెప్పి ఒక్కరికైనా పట్టా ఇచ్చారా? నియోజకవర్గంలో డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉంది. అధికారంలోకి వచ్చాక అండర్ గ్రౌండ్ డ్రైనేజి చేపడతాం.

పక్కనే కృష్ణానది ఉన్నా ఇక్కడి ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడటం విచారకరం. కృష్ణానది నుంచి పైప్ లైన్ వేసి ఇంటింటికీ కుళాయి అందించే బాధ్యత నాది. జగన్ అధికారంలోకి వచ్చాక కరెంటు ఛార్జీలు, ఆర్టీసి ఛార్జీలు, ఇంటిపన్ను, చెత్తపన్ను అంటూ రకరకాలపై ప్రజలపై భారాలు మోపారు. యువగళం పేరుతో కుప్పం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నాను. వాటన్నింటినీ పరిశీలించాక చంద్రబాబు, పవనన్న సూపర్-6 హామీలను ప్రకటించారు. లక్షలు ఖర్చుపెట్టి చదివించిన బిడ్డలకు ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే మా ప్రథమ ప్రాధాన్యత, పరిశ్రమలు రప్పించి అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలిస్తాం. సంక్షేమం, అభివృద్ధి సైకిల్ కు రెండు చక్రాలు. పనిచేయడానికి మంగళగిరి నియోజకవర్గానికి వచ్చా. దేశంలోనే మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా. మీ ఇంటిబిడ్డలా భావించి రాబోయే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించండి, అత్యధిక మెజారిటీతో గెలిపించి సేవచేసే అవకాశం కల్పించాలని లోకేష్ కోరారు.

లోకేష్ దృష్టికి రేవేంద్రపాడు, నూతక్కి గ్రామస్తుల సమస్యలు : దుగ్గిరాల మండలం రేవేంద్రపాడులో నిర్వహించిన రచ్చబండ సభలో గ్రామస్తులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజి, తాగునీటి సౌకర్యం కల్పించాలి. ఇళ్లులేని వారికి ఇంటిపట్టాలు ఇప్పించాలి. ఆరోగ్యశ్రీ పథకం కింద ఆసుపత్రుల్లో వైద్యం అందించడం లేదు. కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందనే సాకుతో పెన్షన్ ను నిలిపివేస్తున్నారు.

రోడ్డువిస్తరణలో మసీదు పోయేలా ఉంది. ముస్లింలకు మసీదు, కమ్యూనిటీ హాలు, ఖబరస్థాన్ ఏర్పాటుచేయాలి. 80లక్షలు మంజూరయ్యాయని చెప్పిన ఎమ్మెల్యే ఆర్కే 80రూపాయలు కూడా ఇవ్వలేదు. దళితులకు శ్మశానవాటిక లేదు. రేవేంద్రపాడు పొలిమేరల్లో పొలాలకు వెళ్లే వుంతరోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. నూతక్కి ప్రజలు తమ సమస్యలు చెబుతూ మురుగునీరు పంటకాల్వల్లోకి వస్తుంది, డ్రైన్ల నిర్మాణం చేపట్టాలి. లంకభూములకు పట్టాలిచ్చి, వరదల బారినుంచి కాపాడాలి. ఇంటర్ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలి. ఇసుక కొరత వల్ల పనుల్లేక ఇబ్బందులు పడుతున్నాం. కుంటిసాకులతో పెన్షన్లలో కోతలు విధిస్తున్నారని చెప్పారు. లోకేష్ స్పందిస్తూ ఇళ్లులేనివారికి ఇళ్లపట్టాలతోపాటు ఇళ్లు నిర్మించి ఇస్తాం. సిసిరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, తాగునీటి సౌకర్యం కల్పిస్తాం. పంటకాల్వలకు లాకులు ఏర్పాటు చేస్తాం. శ్మశానవాటికల సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉంది. భూసేకరణ చేసి జనాభా దామాషా ప్రాతిపదికన శ్మశానాలకు స్థలాలను కేటాయిస్తాం. అధికారంలోకి వచ్చాక ముస్లింలకు మసీదు, కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. మైనారిటీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించి బలోపేతం చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# టీడీపీలో చేరిన తిరుపతి జిల్లా కీలక నేతలు

- చంద్రగిరిలో అధికార పార్టీకి వరుస ఎదురుదెబ్బలు
- పార్టీ ఆవిర్భావం నుంచి జగన్‌తో కలిసి నడిచిన నేతలు
- చంద్రబాబు సమక్షంలో కండువా కప్పుకున్న పాకాల జడ్పీటీసీ



అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ లో అధికార పార్టీ వైసీపీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతు న్నాయి. పార్టీ ఆవిర్భావం నుంచి జగన్ వెంట నడిచిన కీలక నేతలు ప్రస్తుతం వైసీపీని వీడుతున్నారు. పార్టీ అధినేత తీరుతో పాటు రాష్ట్రంలో మారిన పరిస్థితుల వల్ల వైసీపీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికల పర్వం కొనసాగుతోంది. తాజాగా పాకాల జడ్పీటీసీ సభ్యురాలు నంగా పద్మజారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త రమణమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ముడిపల్లి సురేష్రెడ్డి తదితరులు టీడీపీ కండువా కప్పుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా గోపాలవురం నియోజకవర్గంలో టీడీపీ చీఫ్ చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు. చంద్రగిరి నియోజకవర్గం నుంచి అసెంబ్లీ బరిలో ఉన్న టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పాకాల జడ్పీటీసీ పద్మజారెడ్డితోపాటు ఆమె భర్త వైసీపీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంగా బాబురెడ్డి కూడా పార్టీ మారారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీలో కష్టపడిన వారికి గుర్తింపు దక్కడంలేదని ఆరోపించారు. ప్రజాప్రతినిధుల కుటుంబ పాలన ఎక్కువైందని, ఎమ్మెల్యే పీఏ, పీఆర్వోల పెత్తనం పెరిగిపోయిందన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు కూడా వైసీపీ ప్రభుత్వంలో ఉత్సవ విగ్రహాలుగా మారిపోవాల్సి వస్తోందని పద్మజారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# అధికార పార్టీ కార్యకర్తలుగా వలంటీర్లు

- 73,74 రాజ్యాంగ సవరణల స్ఫూర్తికి విరుద్ధం
- సొంత రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవడం కోసం వలంటీర్ల వ్యవస్థ
- సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ ప్రధానకార్యదర్శి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్




విజయవాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : వలంటీర్ల వ్యవస్థను శాశ్వతం చేయాలని కోరుకుంటున్న అధికార పార్టీ విధానం తిరోగమన చర్య కాగా , కొద్దిపాటి మార్పులతో అదే వ్యవస్థను కొనసాగించాలన్న ప్రధాన ప్రతిపక్ష పార్టీ విధానం అవకాశవాదంతో కూడినదని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ పేర్కొంది. ఆ మేరకు సంస్థ ప్రధానకార్యదర్శి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ శనివారం మీడియాతో మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థ హానికరమైనదన్నారు. చట్టవిరుద్ధమైనదని, అనైతికమైనదని, అందువల్లనే సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ దాన్ని తొలినుండీ వ్యతిరేకిస్తున్నదని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో తమ ఆధిపత్యాన్ని కొనసాగించుకోవాలన్న ఏకైక ఉద్దేశ్యంతో సొంత రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవడం కోసం వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారని, రెండున్నర లక్షల మంది వలంటీర్లు అధికారపార్టీ కార్యకర్తలు ,సానుభూతిపరులన్న విషయాన్ని అధికారపార్టీ నేతలు పదే పదే నిస్సిగ్గుగా , మొండిగా ప్రకటిస్తూ రావడం గత నాలుగేళ్లుగా చూస్తూనే ఉన్నామన్నారు. వలంటీర్ల వ్యవస్థ వల్ల ఏటా దాదావు రెండువేల కోట్ల రూపాయల భారం రాష్ట్ర ప్రజల నెత్తి మీద పడిందన్నారు. 73,74 **రాజ్యాంగ సవరణల స్ఫూర్తికి విరుద్ధం :** దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి వ్యవస్థ లేకపోయినా ఆయా రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి ముంగిటికి అందుతున్నాయన్న అంశాన్ని ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఒక కేసు విచారణ సందర్భంగా పేర్కొన్నదన్నారు. అధికారాల వికేంద్రీకరణ ఉద్దేశ్యంతో చేసిన 73,74 రాజ్యాంగ సవరణల స్ఫూర్తికి విరుద్ధంగా గ్రామ , వార్డు సచివాలయ సిబ్బందితో పాటు ఈ వలంటీర్లు కూడా నియమితులయ్యారన్నారు. గ్రామ పంచాయతీలలోనూ, వురపాలక సంఘాల్లోనూ ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు జవాబుదారిగా లేరని, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలన్న ఆర్టికల్ 16 కు , సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా వలంటీర్ల నియామకం జరిగిందన్నారు. వలంటీర్ల అక్రమాలకు తిరుపతి ఉపఎన్నిక ఉదాహరణ : 2021 మునిసిపల్ ఎన్నికల సందర్భంగా చాలాచోట్ల వలంటీర్లు పలు అక్రమ చర్యలకులకు పాల్పడ్డారని, తీవ్రమైన ఆంక్షలు విధించడం ద్వారా వలంటీర్ల అవినీతికర చర్యలను అరికట్టడంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ అప్పట్లో విజయవంతం అయ్యిందన్నారు.

## కూటమి వల్ల
# రాష్ట్రానికి ఒరిగేది ఏమి లేదు

- 60వ డివిజన్‌లో ఓట్లు అభ్యర్థించిన వైస్సార్సీపీ అభ్యర్థి వెలంపల్లి
- గంజాయి వ్యాపారం చేసేది చంద్రబాబు కుటుంబ సభ్యులు
- వైస్సార్సీపీ సెంట్రల్ నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు



విజయవాడ, నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు వైస్సార్సీపీ సెంట్రల్ నియో జకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు శనివారం నియోజకవర్గంలో స్థానిక 60వ డివిజన్ వాంబే కాలనీ తదితర ప్రాంతాలలో స్థానిక డివిజన్ ఇంచార్జ్ బెవర నారాయణ, తదితరులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న హయాంలో చేకూరిన లబ్ధిని వివరిస్తూ కరపత్రం అందచేసి ప్రజలతో మాట్లాడుతూ ఓట్లను అభ్యర్ధించారు. డివిజన్ పర్యటనలో భాగంగా 60వ డివిజన్ పరిధిలో పర్యటించడం జరిగిందన్నారు. వైస్సార్సీపీ హయాంలో డివిజన్ డివిజన్ అభివృద్ధి జరిగిందన్నారు. అందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందాయన్నారు. ప్రతి ఒక్కక్కరికి ఇంటి వద్దనే సంక్షేమ పథకాలు ఇచ్చాం అన్నారు. చంద్రబాబు ముసలి వారి ఉసురు పోసుకుంటున్నాడని, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ కి చిత్తశుద్ధి లేదన్నారు. కిరాణా వర్తకుల మనోభావాలు దెబ్బదిస్తే సహించేది లేదన్నారు. కిరాణా షాపుల్లో గంజాయి అమ్ముతున్నారనడం దుర్మార్గం అన్నారు.గంజాయి వ్యాపారం చేసేది చంద్రబాబు కుటుంబ సభ్యులని మొన్నే తేటతెల్లం అయ్యిందన్నారు. ప్రజలను ఇబ్బంది గురి చేస్తున్న వ్యక్తులు అధికారం లోకి రాకూడదని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు ఈ రాష్ట్రానికి ఏమి చేశారో చెప్పాలన్నారు. కూటమి వల్ల రాష్ట్రానికి ఒరిగేది ఏమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో 60వ డివిజన్ సీనియర్ నాయకులు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దేశ గౌరవం, ప్రజాస్వామ్యానికి
# మోడీ తూట్లు

- జైపూర్ సమావేశంలో విరుచుకుపడిన సోనియాగాంధీ
- విపక్ష నేతలను బెదిరిస్తున్నారని ఆక్షేపణలు
- ఈ ఎన్నికలు చాలా కీలకం: సచిన్ పైలట్
- బీజేపీ హయాంలో విపక్షాలే టార్గెట్: ప్రియాంక



జైపూర్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ( ) నిప్పులు చెరిగారు. దేశ గౌరవం, ప్రజాస్వామ్యానికి మోదీ తూట్లు పొడుస్తున్నారని అన్నారు. లోక్సభ ఎన్నికల్లో సొంతంగా 370 సీట్లు గెలుచుకునేందుకు బీజేపీలో చేరాల్సిందిగా విపక్ష నేతలను బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. దేశ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి దేశం గట్టి గుణపాఠం చెప్పాలని ఆమె పిలువునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజస్థాన్లోని జైపూర్లో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో సోనియాగాంధీ మాట్లాడుతూ, తనను తాను ఒక గొప్పవ్యక్తిగా మోదీ భావించుకుంటూ దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. బీజేపీలో చేరాలని విపక్ష నేతలను బెదిరిస్తున్నారని, ఈరోజు దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఇదంతా నియంతృత్వమేనని, దానికి కలిసికట్టుగా గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ మాట్లాడుతూ, ఈసారి ఎన్నికలు ఎంతో నిర్ణయాత్మక ఎన్నికలని అన్నారు. రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారు. రాజ్యాంగాన్ని బలహీనపరచడమే కేంద్ర ప్రభుత్వ విధానమని అన్నారు. రైతులకు కనీసమద్దతు ధర కల్పిస్తామని తొలిసారిగా మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఛత్తీస్గఢ్లో ప్రకటించారని, ఈ ఎన్నికలు అత్యంత కీలకమైన ఎన్నికలని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్లను ఈడీ అరెస్టు చేయడాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రస్తావిస్తూ, కేంద్రంలోని బీజేపీ హయాంలో విపక్షాలు దాడులకు గురవుతున్నాయని ఆరోపించారు. ప్రతి రాష్ట్రంలోనూ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పతాక స్థాయికి చేరుకున్నాయని, రైతులు, పేదల గోడు వినే నాథుడే లేడని ఆక్షేపించారు.



# దేశ ఆర్థిక వ్యవస్థకు దిక్సూచి

# మన్మోహనుడు

- ఇటీవలే రాజకీయ ప్రస్థానానికి ముగింపు
- రాజ్యసభ సభ్యత్వం నుంచి వైదొలగిన మాజీ ప్రధాని

**మృదు స్వభావి, ఉన్నత విద్యావంతుడు, ఆర్థికవేత్త, మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ (91) ప్రజా జీవితం నుంచి వైదొలిగారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని గట్టెక్కించి అభివృద్ధిపథంలో పరుగులు పెట్టేలా చేసిన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి ఆయన. పార్లమెంటు సభ్యుడిగా 33 ఏళ్ల పాటు కొనసాగిన మన్మోహన్ సింగ్ రాజ్యసభ సభ్యత్వం బుధవారంతో ముగిసింది. ఆరోగ్యం సహకరించని పరిస్థితుల్లోనూ కీలక సమయాల్లో ఓపిగ్గా సభకు వచ్చి అందరిలోనూ స్ఫూర్తిని నింపారు. ప్రత్యక్ష రాజకీయాల నుంచి, ప్రజా జీవితం నుంచి నిశ్శబ్దంగానే వైదొలగినప్పటికీ దేశ ఆర్థిక రంగానికి వేసిన బలమైన పునాదులు ఆయనను ఎన్నటికీ గుర్తు చేస్తూనే ఉంటాయి.**



ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక పరిస్థితిని కొత్త పుంతలు తొక్కించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దాదాపు 33 ఏళ్ల తర్వాత రాజ్యసభ సభ్యుడికా పదవీవిరమణ చేస్తున్నారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన ప్రారంభించిన ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్ కొత్త మలుపు తిరిగింది. 2004 మే 22న ప్రధాని పదవి చేపట్టి పదేళ్లపాటు 21వ శతాబ్దిలో దేశాన్ని ముందుకు నడిపించిన విద్యావేత్త మన్మోహన్ సింగ్. ఇదే సమయంలో దాదాపు 25 ఏళ్లపాటు లోక్ సభకు ప్రాతినిధ్యం వహించిన సోనియాగాంధీ రాజ్యసభకు ఎన్నిక కావడం విశేషం. బెస్ట్ పార్లమెంటేరియన్‌గా ప్రశంసలు అందుకున్న మేధావి మన్మోహన్ సింగ్.



### పదవీ కాలం ముగిసింది

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 33 ఏళ్ల రాజ్యసభ పదవీ కాలం ముగిసింది. రాజ్యసభ సభ్యుడిగానే పదేళ్లు ప్రధానిగా ఉన్న ఏకైక నాయకుడు మన్మోహన్ సింగ్. సౌమ్యుడు, అపార విద్యావంతుడు మన్మోహన్ సింగ్. 1932 సెప్టెంబర్ 26న ప్రస్తుత పాకిస్తాన్‌లోని పంజాబ్ చక్వాల్‌లో జన్మించిన మన్మోహన్ సింగ్ 1958లో కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్రం చదివి 1962లో ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో డాక్టరేట్ పూర్తి చేశారు. చండీగఢ్ పంజాబ్ యూనివర్సిటీ, ఢిల్లీ యూనివర్సిటీ , ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ ప్రొఫెసర్‌గా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ 1976-80 మధ్య రిజర్వుబ్యాంక్ డైరెక్టర్ గా, 1982-1985 మధ్య ఆర్‌బీఐ గవర్నర్‌గా పనిచేశారు. ఆసియా అభివృద్ధి బ్యాంక్ లోనూ గవర్నర్ హోదాలో పనిచేశారు. ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌గా, యూజీసీ చైర్మన్‌గా, ప్రధాని ఆర్థిక సలహాదారుగా ఎన్నో బాధ్యతలు వహించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సమర్థవంతమైన పరిపాలకుడు, ఆర్థికవేత్త, రాజకీయవేత్తగా పేరొందారు. రాజకీయాల్లోకి రాకముందు ఆయన ఒక ప్రొఫెసర్ గానూ, ఆర్థికవేత్తగానూ సేవలందించారు. ఆయన రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ గా కూడా పనిచేశారు. 1991లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అతిపెద్ద ఆర్థిక సంస్కరణలకు ఆయన ఆద్యుడిగా గుర్తింపు పొందారు.

### ఆర్థిక మంత్రిగా

1991లో పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్థిక మంత్రి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మన్మోహన్ సింగ్.. ఆర్థికరంగంలో తనకు గల అపార అనుభవాన్ని ఉపయోగించి, గొప్ప ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటికి దేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. వృద్ధిని కొనసాగించడానికి మరియు పెట్టుబడులను పెంచడానికి - ముఖ్యంగా విదేశీ పెట్టుబడిదారులకు- పెరుగుదలని సులభతరం చేసే వాతావరణాన్ని సృష్టించడం అవసరమని అతను ఉద్వేగభరితమైన ప్రేక్షకులను చాలా శ్రమతో ముందే హెచ్చరించాడు. నిష్ణాతుడైన వక్త పూర్తిగా సబ్జెక్ట్ పట్టులో ఉన్నాడు, అప్పటి భారత ఆర్థిక మంత్రి డా. మన్మోహన్ సింగ్, భారతదేశాన్ని అత్యంత ఘోరమైన ఆర్థిక సంక్షోభం నుండి వేగంగా గట్టెక్కించారు. ఒకదశలో దేశ అవసరాలకు బంగారు నిల్వలు కుదువపెట్టే పరిస్థితి నుంచి దేశాన్ని గట్టెక్కించిన మేధావి మన్మోహన్ సింగ్. ఆయన ప్రారంభించిన ఆర్థిక సంస్కరణల వల్లే.. ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకోడానికి కారణమయ్యాయి. 1991లో మేలో, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 20 టన్నుల బంగారాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్‌కు విక్రయించి సుమారు 200 మిలియన్లను సేకరించింది.

### దేశ ప్రధానిగా

డాక్టర్ మన్మోహన్ సింగ్ 2004 మే 2న దేశ ప్రధానిగా చేపట్టి 2014 వరకూ కొనసాగారు. జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ తర్వాత అత్యంత సుదీర్ఘ కాలం పాటు ప్రధానిగా ఉన్నది ఆయనే. మన్మోహన్ సింగ్ 1991 అక్టోబర్ 1 నుంచి 2024 ఏప్రిల్ 3 వరకూ 33 ఏళ్లపాటు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఐదు పర్యాయాలు అసోం నుంచి తర్వాత 15 ఏళ్ల పాటు రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఎన్నడూ లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం విశేషం.

### నగదు అచ్చు వేయడం పరిష్కారం కాదు

ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి నగదు అచ్చు వేయడం ఒక విధానంగా అనేక దేశాలు భావిస్తున్నప్పటికీ, దానివల్ల డబ్బు సరఫరా పెరిగి ద్రవ్యోల్బణానికి దారి తీస్తుందేమోననే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.అభివృద్ధి చెందిన దేశాల్లో అదనపు డబ్బు సరఫరా వలన పెరిగే ద్రవ్యోల్బణం ఒక సమస్య కాదుగానీ ఇండియాలాంటి దేశాల్లో అదనపు ద్రవ్య ముద్రణ వాణిజ్యం, ద్రవ్యోల్బణంపై ప్రభావాన్ని చూపిస్తుంది.

ద్రవ్యలోటును పూడ్చడానికి మరింక ఏ అవకాశమూ లేనప్పుడు చివరి ప్రయత్నంగా నగదు ముద్రణ చేపట్టాలని డా. సింగ్ సూచించారు.

ప్రపంచంలోని కొన్ని దేశాలను అనుకరిస్తూ దిగుమతులపై అధిక పన్నులు, వాణిజ్య అవరోధాలను విధించడం దేశ ఆర్థిక వ్యవస్థకు మేలు చేయదని హెచ్చరించారు.గత మూడు దశాబ్దాలుగా భారత వాణిజ్య విధానం దేశంలోని అన్ని వర్గాలకూ ఆర్థిక లాభాలను తెచ్చిపెట్టిందని డా. సింగ్ అన్నారు.

**బి. వెంకటరమణ, 9440740015**

### దేశ విదేశాల్లో అనేక హోదాల్లో సేవలు

డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశ విదేశాల్లో పరిపాలకులుగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా పనిచేశారు. 1966-69 మధ్య, అతను ఐక్యరాజ్యసమితి సమావేశానికి ఆర్థిక వ్యవహారాల అధికారిగా ఎన్నికయ్యాడు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ 1985-87 మధ్య కాలంలో ప్రణాళికా సంఘం అధిపతిగా ఉన్నారు. అదే సమయంలో, 1972-76 సమయంలో, అతను దేశ ప్రధాన ఆర్థిక సలహాదారుగా పనిచేశాడు. 1982-85 మధ్య కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గా ఉన్నారు. ఈ సమయంలో అతను అనేక బ్యాంకింగ్ సంస్కరణలు చేసారు. రాజకీయాల్లో డాక్టర్ మన్మోహన్ సింగ్ 1998 నుంచి 2004 వరకు రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. అదే సమయంలో, 2004 లోక్సభ ఎన్నికలలో ఎన్డిఎ ఓటమి తరువాత, యుపిఎ ప్రభుత్వంలో డాక్టర్ నమోహన్ సింగ్ ప్రధానమంత్రి అయ్యారు. 2014 వరకు ఈ పదవిలో కొనసాగారు. మన్మోహన్ హయాంలోనే అమెరికాతో భారత్ కీలకమైన న్యూక్లియర్ డీల్ చేసుకుంది. అలాగే 2007-08లో తలెత్తిన ఆర్థిక సంక్షోభం నుంచి భారత్ సమర్థవంతంగా బయటపడేందుకు మన్మోహన్ సింగ్ దార్శనికత వల్లే సాధ్యం అయ్యింది.





### ఎన్నో పురస్కారాలు

డాక్టర్ మన్మోహన్ సింగ్ ను ఎన్నో పురస్కారాలు వరించాయి. 1956లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ నుంచి ఆడమ్ స్మిత్ ప్రైజ్ అందుకున్నారు. 1987లో పద్మవిభూషణ్ పురస్కారం, 1993లో యూరో మనీ అవార్డు, ఉత్తమ ఆర్థిక మంత్రి అవార్డు, 1993,1994లో ఉత్తమ ఆర్థిక మంత్రిగా ఆసియానుంచి ఏషియా మనీ అవార్డు పొందారు. 2017లో ఇందిరాగాంధీ అంతర్జాతీయ అవార్డు అందుకున్నారు. 33 ఏళ్లపాటు రాజ్యసభ సభ్యుడుగా పనిచేసి విశ్రాంతి తీసుకుంటున్న ఆయనకు ఆల్ ద బెస్ట్ .

### మన్మోహన్ హయాంలో వివిధ పథకాలకు రూపు

2005లో జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ , 2009లో భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, 2005, పిల్లల ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం, 2009 ( , 2011లో రాజీవ్ ఆవాస్ యోజన, నగరాల్లో పేదలకు, నిరాశ్రయులైన వారికి గృహాలను అందించడం, జాతీయ ఆహార భద్రతా చట్టం, 2013, న్యాయమైన పరిహారం, భూసేకరణలో పారదర్శకత హక్కు, పునరావాసం, పునరావాస చట్టం, 2013, ఈక్విటీని కోరింది. రైతు, భూసేకరణ కారణంగా జీవనోపాధి కోల్పోయిన వారి కోసం, సమాచార హక్కు చట్టం, 2005 తీసుకున్న కొన్ని చర్యలు మాత్రమే.

### నోబెల్ దక్కేనా?

10 ఏళ్లపాటు ప్రధానమంత్రిగా పనిచేసిన తర్వాత, 1.2 బిలియన్ల మంది పురుషులు, స్త్రీలతో కూడిన దేశాన్ని ఉద్దేశించి ఆయన చేసిన చివరి ప్రసంగంలో, అభివృద్ధి చెందుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం ప్రధాన శక్తి కేంద్రంగా ఆవిర్భవించడం అనేది ఒక ఆలోచన, దీని సమయం ఆసన్నమైంది. . అని ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు. 7 దశాబ్దాలుగా అత్యంత బలీయమైన ఆర్థికవేత్త. గా డాక్టర్ సింగ్ చేసిన కృషిని నోబెల్ కమిటీ గుర్తించే సమయం వచ్చిందో లేదో చూడాలి.

#### దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం

1991లో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలకు సంబంధించి డాక్టర్ మన్మోహన్ సింగ్ తీసుకున్న నిర్ణయాల వల్ల దేశ వృద్ధి రేటు వేగంగా పెరిగింది. దేశంలో పేదల రేటు తగ్గింది. విద్య, ఆరోగ్య సేవలు ఎక్కువ మందికి చేరాయి. అదే సమయంలో, వ్యవస్థాపకులు, చిన్న వ్యాపారవేత్తల కొత్త శకం ఉనికిలోకి వచ్చింది. 1991లో, దేశంలోని వినియోగదారులకు పరిమిత ఎంపికలు ఉన్నాయి,

### కుదేలైన ఆర్థిక వ్యవస్థ పుంజుకునేందుకు మన్మోహన్ మూడు విధానాలు

ఒకటి - దేశ ప్రజల జీవనోపాధికి రక్షణ కల్పించి, ప్రత్యక్ష నగదు సహాయం ద్వారా వారి కొనుగోలు శక్తిని మెరుగుపరచాలి.

రెండు - వ్యాపారాలకు తగినంత మూలధనం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ పరపతి హామీ పథకాలను రూపొందించాలి.

మూడు- సంస్థాగత స్వయంప్రతిపత్తిని కల్పించడం ద్వారా ఆర్థిక రంగాన్ని మెరుగుపరచాలి.

సూర్య
విజయవాడ
ఆదివారం
7 ఏప్రిల్ 2024





# పాకిస్థాన్ క్రికెటర్లకు ఆర్మీ శిక్షణ..

పాకిస్థాన్ క్రికెటర్ల ఫిట్నెస్ విషయంలో ఆ దేశ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్ సూపర్ లీగ్(పీఎస్ఎల్) 2024 సీజన్ ముగిసిన వెంటనే జాతీయ జట్టు సభ్యులందరికీ పాకిస్థాన్ సైన్యంతో కఠిన శిక్షణ ఇప్పిస్తోంది. ఈ ఏడాది జూన్లో జరగబోయే టీ20 వరల్డ్కప్కు జట్టు సభ్యులు పూర్తి ఫిట్నెస్తో బరిలోకి దిగేలా కాకుల్ ఆర్మీ క్యాంపులో కఠిన శిక్షణ ఇస్తోంది. గతేడాది భారత్లో జరిగిన వన్డే ప్రపంచకప్లో పాకిస్థాన్ జట్టు ఆటగాళ్లు ఫిట్నెస్ విషయంలో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్లోనూ పాక్ జట్టు ఘోరంగా విఫలమైంది. దాంతో ఇటీవల పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) ముగిసిన వెంటనే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) జాతీయ జట్టులోని సభ్యులతో పాటు ఇతర క్రికెటర్లకు ఆర్మీ ట్రైనింగ్ మొదలెట్టింది. ఆర్మీ శిక్షణతో ఆటగాళ్ల ఫిట్నెస్ మెరుగుపడుతుందని భావించిన పాక్ క్రికెట్ బోర్డు... పాక్ క్రికెటర్లకు సైనికుల నేతృత్వంలో కఠిన శిక్షణ ఇప్పిస్తోంది. ఆటగాళ్లకు మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు ఏకంగా ఆర్మీని రంగంలోకి దింపింది. కెప్టెన్ బాబర్ అజామ్ నేతృత్వంలోని జట్టును రెండు వారాల పాటు సైనిక శిక్షణకు పంపింది. తాజాగా ఆటగాళ్ల సైనిక శిక్షణకు సంబంధించిన వీడియోను ఆ జట్టు సభ్యుడు ఇఫ్తికర్ అహ్మద్ తన ఇన్స్టాగ్రామ్ ఖాతా ద్వారా పంచుకున్నాడు. ప్రస్తుతం వీరంతా కాకుల్లోని ఆర్మీ స్కూల్ ఆఫ్ ఫిజికల్ ట్రైనింగ్ క్యాంప్లో కసరత్తులు చేస్తున్నారు. బాబర్ అజామ్, రిజ్వాన్తో పాటు దాదాపు 30 మంది ఆటగాళ్లు దీనిలో పాల్గొంటున్నారు. ఇక ఈ శిక్షణలో భాగంగా ఆటగాళ్లు ట్రెక్కింగ్, రోప్ క్లైంబింగ్ వంటి కఠిన వ్యాయమాలు చేస్తున్నారు.



## ఐపీఎల్‌లో

# కోహ్లీ 8వ సెంచరీ

### 72 బంతుల్లో 113 పరుగులు చేసిన కోహ్లీ

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఓపెనర్ విరాట్ కోహ్లీ బ్యాట్‌కు ఇవాళ ఎదురులేకుండా పోయింది. రాజస్థాన్ రాయల్స్ తో మ్యాచ్ లో కోహ్లీ తిరుగులేని సెంచరీ నమోదు చేశాడు. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ఆర్సీబీ కోహ్లీ సెంచరీ సాయంతో నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 183 పరుగులు చేసింది.
కోహ్లీ 72 బంతుల్లో 113 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.
కోహ్లీ స్కోరులో 12 ఫోర్లు, 4 సిక్సలు ఉన్నాయి.
కోహ్లీకి ఐపీఎల్ కెరీర్ లో ఇది 8వ సెంచరీ. ఐపీఎల్ లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్లలో కోహ్లీనే అగ్రస్థానంలో ఉన్నాడు. అంతేకాదు, ఐపీఎల్ తాజా సీజన్ లో కోహ్లీదే తొలి సెంచరీ.
ఇక, బెంగళూరు ఇన్నింగ్స్ చూస్తే... కోహ్లీ, డుప్లెసిస్ ఓపెనింగ్ పార్టనర్ షిప్ అదుర్స్ అనిపించేలా సాగింది. వీరిద్దరూ తొలి వికెట్ కు 125 పరుగులు జోడించారు.
డుప్లెసిస్ 44 పరుగులు చేశాడు. అయితే ఆ తర్వాత వచ్చిన మ్యాక్స్ వెల్ (1), సౌరవ్ చౌహాన్ (9) వెంటనే వెనుదిరిగారు.
రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో చహల్ కు 2, నాంద్రె బర్గర్ కు 1 వికెట్ లభించాయి.

ఐపీఎల్ లో అత్యధిక సెంచరీల జాబితా
విరాట్ కోహ్లీ- 8
క్రిస్ గేల్- 6
జోస్ బట్లర్- 5
కేఎల్ రాహుల్- 4
డేవిడ్ వార్నర్- 4
షేన్ వాట్సన్- 4

# బీసీసీఐకి షాకిచ్చిన లంక బోర్డు..



శ్రీలంక స్టార్ స్పిన్నర్ వానిందు హసరంగ ఈ ఐపీఎల్ సీజన్ మొత్తానికి దూరమవుతున్నట్లు తెలుస్తోంది. ఎడమమడమ గాయానికి గురైన హసరంగ కాస్త ఆలస్యమైనా తమ జట్టుతో చేరతాడని సన్రైజర్స్ హైదరాబాద్ భావించింది. కానీ తమ ప్రధాన ప్లేయర్ హసరంగ ఐపీఎల్లో ఆడటం కుదరదని బీసీసీఐకి లంక క్రికెట్ బోర్డు వెల్లడించిదని తాజా సమాచారం.
మరో రెండు నెలల్లో టీ20 ప్రపంచకప్ను దృష్టిపెట్టుకొని ఈ నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. అంతేగాక దుబాయ్లోని వైద్యులు కూడా హసరంగ విశ్రాంతి తీసుకోవడమే మంచిదని సూచించినట్లు సమాచారం. చికిత్స కోసం హసరంగ ఇటీవల దుబాయ్కు వెళ్లాడు.
అయితే ఐపీఎల్ ప్రారంభమైన సమయానికే జరిగిన బంగ్లాదేశ్ టెస్టు సిరీస్కు హసరంగను లంక బోర్డు ఎంపిక చేసింది. కానీ ఇప్పుడు హసరంగ ఐపీఎల్కు అందుబాటులో ఉండట్లేదని ప్రకటించడం పలు అనుమానాలకు దారితీస్తోంది. నిషేధం నుంచి తప్పించుకోవడానికే హసరంగను బంగ్లా సిరీస్కు ఎంపిక చేశారని వాదనలకు ఇది బలాన్ని చేకూరుస్తోంది.
మరోవైపు హసరంగ అందుబాటు గురించి ఎలాంటి స్పష్టత లభించకపోవడంతో సన్రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ అయోమయంలో పడింది. ఇతర ఆటగాడి కోసం ప్రయత్నాలు మొదలుపెట్టాలా వద్దా అని ఆలోచిస్తోంది. అయితే హసరంగ దూరమవ్వడం హైదరాబాద్ జట్టుకు తీవ్ర ప్రతికూలమైన విషయమని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. సీజన్ సగం గడిచిన తర్వాత స్లో పిచ్లపై హసరంగ బ్యాటర్లకు ప్రమాదకరంగా మారతాడని, అలాంటి మ్యాచ్ విన్నర్ దూరమవ్వడం సన్రైజర్స్కు ఎదురుదెబ్బే అని అభిప్రాయపడుతున్నారు.
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వదులుకున్న హసరంగను వేలంలో సన్రైజర్స్ హైదరాబాద్ రూ.1.50 కోట్లకు సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్ విన్నర్ బంతితో పాటు బ్యాటుతోనూ సత్తాచాటగలడు. ఐపీఎల్లో ఇప్పటివరకు 26 మ్యాచ్లు ఆడిన హసరంగ 35 వికెట్లు పడగొట్టాడు.
జట్టు: ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), ఎయిడెన్ మార్క్రమ్, అబ్దుల్ సమద్, రాహుల్ త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్, హెన్రిచ్ క్లాసెన్, మయాంక్ అగర్వాల్, అన్మోల్ప్రీత్ సింగ్, ఉపేంద్ర యాదవ్, నితీష్ రెడ్డి, షాబాజ్ అహ్మద్, అభిషేక్ శర్మ, మార్కో జేన్సన్, వాషింగ్టన్ సుందర్, సాన్విర్సింగ్ , భువనేశ్వర్ కుమార్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, నటరాజన్, ఫజహక్ ఫరూఖీ, ట్రావిస్ హెడ్, జయదేవ్ ఉనద్కత్, ఆకాశ్ మహరాజ్ సింగ్, జాతవేద్ సుబ్రమణ్యన్, హసరంగ.

## ధోనీకి సలహాలు ఇస్తోన్న మాజీలు



ఐపీఎల్ 2024లో సన్రైజర్స్ హైదరాబాద్ చేతిలో చెన్నై సూపర్ కింగ్స్ ఓడిపోవడం హాట్ టాపిక్గా మారింది సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్లో. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై విమర్శలకు తెర తీసింది ఈ ఓటమి. అతను బ్యాటింగ్ వచ్చిన పరిస్థితులు సైతం దీనికి కారణం అయ్యాయి.
శుక్రవారం రాత్ర ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్లో సన్రైజర్స్ చేతిలో పరాజయం పాలైంది చెన్నై సూపర్ కింగ్స్. తొలుత బ్యాటింగ్కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్.. నిర్ణీత 20 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. శివం దుబే టాప్ స్కోరర్. 24 బంతుల్లో నాలుగు భారీ సిక్సర్లు, రెండు ఫోర్లతో 45 పరుగులు చేశాడు. అజింక్య రహానె- 35, ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా- 31 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్కు దిగిన సన్రైజర్స్ హైదరాబాద్.. ఈ టార్గెట్ను ఛేదించడానికి పెద్దగా కష్టపడాల్సిన అవసరం రాలేదు. ఇంకా 11 బంతులు మిగిలివుండగానే 166 పరుగులు చేసింది. ఈ క్రమంలో నాలుగు వికెట్లను కోల్పోయింది. ఈ విజయంతో తన పాయింట్ల సంఖ్యను నాలుగుకు పెంచుకోగలిగింది. ఈ మ్యాచ్ చివరి ఓవర్లో ధోని బ్యాటింగ్కు దిగిన విషయం తెలిసిందే. 20వ ఓవర్ మూడో బంతికి డారిల్ మిఛెల్ అవుటైన తరువాత ధోనీ క్రీజ్లోకి వచ్చాడు. రెండు బంతులను ఎదుర్కొని, ఒక్క పరుగే చేయగలిగాడు. నాటౌట్గా నిలిచాడు. చివరి మూడు బంతులు మిగిలి ఉన్న సమయంలో అతను బ్యాటింగ్కు రావడం చర్చనీయాంశమైంది.
దీనిపై టీమిండియా మాజీ ఆల్రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ స్పందించాడు. బ్యాటింగ్ ఆర్డర్లో ధోనీ ఇంకా ముందుకు వచ్చివుంటే బాగుండేదని అభిప్రాయపడ్డాడు. గతంలో ఢిల్లీ కేపిటల్స్పై అనుసరించిన వ్యూహాన్ని అతను గుర్తు చేశాడు. ఆ మ్యాచ్లో ధోనీ 16 బంతుల్లో 37 పరుగులు చేసి, నాటౌట్గా నిలిచాడు. సన్రైజర్స్ ఫాస్ట్ బౌలర్లు భువనేశ్వర్ కుమార్, జైదేవ్ ఉనద్కత్.. పిచ్ను సద్వినియోగం చేసుకుంటూ హాఫ్ కట్టర్లతో చెలరేగుతున్న సమయంలో ధోనీ కాస్త ముందుగా బ్యాటింగ్కు వచ్చి ఉంటే బాగుండేదని, వారి బౌలింగ్ను సమర్థవంతంగా ఎదుర్కొని ఉండేవాడని వ్యాఖ్యానించాడు. అంతకుముందు ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖెల్ వాన్, న్యూజిలాండ్ మాజీ పేస్ బౌలర్ సైమన్ డౌల్ ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

# హార్దిక్ పాండ్య తప్పేమి లేదు : గంగూలీ



ఐపీఎల్-2024 సీజన్ ఆటతో పాటు వివాదాలతోనూ ఆసక్తికరంగా సాగుతోంది. ముంబై ఇండియన్స్ కెప్టెన్ మార్పు గొడవ ఇంకా సద్దుమణగట్లేదు. అయిదు టైటిళ్లు సాధించిన రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యకు జట్టు పగ్గాలను అందించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయం క్రికెట్ వర్గాల్లో సంచలనంగా మారింది. క్రికెటర్లు, మాజీలు స్పందిస్తూనే ఉన్నారు. తాజాగా ఈ విషయంపై ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్ సౌరవ్ గంగూలీ మాట్లాడాడు.
కెప్టెన్సీ మార్పు నిర్ణయం పూర్తిగా ఫ్రాంచైజీది అని గంగూలీ పేర్కొన్నాడు. హార్దిక్ పాండ్యను హేళన చేయడం ఆపేయాలని, దీనిలో అతడి తప్పేమి లేదని అన్నాడు. మరోవైపు రోహిత్ శర్మను దాదా కొనియాడాడు. ముంబై ఫ్రాంచైజీ, టీమిండియా తరవున రోహిత్ ఎన్నో ఘనతలు సాధించాడని తెలిపాడు. "హార్దిక్ పాండ్యను ప్రేక్షకులు హేళన చేయడం ఆపేయాలి. ఇది అసలు కరెక్ట్ కాదు. అతన్ని ఫ్రాంచైజీ కెప్టెన్గా నియమించింది. ఇది ఆటలో సహజం. ప్లేయర్లను కెప్టెన్గా నియమిస్తుంటారు. ముంబై కెప్టెన్సీ మార్పు నిర్ణయంలో హార్దిక్ పాండ్య తప్పేమి లేదు. ఇక రోహిత్ శర్మది డిఫరెంట్ క్లాస్. ఫ్రాంచైజీ తరవున, భారత్ తరవున అతడు ఆటగాడిగా లేదా సారథిగా గొప్పగా రాణించాడు" అని గంగూలీ అన్నాడు.
కాగా, వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్ హార్దిక్ పాండ్యను ట్రేడ్ చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ట్రేడ్కు ముందు కెప్టెన్సీ ఒప్పందంతోనే హార్దిక్ ముంబై గూటికి చేరాడని కథనాలు వచ్చాయి. మరోవైపు రోహిత్ శర్మను బలవంతంగా సారథి బాధ్యతలు నుంచి తప్పించాడని ప్రచారం జోరుగా సాగింది. అయిదు టైటిళ్లు అందించిన రోహిత్ శర్మను కాదని హార్దిక్ను కెప్టెన్ చేయడంపై జట్టులో బయటా అసంతృప్తి మొదలైంది.
ఈ నేపథ్యంలో హార్దిక్ను రోహిత్ అభిమానులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. స్టేడియంలో హార్దిక్ను హేళన చేస్తున్నారు. అంతేగాక ముంబై జట్టులో రెండు గ్రూప్లు ఏర్పడ్డాయని వార్తలు వస్తున్నాయి. రోహిత్ మద్దతుదారులు ఓ వర్గంగా ఏర్పడ్డారని, అందులో జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ప్లేయర్లు ఉన్నారని కథనాలు చక్కర్లు కొడుతున్నాయి.

## గెలవాలంటే అదొక్కటే మార్గం- గవాస్కర్



ఐపీఎల్ 17వ సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో సమరానికి సిద్ధమైంది. ఇవాళ జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్తో తలపడనుంది. ఈ సీజన్లో నాలుగు మ్యాచ్లు ఆడిన ఆర్సీబీ కేవలం ఒకే విజయం సాధించి పాయింట్స్ టేబుల్లో ఎనిమిదో స్థానంలో ఉంది. పంజాబ్ కింగ్స్పై గెలిచిన బెంగళూరు సీఎస్కే, కేకేఆర్, లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో పరాజయాన్ని చవిచూసింది. అయితే ఈ సీజన్లో ఆర్సీబీ సత్తాచాటాలంటే ముందుగా ఆ జట్టు టాస్ గెలవాలని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. టాస్ గెలిచిన అనంతరం బెంగళూరు ఛేజింగ్ ఎంచుకోవాలని సూచించాడు. బెంగళూరు బలహీనత బౌలింగ్ కావడంతో తొలుత బౌలింగ్ చేస్తే మంచిదని గవాస్కర్ పేర్కొన్నాడు. "టాస్ గెలవడం మన చేతుల్లో ఉండదు. కానీ వాళ్లకు ఆ అదృష్టం వస్తే, ఛేజింగ్ ఎంచుకోవాలి. ఆర్సీబీకి ప్రధాన బలం బ్యాటింగ్ కాబట్టి ఛేదన చేయాలి. వాళ్లకు గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉండాలంటే ఛేజింగ్ ఉత్తమం అని భావిస్తున్నా" అని గవాస్కర్ అన్నాడు. ఆధునిక క్రికెట్ గురించి మాట్లాడుతూ.. "మోడర్న్ క్రికెట్ కష్టమైనది. అలాగే వినోదాత్మకమైనది కూడా. ఈ రోజుల్లో బ్యాటర్లు బంతుల్ని ఎక్కువగా వదిలేయట్లేదు. స్విచ్ షాట్స్, రివర్స్ స్కూప్స్ వంటి రకరకాల షాట్లు ఆడుతున్నారు. మరోవైపు షైన్ బాల్ను ఎక్కువగా ఉపయోగించట్లేదు" అని గవాస్కర్ తెలిపాడు.
టెస్టు క్రికెటర్ ఆదరణ తగ్గిపోవట్లేదని, సుదీర్ఘ ఫార్మాట్కు క్రేజ్ అలానే కొనసాగుతుందని సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. "టెస్టు క్రికెట్కు బతికే ఉంది. మూడు లేదా నాలుగు దేశాలు ఇతర జట్లతో అయిదు టెస్టుల సిరీస్ ఆడుతున్నాయి. మిగిలిన దేశాలు మూడు మ్యాచ్ల టెస్టు సిరీస్ ఆడుతున్నాయి. టెస్టు ఫార్మాట్ను ముందుకు నడిపించడానికి ఈ మార్గం సరిపోతుందని భావిస్తున్నా" అని గవాస్కర్ పేర్కొన్నాడు.
కాగా, జైపూర్ వేదికగా జరగనున్న ఆర్సీబీ-రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ రాత్ర 7.30 గంటలకు ప్రారంభం కానుంది. రాజస్థాన్ ఆడిన మూడు మ్యాచ్లో విజయం సాధించి పాయింట్స్ టేబుల్లో రెండో స్థానంలో కొనసాగుతోంది.

### మహిళా అథ్లెట్లకు సాధికారత కోసం

# కోకా-కోలా ఇండియాతో అంజు బాబీ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఒప్పందం

న్యూఢిల్లీ : క్రీడల పట్ల అంకితభావంతో, కోకా-కోలా ఇండియా, దాని ఫౌండేషన్ ద్వారా, అంజు బాబీ స్పోర్ట్స్ ఫౌండేషన్తో మూడేళ్ల భాగస్వామ్యంలో భాగంగా దేశంలోని అథ్లెట్లకు అవసరమైన సౌకర్యాలు మరియు శిక్షణా పరికరాలను అందిస్తోంది. ఒలింపిక్ ఛాంపియన్ అంజు బాబీ జార్జ్ నేతృత్వంలో, ఫౌండేషన్ ప్రఖ్యాత లాంగ్ జంపర్ శైలీ సింగ్తో సహా తరువాతి తరం మహిళా అథ్లెట్ల పోషణపై దృష్టి సారిస్తుంది. ఈ భాగస్వామ్యం కోకా-కోలా ఇండియా షి ది డిఫరెన్స్ ప్రచారానికి అనుగుణంగా ఉంది, ఇది ఈ ప్రక్రియ అంతటా మహిళలను విజయాలను సెలబ్రేట్ చేసుకోవడం, వారి అభివృద్ధికి తోడ్పడటం మరియు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, కోకా-కోలా ఇండియా మహిళా అథ్లెట్లకు సాధికారత కల్పించడానికి మరియు క్రీడలు మరియు లింగ సమానత్వ విషయంలో సానుకూల మార్పును తీసుకురావడానికి కట్టుబడి ఉంది. కోకా-కోలా ఇండియా, దాని ఫౌండేషన్ ద్వారా, ఒలింపిక్స్లో భారతీయ మహిళా అథ్లెట్ల ప్రాతినిధ్యాన్ని పెంపొందించడంలో గణనీయమైన పురోగతిని సాధించింది. కంపెనీ నాలుగు షిప్పింగ్ కంటైనర్లను ఫిజియోథెరపీ గది, స్టోరేజీ సౌకర్యం, ప్యాంట్రీ మరియు రెస్ట్రూమ్గా మార్చింది. కంపెనీ టాప్-టైర్ జిమ్ పరికరాలను కూడా అందించింది మరియు స్థిరమైన నీటి వినియోగం కోసం రెయిన్వాటర్ కలెక్షన్ ట్యాంకులతో కూడిన విశాలమైన ప్రాక్టీస్ గ్రౌండ్ను ఏర్పాటు చేయడానికి మద్దతు ఇచ్చింది. మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు, స్థిరమైన కార్యాచరణ పునాదిని నిర్ధారిస్తూ, మూడు సంవత్సరాల పాటు అకాడమీ లీజు అద్దెకు కోకా-కోలా సహాయం చేసింది. చిన్న పట్టణాలు మరియు గ్రామాల నుండి అనేక మంది మహిళా అథ్లెట్లు ఉద్భవిస్తున్న దేశంలో, శిక్షణా సౌకర్యాలు, కోచింగ్ మరియు ఆర్థిక సహాయానికి పరిమిత ప్రాప్యతను ఎదుర్కొంటున్నారు, ఈ భాగస్వామ్యం మహిళల క్రీడా రంగాన్ని మెరుగుపరచడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఒక నివేదిక టోక్యో ఒలింపిక్స్లో లింగ సమతుల్యతలో గణనీయమైన మార్పును



హైలైట్ చేస్తుంది, ఇందులో పాల్గొన్న భారతీయుల్లో 44% మంది మహిళలు ఉన్నారు. భాగస్వామ్యంపై సస్టైనబిలిటీ, కోకా-కోలా ఇండియా మరియు సౌత్వెస్ట్ ఆసియా , డైరెక్టర్ రాజేష్ అయాపిల్ల మాట్లాడుతూ, కోకా-కోలా ఇండియాలో, కమ్యూనిటీలను ప్రేరేపించడానికి, శక్తివంతం చేయడానికి మరియు ఏకం చేయడానికి క్రీడల యొక్క పరివర్తన శక్తిని మేము దృఢంగా విశ్వసిస్తాము. అంజు బాబీ స్పోర్ట్స్ ఫౌండేషన్తో మా శాశ్వత భాగస్వామ్యం తరువాతి తరం భారతీయ మహిళా అథ్లెట్లను పోషించడంలో మా అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది. క్రీడలతో రెండు సంస్థల డిఎన్ఏలో పాతుకుపోయి, అథ్లెట్లు రాణించగలిగే సహాయక వాతావరణాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు మా అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి. శైలీ సింగ్ వంటి అద్భుతమైన ప్రతిభావంతులను స్పాన్సర్ చేయడంలో మేము గర్విస్తున్నాము, క్రీడలలో మహిళలకు సాధికారత కల్పిస్తామని మరియు వారి విజయాన్ని ప్రపంచ వేదికపైకి తీసుకువెళ్లేందుకు మా ప్రతిజ్ఞను పునరుద్ఘాటిస్తున్నాము. అన్నారు. కోకా-కోలా ఇండియా వంటి ప్రతిష్టాత్మక బ్రాండ్తో అనుబంధం కలిగి ఉన్నందుకు నేను ఎంతో గౌరవించబడ్డాను. భారతదేశంలోని బెంగుళూరులో అంజు బాబీ హై పెర్ఫార్మెన్స్ సెంటర్ అనే ప్రపంచ స్థాయి శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పడంలో మొదటి నుండి వారి తిరుగులేని మద్దతు కీలకంగా ఉంది. ఈరోజు, అత్యుత్తమ నాణ్యత గల ట్రాక్ మరియు ఫీల్డ్ పరికరాలు, అలాగే అత్యాధునిక జిమ్ సదుపాయాలతో, మా అథ్లెట్లు ఈ వనరులను ఒలంపిక్ విజయం వైపు నడిపించడానికి ఈ వనరులను ఉపయోగించుకోవడంపై పూర్తిగా దృష్టి సారించారు. వ్యక్తిగతంగా, భారతదేశం యొక్క మొదటి ప్రపంచ ఛాంపియన్షిప్ పతకాన్ని సాధించడం ద్వారా నేను ఈ యువతులకు నా జ్ఞానం మరియు అనుభవాన్ని అందించడం నా బాధ్యత అని నమ్ముతున్నాను, తద్వారా ప్రపంచ వేదికపై భారతదేశం సాధించిన విజయాలకు తోడ్పడుతుంది అని అంజు బాబీ జార్జ్, వ్యవస్థాపకురాలు, అంజు బాబీ స్పోర్ట్స్ ఫౌండేషన్ అన్నారు. ఈ చొరవ యొక్క సామాజిక ప్రభావం క్రీడా రంగంలో వ్యక్తిగత విజయాలను అధిగమించింది. మహిళా అథ్లెట్లకు సాధికారత కల్పించడం ద్వారా, ఫౌండేషన్, కోకా-కోలా ఇండియా సహకారంతో, కోచ్లుగా, శిక్షకులుగా, థెరపిస్టులుగా మరియు నిర్వాహకులుగా క్రీడా సంఘానికి తిరిగి ఇచ్చే భావి నాయకులను తీర్చిదిద్దుతోంది.

# దర్శకులే నిర్మాతలు.. నిర్మాతలే దర్శకులు

సినీ ఇండస్ట్రీలో ఇప్పుడు దర్శకులు, నిర్మాతలు సపరేట్ గా లేరు. దర్శకులే నిర్మాతలుగా మారి సినిమాలు నిర్మిస్తుంటే, నిర్మాతలే దర్శకులుగా మారి మెగా ఫోన్ పట్టుకొని డైరెక్షన్ చేస్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో చాలామంది డైరెక్టర్స్ ప్రొడ్యూసర్స్‌గానూ రాణిస్తున్నారు. ఓవైపు దర్శకత్వ బాధ్యతలు చేపడుతూనే, మరోవైపు సినిమా నిర్మాణ వ్యవహారాలు కూడా చూసుకుంటున్నారు. ఈ జెనరేషన్ లో మనకి తెలిసిన డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్స్ ఎవరో ఇప్పుడు చూద్దాం. ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలు తీసిన టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సుకుమార్.. 'సుకుమార్ రైటింగ్స్' అనే ప్రొడక్షన్ హౌస్ స్థాపించి నిర్మాతగా మారారు. తన శిష్యులను దర్శకులుగా పరిచయం చేయడమే కాదు, అవసరమైతే తన కథలను అందించి కొత్తవారికి అవకాశాలు కల్పిస్తున్నారు. గతేడాది తన బ్యానర్ లో 'విరూపాక్ష' లాంటి హిట్టు కొట్టిన సుక్కూ.. ఇప్పుడు 'పుష్ప 2', 16 లాంటి పాన్ ఇండియా సినిమాల నిర్మా ణంలో భాగం పంచుకుంటున్నారు. ఇదే క్రమంలో రాబోతున్న 17 సినిమాకి కూడా తన బ్యానర్ ను అటాచ్ చేయనున్నారు. మరో అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సైతం సినిమా ప్రొడక్షన్ లోకి దిగారు. గతంలో 'చల్ మోహన రంగా' చిత్రానికి నిర్మాతగా వ్యవహరించిన త్రివిక్రమ్.. 'ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్' అనే బ్యానర్ ఏర్పాటు చేసి తన సతీమణి సాయి సౌజన్యను ప్రొడ్యూసర్ గా పరిచయం చేసారు. ప్రస్తుతం సితార ఎంటర్టైన్మెంట్స్ తో పలు క్రేజీ ప్రాజెక్టు నిర్మిస్తు న్నారు. లాస్ట్ ఇయర్ 'సార్' 'మ్యాడ్' లాంటి హిట్లు కొట్టారు. లేటెస్టుగా 'టిల్లు స్క్వేర్' లాంటి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. త్వరలో 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' మూవీ విడుదల కాబోతోంది. 109, లక్కీ భాస్కర్ లాంటి మరికొన్ని చిత్రాలు సెట్స్ మీద ఉన్నాయి. అందుకే లేట్ సెన్సేషనల్ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ 90స్ నుంచే సొంతంగా సినిమాలు నిర్మిస్తున్నారు. వర్మ క్రియేషన్స్, ఫిలిం కంపెనీ, డెన్ ప్రొడక్టు వంటి బ్యానర్స్ మీద ఆర్జీవీ సినిమాలు రూపొం దిస్తుంటారు. కొన్ని చిత్రాలకు సమర్పకులుగానూ వ్యవహరిస్తుం టారు. వర్మ శిష్యుడు పూరీ జగన్నాథ్ కూడా ఆయన బాటలోనే నడిచారు. మొదట్లో 'వైష్ణో అకాడమీ' పేరు మీద సినిమాలు తీసిన పూరీ.. ఆ తర్వాత 'పూరీ జగన్నాథ్ టూరింగ్ టాకీస్' సంస్థలో కొన్ని చిత్రాలు నిర్మించారు. ప్రస్తుతం 'పూరీ కనెక్ట్స్' బ్యానర్ లో చార్మీతో కలిసి సినిమాలు తెరకెక్కిస్తున్నారు. వీరు త్వరలో 'డబుల్ ఇస్మార్ట్' మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ కూడా నిర్మాణంలోకి దిగారు. 'కృష్ణమ్మ' అనే చిత్రానికి సమర్ప కులుగా వ్యవహరిస్తున్నారు. ఇది మే 3వ తేదీన విడుదల కాబో తోంది. దర్శకుడు హరీశ్ శంకర్ గతేడాది ” అనే వెబ్ సిరీస్ ను ప్రెజెంట్ చేసిన సంగతి తెలిసిందే. అంతకముందు అనిల్ రావిపూడి సైతం 'గాలి సంపత్' సినిమాకి ప్రెజెంటర్ గా చేసారు. డైరెక్టర్ దశరథ్ ఆ మధ్య 'లవ్ యూ రామ్' అనే చిత్రాన్ని సమర్పించారు. అలానే బంగార్రాజు దర్శకుడు కల్యాణ్ కృష్ణ కురసాల ఇటీవల 'లంబసింగి' అనే చిత్రంతో నిర్మాతగా మారారు. దర్శక ధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి గతంలో 'విశ్వామిత్ర క్రియేషన్స్' అనే బ్యానర్ స్థాపించి తన భార్య రమ సమర్పణలో 'యమదొంగ' సినిమా చేసారు. ఆ తర్వాత 'అందాల రాక్షసి'









చిత్రానికి నిర్మాతగా వ్యవహరించారు. 'బ్రహ్మాస్త్రం' అనే హిందీ సినిమాని తెలుగులో సమర్పించిన జక్కన్న.. ఇప్పుడు ఆక్సిజన్, డోంట్ ట్రబుల్ ది ట్రబుల్ వంటి రెండు చిత్రాలకు ప్రెజెంటర్ గా వ్యవహరిస్తున్నారు. ధమాకా దర్శకుడు త్రినాథరావు నక్కిన తాజాగా 'నక్కిన నేరేటివ్స్' అనే ప్రొడక్షన్ హౌస్ ఏర్పాటు చేసి నిర్మాతగా అదృష్టాన్ని పరీక్షించుకోడానికి రెడీ అయ్యారు. యంగ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ 'భద్రకాళి పిక్చర్స్' అనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి తన సోదరుడు ప్రణయ్ వంగాతో కలిసి సినిమాలు నిర్మిస్తున్నారు. తన డెబ్యూ మూవీ 'అర్జున్ రెడ్డి' ని స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన సందీప్.. 'యానిమల్' వంటి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ నిర్మాణంలోనూ భాగస్వాములుగా ఉన్నారు.





రాబోయే 'స్పిరిట్' మూవీలోనూ తన ప్రొడక్షన్ హౌస్‌ను భాగం చేయనున్నారు. స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి 'సరెండర్ 2 సినిమా' అనే బ్యానర్ పెట్టి, తాను డైరెక్ట్ చేసే సినిమాల నిర్మాణంలో పెట్టుబడులు పెడుతున్నారు. సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల మొదటి నుంచీ తన 'అమిగోస్ క్రియేషన్స్' సంస్థలో సినిమాలు రూపొందిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'కుబేర' మూవీ ప్రొడక్షన్ కూడా చూసుకుంటున్నారు. మహానటి దర్శకుడు నాగ్ అశ్విన్ 'స్వప్న సినిమాస్' బ్యానర్ మీద 'జాతిరత్నాలు' సినిమా నిర్మించి మంచి హిట్టు కొట్టాడు. క్రియేటివ్ డైరెక్టర్ తేజ 'చిత్రం మూవీస్' అనే పేరు మీద సినిమాలు నిర్మిస్తే.. దర్శక నటుడు రవిబాబు 'ఫ్లయింగ్ ఫ్రాగ్స్' ప్రొడక్షన్ లో సినిమాలు రూపొందిస్తుంటారు. గతంలో 'గుడ్ ఫ్రెండ్స్ గ్రూప్' తో కలిసి సినిమాలు తీసిన 'రాజా సాబ్' డైరెక్టర్ మారుతి.. ఆ తర్వాత మారుతి టాకీస్, మారుతి మీడియా హౌస్ ప్రొడక్షన్ పేర్లతో చిత్రాలు నిర్మించడం ప్రారంభించారు. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తన సినిమాలన్నీ 'ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్' బ్యానర్ లో చేస్తుంటారు. ప్రస్తుతం అనుష్కతో 'ఘాటి' అనే మూవీ తెరకెక్కిస్తున్నారు. రచ్చ దర్శకుడు సంపత్ నంది 'సంపత్ నంది టీమ్ వర్క్స్' అనే బ్యానర్ లో తీస్తున్నారు. ఇటీవలే తమన్నా భాటియాతో 'ఓదెల 2' చిత్రాన్ని సెట్స్ మీదకు తీసుకెళ్లారు. 'జానీ' సినిమాతో దర్శకుడిగా మారిన హీరో పవన్ కల్యాణ్.. అప్పట్లో 'పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్' పేరుతో నిర్మాణ సంస్థ ఏర్పాటు చేసారు. త్రివిక్రమ్ తో కలిసి 'చల్ మోహన రంగా' నిర్మాణంలో భాగం పంచుకున్నారు. 'ఫలక్ నుమా దాస్' చిత్రంతో డైరెక్టర్ గా మారిన హీరో విశ్వక్ సేన్.. 'విశ్వక్ సేన్ సినిమాస్' బ్యానర్ లో సొంతంగా సినిమాలు చేసుకుంటున్నారు. గతేడాది తన స్వీయ దర్శక నిర్మాణంలో 'దాస్ కా ధమ్కీ' మూవీని తెరకెక్కించారు. 'జోష్' డైరెక్టర్ వాసు వర్మ సైతం సినీ నిర్మాణంలోకి వచ్చారు. 100 డైరెక్టర్ అజయ్ భూపతి 'ఎ క్రియేటివ్ వర్క్స్' అనే ప్రొడక్షన్ హౌస్ స్థాపించి, 'మంగళవారం' సినిమా రూపొందించారు. ఓ బేబీ దర్శకుడు సాయి రాజేశ్ 'అమృతా ప్రొడక్షన్స్' బ్యానర్ లో 'కలర్ ఫోటో' సినిమా తీసి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు. గుణ శేఖర్ 'గుణ టీమ్ వర్క్స్' లో రుద్రమదేవి, శాకుంతలం వంటి భారీ బడ్జెట్ హిస్టారికల్ మూవీస్ తెరకెక్కించారు. అలానే వైవిఎస్ చౌదరి 'బొమ్మరిల్లు' అనే బ్యానర్ స్థాపించి గతంలో సినిమాలు నిర్మించారు. ఇలా అనేకమంది దర్శకులు నిర్మాతలుగా మారి రెండు పడవల మీద ప్రయాణం సాగించారు. వారిలో కొందరు రెండు క్రాఫ్టు లోనూ సక్సెస్ అయితే, మరికొందరు మాత్రం నిర్మాతలుగా సినిమాలు తీసి దివాలు తీశారు. అదే సమయంలో కొందరు ప్రొడ్యూసర్స్ కూడా డైరెక్టర్లుగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. సీనియర్ నిర్మాత ఎమ్మెస్ రాజు ఈ మధ్య కాలంలో 'డర్టీ హరి' '7 డేస్ 6 నైట్స్' 'మళ్ళీ పెళ్లి' లాంటి సినిమాలను డైరెక్ట్ చేసారు. నిర్మాత అభిషేక్ నామా 'డెవిల్' మూవీ కోసం మెగా ఫోన్ పట్టుకున్న సంగతి తెలిసిందే.

## ఆర్జీవీ యువర్ ఫిల్మ్



ఆర్జీవీ డెన్ వేదికగా ఈరోజు ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ యువర్ ఫిల్మ్ అనే కాన్సెప్ట్ ని ప్రెస్ మీట్ ద్వారా వివరించారు. ప్రేక్షకులే సినిమా హిట్ ఫ్లాప్ నిర్ణయిస్తారు కాబట్టి, ఆ ప్రేక్షకులే సినేమాకు సంబంధించిన హీరో, హీరోయిన్, డైరక్టర్, సినిమాటోగ్రాఫర్ ఇలా అన్ని టెక్నీషియన్స్ ను ఆర్జీవీ వెబ్సైట్ ద్వారా ఓటింగ్ పద్ధతిలో, ప్రజలే ఎన్నుకుని, అందులో ముందంజలో ఉన్న వారితో సినిమా చిత్రీకరణ ఆర్జీవీ నిర్మాతగా ఆరు నెలలలో తీసి రిలీజ్ చేస్తారు. సినిమా కథనీ ఆర్జీవీవెబ్సైటులో ఒక రెండు లైన్లులో పెట్టి, ఆ కథ లైను నచ్చిన ఆక్టర్స్, డైరెక్టర్స్, డిఓపి, మూజిక్ డైరక్టర్ ఇలా అందరూ కూడ అప్లై చేసుకోవచ్చు, ప్రేక్షకులు ఇంటరెస్ట్ ఉండి అప్లై చేసుకున్న ప్రతి డిపార్ట్మెంట్ వారికి, ఎవరి వర్క్ నచ్చిందో వారిని ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకుంటారు.. ఉదాహరణకి హీరో కొసం ఒక 1000 మంది అప్లై చేస్తే అందులో నుండి ఒక 50 మందిని ఆర్జీవీ డెన్ టీమ్ షార్ట్ లిస్ట్ చేసి వెబ్సైట్ లో పెడతారు, ఆ తరవాత ఆర్జీవీ పెట్టే టాస్క్ లని బట్టి వారు ఆడిషన్స్ ఇస్తూ ఉంటారు, ఆ ఆడిషన్స్ లో ప్రేక్షకులకు ఎక్కువ ఎవరు నచ్చితే అతను హీరోగా సినిమా తీస్తారు, ఇదే తరహాలో హీరోయిన్, డైరెక్టర్స్, డిఓపి ఇలా అందరూ కూడా ప్రేక్షకుల ద్వారా ఎన్నుకోబడతారు.. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల కోసం ఎన్నుకున్నదే ప్రజాస్వామ్యం అలానే ప్రేక్షకుల చేత, ప్రేక్షకుల కొరకు, ప్రేక్షకుల కోసం చేసే సినిమాలే ఈ యువర్ ఫిల్మ్ ఐడియా, ఈ యువర్ ఫిల్మ్ అనేది భాషతో సంబంధం లేకుండా అన్ని భాషల వారితో నిర్మాణం ఆర్జీవీ డెన్ నుండి జరుగుతుంది.

## డిజిటల్ క్రియేటర్కు అశోక్ గల్లా ఆర్థిక సహాయం



యువ కథనాయకుడు అశోక్ గల్లా మానవతా దృక్పథంతో తన వంతు సాయం చేశారు. తీవ్రమైన ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఒక మీమర్ కు వైద్య ఖర్చుల కోసం రూ.2 లక్షలు విరాళంగా అందించారు. ఏప్రిల్ 5వ తేదీన తన జన్మదినం సందర్భంగా అశోక్ గల్లా తన మంచి మనసుతో చేసిన ఈ గొప్ప పని.. ఇటీవల తెలుగుడిఎంఎఫ్లో చేరిన మీమర్స్ కమ్యూనిటీకి భరోసాను ఇస్తోంది. అశోక్ గల్లా జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగుడి ఎంఎఫ్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన తన సాయాన్ని ప్రకటించారు. అశోక్ గల్లా జన్మదినం సందర్భంగా ఆయన కథానాయకుడిగా నటిస్తున్న మూడవ చిత్రాన్ని ప్రకటించడం విశేషం. చిత్ర ప్రకటన, ఈ కార్యక్రమాన్ని మరింత సందడిగా మార్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ సినిమాతో ఉద్భవ్ రఘునందన్ దర్శకునిగా పరిచయమవుతున్నారు. అలాగే హ్యాపీ బర్త్డే అంటూ అశోక్ గల్లాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ విడుదల చేసిన ది స్టాచ్యూ ఆఫ్ లిబర్టీతో కూడిన అనౌన్స్మెంట్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. మరోవైపు, ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఆపదలో ఉన్న తమ సభ్యులకు సహకారం అందించాలని తెలుగుడిఎంఎఫ్ భావిస్తోంది. అలాగే తమ సభ్యులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తూ వారి ఉజ్వల భవిష్యత్తును మెరుగైన బాటలు వేసే దిశగా నిబద్ధతతో అడుగులు వేస్తోంది.

## డల్లాస్‌లో క్యాథరిన్



కాథరిన్ ట్రెసా 'వాల్తేరు వీరయ్య' తర్వాత మళ్లీ కనిపించింది లేదు. ఆ సినిమా విజయం సాధించినా అమ్మడికి అవకాశాలు రాలేదు. అప్పటికే ఫ్లాప్ ల్లో ఉన్న భామకి బాబి-చిరంజీవి పిలిచిమరీ అవకాశం ఇచ్చారు. కానీ ఆ ఛాన్స్ ని మాత్రం అమ్మడు సద్వినియోగం చేసుకోలేకోయింది. సినిమా విజయం సాధించినా ఇంతవరకూ కొత్త ప్రాజెక్ట్ పట్టుకో లేకపోయింది. ముందు నటించిన 'మాచర్ల నియోజకవర్గం' ఫెయిలైనా అంతకు ముందు నటించిన 'బింబిసార'..ఆ తర్వాత చేసిన 'వాల్తేరు వీరయ్య' బ్లాక్ బస్టర్ అయినా ఖాళీగానే ఉంది. 'వాల్తేరు వీరయ్య' రిలీజ్ అయి ఏడాది దాటి పోయింది. ఇంతవరకూ కొత్త సినిమా కి సైన్ చేయలేదంటే? క్యాథరిన్ కెరీర్ ముగింపులో పడ్డట్లేనా? అన్న సందేహాలు మొదలైపోతున్నాయి. పదేళ్ల సినిమా కెరీర్ లో అమ్మడు గ్యాప్ తీసుకుంది కేవలం 2021 లోనే..ఆ తర్వాత మళ్లీ ఎలాంటి గ్యాప్ లు లేకుండా బండి నెట్టుకుంటూ వచ్చింది. కానీ మళ్లీ ఇప్పుడా వ్యవధి పెరిగిపోతుంటేనే అవకాశాలు రావడం లేదనే విమర్శలు మొదలవుతున్నాయి. వాల్తేరు వీరయ్య రిలీజ్ తర్వాత క్యాథరీన్ హైదరాబాద్ లోకనిపించింది లేదు. అలాగని ఇతర భాషల్లో ఇప్పుడేవైనా సినిమాలు చేస్తుందా? అదీ లేదు. దీంతో క్యాథరీన్ ఇంటికే పరిమితమైనట్లు కనిపిస్తుంది. కానీ సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గానే ఉందండోయ్. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో కుర్రాకారుని అలరిస్తుంది. ప్రస్తుతం అమ్మడు డల్లాస్ లో ఉన్నట్లు తెలుస్తోంది.

## మిస్ జానకి ప్రారంభోత్సవం



ఎన్ ఎన్ చాందిని క్రియేషన్స్ బ్యానర్ పై నాగరాజు నెక్కంటి నిర్మాణ సారథ్యంలో బిగ్ బాస్ ఫేమ్ అశ్విని శ్రీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మిస్ జానకి. సతీష్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఈరోజు అత్యంత ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించుకుంది. సీ కళ్యాణ్ క్లాప్ కొట్టి సినిమాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మూవీ టీమ్ మీడియా సమావేశం నిర్వహించారు. మంచి కథను అందించాలనే రెండు సంవత్సరాల క్రితం రాసుకున్న కథ అని, ఇన్నాళ్లకు ఓ మంచిటీమ్ తో కుదిరింది అని నటుడు మహేష్ కుమార్ తెలిపారు. ఏప్రిల్ 20 నుంచి ఏకధాటిగా 30 రోజులు రెగ్యూలర్ షూటింగ్ జరువుకుంటుందని, ఆ తరువాత మరో షెడ్యూల్ తో షూటింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఇది లేడీ ఓరియెంటెడ్ చిత్రం అని నటీ అశ్విని శ్రీకు మంచి పేరుతీసుకొస్తుందని పేర్కొన్నారు. అశ్విని శ్రీ మాట్లాడుతూ.. బిగ్ బాస్ తరువాత చాలా స్టోరీలు విన్నాను కానీ మిస్ జానకి స్టోరీ విన్నప్పుడు చాలా బాగుంది. చాలా డిఫరెంట్‌గా ఉందని వెంటనే ఈ సినిమానే చేయాలని ఫిక్స్ ఐనట్లు తెలిపారు. ఈ సినిమాలో తన క్యారెక్టర్ చాలా బాగుందని డీజే టిల్లు సిని మాలో రాధిక క్యారెక్టర్ ల అందరికి గుర్తుండిపోతుంది అని తెలిపారు. ఇక ప్రొడ్యూసర్ నాగరాజు నెక్కంటి కు థ్యాంక్స్ చెప్పారు. డైరెక్టర్ సతీష్ కుమార్ ఈ సినిమాతో మంచి విజయం అందుకుంటాడు అని వెల్లడించారు.

## సీతా కళ్యాణ వైభోగమే ఫస్ట్ లుక్



ఆసక్తికరమైన టైటిల్తో 'సీతా కళ్యాణ వైభోగమే' అనే చిత్రం రాబోతోంది. అసలే ఇప్పుడు దేశం అంతా కూడా జై శ్రీరామ్ అనే నినాదం మార్మోగిపోతోంది. ఈక్రమంలో వచ్చిన హనుమాన్ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయింది. ఇక ఇప్పుడు సీతా కళ్యాణ వైభోగమే అంటూ రాబోతున్న ఈ సినిమా టైటిల్తోనే పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేస్తుంది. సుమన్ తేజ్, గరీమ చౌహాన్ హీరో హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. భారీ యాక్షన్ ఎపిసోడ్స్తో పాటు మంచి ఫ్యామిలీ ఎమోషన్స్తో ఈ చిత్రం రాబోతోంది. గోవాలో ప్రముఖ కొరియోగ్రాఫర్ భాను మాస్టర్ నేతృత్వంలో దాదావు 250 మంది డ్యాన్సర్లతో ఈ చిత్రంలోని ఒక పాటను చిత్రీకరించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ పోస్టర్ను గమనిస్తుంటే..లవ్ అండ్ యాక్షన్ మూవీని చూడబోతోన్నట్టుగా కనిపిస్తోంది. ప్రొడ్యూసర్ రాచాల యుగంధర్ ఈ మూవీని భారీ బడ్జెట్తో నిర్మిస్తున్నారు.

## భరతనాట్యంని ఆడియన్స్ ఎంజాయ్ చేసప్పున్నారు



సూర్య తేజ ఏలే డెబ్యూ మూవీ 'భరతనాట్యం'. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు. మీనాక్షి గోస్వామి కథానాయికగా నటించారు. వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ తో అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి సూపర్ హిట్ సాధించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సక్సెస్ మీట్ ని నిర్వహించింది సక్సెస్ మీట్ లో దర్శకుడు కెవిఆర్ మహేంద్ర.. కొత్త హీరో, హీరోయిన్ తో కొత్త నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా ఇంత గ్రాండ్ సినిమా తీయడం, థియేటర్స్ లో విడుదల చేయడం డబుల్ టాస్క్. అన్ని సవాళ్ళని దాటుకొని ఏపీ తెలంగాణలో 150+ థియేటర్స్ లో రిలీజ్ చేయడం పెద్ద సక్సెస్ గా భావిస్తున్నాం. థియేటర్స్ లో రెస్పాన్స్ అద్భుతంగా వుంది. చూసిన ప్రతి ప్రేక్షకుడు ఎంజాయ్ చేస్తున్నాడు. హీరో హీరోయిన్ తో పాటు వైవా హర్ష పాత్రకి అమెజింగ్ గా కనెక్ట్ అయ్యారు. వస్తున్న రెస్పాన్స్ చూసి ఆంధ్రలో తొమ్మిది థియేటర్స్ ని పెంచారు. ప్రేక్షకులకు కావాల్సిన కంటెంట్ ఇచ్చాం. సినిమాలో ప్రొడక్షన్ వాల్యూస్ చాలా బావున్నాయని ప్రేక్షకులు చెబుతున్నారు. వీకెండ్స్ తో పాటు ఉగాది హాలీడేస్ కూడా మాకు హెల్ప్ అవుతాయి. సినిమా ఆడియన్స్ కి ఇంకా అద్భుతంగా రీచ్ అవుతుంది.

## నరుడి బ్రతుకు నటన.. ఆకట్టుకునే ఫస్ట్ లుక్



ప్రస్తుతం పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ వరుస చిత్రాలతో సందడి చేస్తోంది. కంటెంట్ ఓరియెంటెడ్ సబ్జెక్టులతో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ వరుస ప్రాజెక్టను తెరకెక్కిస్తోంది. మంచి చిత్రాలను అందించే క్రమంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నరుడి బ్రతుకు నటన అనే సినిమాను మన ముందుకు తీసుకొస్తోంది. ఈ మూవీ షూటింగ్ అంతా కూడా కేరళలో జరిగింది. ఇక కేరళ ప్రకృతి అందాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. నరుడి బ్రతుకు నటన సినిమాలో కేరళ అందాలే హైలెట్ కానున్నాయి. శివ కుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న, శృతి జయన్, ఐశ్వర్యా అనిల్ కుమార్, వైవా రాఘవ వంటి వారు ప్రముఖ పాత్రల్లో నటించిన ఈ మూవీని రిషికేశ్వర్ యోగి తెరకెక్కిస్తున్నారు. నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ గారు, సుకుమార్ బొరెడ్డి, డా. సింధు రెడ్డి సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి వివేక్ కూచిబొట్ల గారు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. విడుదలకు ముందే దాదావు అరవైకి పైగా అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ మీద త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నారు. నరుడి బ్రతుకు నటన గ్లింప్స్ చూస్తుంటే కేరళను అలా చుట్టి వచ్చినట్టుగా, మన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నట్టుగా, ఓ జీవితాన్ని చూసినట్టుగా అనిపిస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.